సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ఆదివారం | 9 నవంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 19
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుల పక్షం చవితి ఉ.9.54 వరకు, ఆరుద్ర రా.2.29, వర్జ్యం ఉ.11.46 నుంచి 1.16 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.3.54 నుంచి 4.40 వరకు

## బీహార్‌కు తుపాకుల

# రాజ్యం వద్దు

● పిల్లల మెదళ్లలో విషం నింపుతున్నారు ● విద్యార్థులకు ల్యాప్‌టాప్స్, ఫుట్‌బాల్‌లు, హాకీ స్టిక్‌లను మేం అందిస్తున్నాం ● వారు మాత్రం తుపాకులు అందించి హింసను ప్రేరేపిస్తున్నారు ● లాలూ తరహా అవినీతి చేయలేదెవ్వరూ ● ఆర్జేడీపై ప్రధాని మోడీ ధ్వజం ● బీహార్లోని సీతామర్హిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

బిహార్‌కు అవినీతి, తుపాకుల ప్రభుత్వం అక్కర్లేదంటూ మహాగఠ్‌బంధన్‌పై ప్రధాని నరేంద్రమోదీ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు అలాంటి ప్రభుత్వాన్ని కోరుకోవడం లేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకులకు నిద్రలేని రాత్రులు ఇస్తున్నారని అన్నారు. ఈ మేరకు సీతామర్హిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ, వేదికపై పలు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్గా మారిన ఓ వీడియోలో బాలుడు మాట్లాడిన విషయంపై పరోక్షంగా స్పందించారు. తాము విద్యార్థులకు ల్యాప్టాప్స్, ఫుట్‌బాల్‌లు, హాకీ స్టిక్‌లను అందిస్తున్నామని మోదీ తెలిపారు. కానీ ప్రజలకు రివాల్వర్లు ఇవ్వడం గురించి ఆర్జేడీ మాట్లాడుతుందని దుయ్యబట్టారు. పిల్లలను గ్యాంగ్స్టర్లుగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. వారి మెదళ్లలో విషం నింపుతున్నారని విమర్శించారు. యువతను రౌడీలు, దోపిడీదారులుగా మార్చాలని ఆర్జేడీ కోరుకుంటుందని ఆరోపించారు.


6 లో

## సీఎం రేవంత్‌కు జన్మదిన

# శుభాకాంక్షల వెల్లువ

మోడీ, గవర్నర్, స్పీకర్, మంత్రులు, పలువురు ప్రముఖుల అభినందన






2 లో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాలు రాష్ట్ర మంత్రులు, పలువురు ప్రముఖులు ఆయనను జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


6 లో

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

పారమెంట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు శీతాకాల సమావేశాలను నిర్వహించనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఈ మేరకు ఆయన శనివారం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. 'రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ శీతాకాల సమావేశాలను 2025 డిసెంబర్ 1 నుంచి 19 వరకు నిర్వహించేందుకు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.

## శతాబ్ది ఉత్సవాలతో దేశమంతా ఆర్ఎస్ఎస్ సందడి

బెంగళూరు వేదికగా మోహన్ భగవత్ కీలక ప్రసంగం!

శతాబ్ది ఉత్సవాలతో దేశమంతా ఆర్ఎస్ఎస్ సందడి చేస్తోంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అక్టోబర్ 2, 2025న విజయదశమి నాడు తన శతాబ్ది ఉత్సవాలను పూర్తి చేసుకుంది. ఈ శతాబ్ది సంవత్సరంలో, దేశవ్యాప్తంగా విజయదశమి వేడుకలు, యువజన సమావేశాలు, వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.


6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అన్ని మతాలకు

# సమాన గౌరవం

● సామాన్యులకు సంక్షేమ ఫలాలు అందించేది కాంగ్రెస్సే ● మంత్రి సీతక్క


2 లో

అన్ని మతాలకు సమాన గౌరవం ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ అని పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సామాన్యులకు సంక్షేమ ఫలాలు అందించేది కాంగ్రెస్ పార్టీ అర్హులందరికీ రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నాము. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్నాం.

## కేంద్రం స్వతంత్ర సంస్థలను

## దుర్వినియోగం చేస్తోంది



2 లో

స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితం రాలేదన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నా యని గుర్తు చేశారు. హరియాణాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడి పోయిందని చెప్పారు.

## రూ.60.799 కోట్లతో

# రోడ్ల నిర్మాణం

● రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి రూ.36,000 వేల కోట్లు ● రూ.10,400 కోట్లతో హైదరాబాద్-విజయవాడ హైవే 8 లైన్లుగా విస్తరణ ● రోడ్లు భవనాల శాక మంత్రి కోమటిరెడ్డి వెల్లడి


2 లో

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరగని స్థాయిలో రోడ్ల నిర్మాణంరోడ్ల నిర్మాణంతో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. తెలంగాణలో మౌలిక వసతుల రంగంలో ఎన్నడూ లేని భారీ పెట్టుబడులు ప్రవహిస్తున్నాయని రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో వివిధ రహదారి ప్రాజెక్టులకు మొత్తం రూ.60,799 కోట్లు మంజూరు కావడం తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద రికార్డని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు అనుమతులు, నిధుల ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## అంతా ఇంతే!




ప్రచార పర్వం ముగిసింది, ఇక పంచుడు షురూ చేయాలి !

# పార్టీల పరంగా వద్దు

● బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధంగానే కావాలి ● స్వతంత్రదేశంలో బీసీలు హక్కుదారులు ● జనాభాలో 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు రాజ్యాంగ హక్కులు కల్పించరా ● స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

స్వతంత్ర భారత దేశంలో బీసీలు హక్కుదారులని..రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో ప్రభుత్వం వచ్చే మంత్రివర్గ సమావేశంలో దృడ వైఖరి అవలంబించాలని, రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా కల్పించాలన్నారు. శనివారం తెలంగాణ బీసీ జాక్ ఆధ్వర్యంలో అంబర్పేట చౌరస్తా నుంచి జ్యోతిరావు పులే విగ్రహం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన జరిపారు. బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ మోడీ రాందేవ్ నాయకత్వం వహించిన ఈ ర్యాలీలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశ్, తెలంగాణా బి.సి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాజేందర్, బి.సి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య పాల్గొన్నారు.


3 లో

## ఘనా దేశంలో పెట్టుబడులకు

## సింగరేణికి ఆహ్వానం

● సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం ● కీలక ఖనిజాలలో భాగస్వాములమవుతామని వెల్లడి ● సింగరేణి విస్తరణలో ఇది ఒక శుభపరిణామం ● సింగరేణి సీఎండీ బలరామ్ వెల్లడి



వివరాలు-2లో

## నేటితో

## ప్రచారానికి తెర




● సాయంత్రం 6 గంటల నుంచి మూగపోనున్న మైకులు ● నియోజకవర్గ పరిధిలో మద్యం దుకాణాల బంద్ ● నేటి సాయంత్రం నుంచి పోలింగ్ రోజు వరకు 3 రోజులు బంద్ ● నియోజకవర్గంలో 144 సెక్షన్ విధింపు

వివరాలు-2లో



"దాస్యానికి వ్యతిరేకంగా ప్రతి స్వరం విలువైనది."
- లాలా లజపతిరాయ్



"సత్యం, అహింసే నా ఆయుధాలు."
- మహాత్మా గాంధీ



"జాతీయత అంటే మన హృదయంలోని స్ఫూర్తి."
- జవహర్ లాల్ నెహ్రూ



### కేంద్రం స్వతంత్ర సంస్థలను
## దుర్వినియోగం చేస్తోంది



తెలంగాణ బ్యూరోప్రతినిధి: స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితం రాలేదన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హరియాణాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కొనసాగుతోందని తెలిపారు.

**ఈసీని గుప్పెట్లో పెట్టుకొని అవకతవకలు: మహేశ్‌కుమార్ గౌడ్**

ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఈసీని గుప్పిట్లో ఉంచుకొని ఓట్ల అవకతవకలకు బీజేపీ పాల్పడుతోందన్నారు. దీనిని రాహుల్ గాంధీ ఇప్పటికే ఆధారాలతో సహా నిరూపించారన్నారు. హరియాణాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ప్రజలంతా భావించారని, అందుకు వ్యతిరేకంగా బీజేపీ గెలిచిందని అన్నారు. " హరియాణాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయి. ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయి. పక్క రాష్ట్రాల్లోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చారు. బిహార్‌లో తమకు బలం లేని చోట.. ఓట్లను భాజపా తొలగిస్తోంది. ఈసీని ఆధారాలతో సహా రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే.. సమాధానం లేదు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఈసీ.. ఒకే పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోంది. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నాం. ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగింది.

# సీఎం రేవంత్‌కు శుభాకాంక్షల వెల్లువ

**గవర్నర్, స్పీకర్, మంత్రులు, పలువురు ప్రముఖుల అభినందన**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాలు రాష్ట్ర మంత్రులు, పలువురు ప్రముఖులు ఆయనను జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మంత్రులు వాకిటి శ్రీహరి, వివేక్ వెంకట స్వామి, పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ, లు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని, రైజింగ్ తెలంగాణ 2047 లక్ష్యాన్ని వారి నేతృత్వంలో మనమందరం సాధించాలని మంత్రులు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్య సాధనలో ఆ దేవుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని, వారు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ప్రజా జీవితంలో మరెన్నో విజయాలు





సాధించాలని మంత్రులు ఆకాంక్షించారు. కాగా , ఎక్స్ వేదికగా మరి కొందరు అభినందనలు తెలియజేశారు. వీరిలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , కేంద్ర మంత్రి బండి సంజయ్, పంజాబ్ గవర్నర్ గులాబ్ సింగ్ కొటారియా, వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, సినీ నటుడు చిరంజీవి, ప్రముఖులు సుఖువీందర్ సింగ్ సుక్కు తదితరులు ఉన్నారు.



### తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి
## ప్రధాని మోడీ బర్త్ డే విషెస్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఇక, ఏపీ సీఎం చంద్రబాబు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా తెలంగాణ సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ని కలసి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ.

**రేవంత్‌రెడ్డి ప్రజాసేవలో కొనసాగాలి: చిరంజీవి**

రేవంత్‌రెడ్డికి ప్రముఖ నటుడు చిరంజీవి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో కొనసాగాలని పేర్కొన్నారు.

**రేవంత్‌కు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు**

రేవంత్‌రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని, సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆయనకు భగవంతుడు అందించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- హుస్సేన్ సాగర్ తీరాన ఆకట్టుకున్న సైకత శిల్పం
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఈరోజు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి ఆధ్వర్యంలో పీవీ మార్గ్ లోని ఎన్టీయార్ గార్డెన్ దగ్గర జరిపిన సంబరాల్లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.. ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు, రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్నిఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు. ఇక, ప్రముఖ సైకత శిల్పి వరప్రసాద్.. హుస్సేన్ సాగర్ తీరాన సీఎం రేవంత్ రెడ్డి సైకత శిల్పాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ ను మంత్రి జూపల్లి అభినందించారు.

# అన్ని మతాలకు సమాన గౌరవం ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ

**సామాన్యులకు సంక్షేమ ఫలాలు అందించేది కాంగ్రెస్సే : మంత్రి సీతక్క**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అన్ని మతాలకు సమాన గౌరవం ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ అని పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనుసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడారు. సామాన్యులకు సంక్షేమ ఫలాలు అందించేది కాంగ్రెస్ పార్టీ అర్హులందరికీ రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నాము జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో 4 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాంతంలో మౌలిక వస్తువుల కల్పన కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నాం 10 ఏళ్లు మీ నియోజకవర్గాన్ని టిఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది.ఒకసారి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అవకాశం ఇవ్వండి.అధికార పార్టీ అభ్యర్థి గెలిస్తేనే మీ ప్రాంతంలో అభివృద్ధి వేగవంతం అవుతుంది.మైనారిటీలకు కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను 2006లో ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ మైనారిటీల వెనకబాటు తనముపై అధ్యయనానికి జస్టిస్ సచ్చార్ కమిటీ నీ ఏర్పాటుచేసి వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రారంభించింది.తెలంగాణలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను కల్పించింది కాంగ్రెస్ కాంగ్రెస్ ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లతో మైనార్టీ విద్యార్థులు వేలమంది డాక్టర్లుగా ఇంజనీర్లు అయ్యే అవకాశం కలిగింది.ఉన్నత విద్య చదువుకునే విద్యార్థుల కోసం మౌలానా ఆజాద్ స్కాలర్షిప్లను అమలు చేసింది కాంగ్రెస్ మైనారిటీ మహిళల ఉపాధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం మహిళా సంఘాల్లోని మహిళలకు వడ్డీ లేని రుణాలు కలిపిస్తున్నాం మైనారిటీ మహిళలు కూడా ఆర్థికంగా నిలదొక్కుకునేలా కృషి చేస్తున్నాం ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని దీవించండి చేయి గుర్తుకుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించండి.అన్ని మతాలకు సమాన గౌరవం ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ సామాన్యులకు సంక్షేమ ఫలాలు అందించేది కాంగ్రెస్ పార్టీ అర్హులందరికీ రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నాముజూబ్లీహిల్స్ నియోజకవర్గం లో 4 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాంతంలో మౌలిక వస్తువుల కల్పన కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నాం.10 ఏళ్లు మీ నియోజకవర్గాన్ని టిఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది.ఒకసారి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అవకాశం ఇవ్వండి.అధికార పార్టీ అభ్యర్థి గెలిస్తేనే మీ ప్రాంతంలో అభివృద్ధి వేగవంతం అవుతుంది.మైనారిటీలకు కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను 2006లో ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ మైనారిటీల వెనకబాటు తనముపై అధ్యయనానికి జస్టిస్ సచ్చార్ కమిటీ నీ ఏర్పాటుచేసి వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రారంభించింది.తెలంగాణలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను కల్పించింది కాంగ్రెస్ కాంగ్రెస్ ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లతో మైనార్టీ విద్యార్థులు వేలమంది డాక్టర్లుగా ఇంజనీర్లు అయ్యే అవకాశం కలిగింది

ఉన్నత విద్య చదువుకునే విద్యార్థుల కోసం మౌలానా ఆజాద్ స్కాలర్షిప్లను అమలు చేసింది కాంగ్రెస్మైనారిటీ మహిళల ఉపాధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం మహిళా సంఘాల్లోని మహిళలకు వడ్డీ లేని రుణాలు కలిపిస్తున్నాం. మైనారిటీ మహిళలు కూడా ఆర్థికంగా నిలదొక్కుకునేలా కృషి చేస్తున్నాం ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని దీవించండి చేయి గుర్తుకుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించండి అని మంత్రి సీతక్క పిలుపు ఇచ్చారు.

# రూ.60.799 కోట్లతో రోడ్ల నిర్మాణం

- రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి రూ.36,000 వేల కోట్లు
- రూ.10,400 కోట్లతో హైదరాబాద్-విజయవాడ హైవే 8 లైన్లుగా విస్తరణ
- రోడ్లు భవనాల శాక మంత్రి కోమటిరెడ్డి వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరగని స్థాయిలో రోడ్ల నిర్మాణంరోడ్ల నిర్మాణంతో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. తెలంగాణలో మౌలిక వసతుల రంగంలో ఎన్నడూ లేని భారీ పెట్టుబడులు ప్రవహిస్తున్నాయని రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో వివిధ రహదారి ప్రాజెక్టులకు మొత్తం రూ.60,799 కోట్లు మంజూరు కావడం తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద రికార్డని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు అనుమతులు, నిధుల ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాన్ని బహుళజాతి కంపెనీలు, పెట్టుబడిదారుల ప్రధాన కేంద్రంగా మార్చే దిశగా రహదారి నిర్మాణాలు కీలకంగా నిలుస్తాయని కోమటిరెడ్డి చెప్పారు. లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు ఆకర్షితమవుతాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయని తెలిపారు.ప్రధాన ప్రాజెక్టుల్లో భాగంగా రూ.10,400 కోట్లతో హైదరాబాద్-విజయవాడ హైవేను ఎనిమిది లైన్లుగా విస్తరించనున్నారు. అలాగే రాష్ట్ర భవిష్యత్తును మార్చే ప్రతిష్ఠాత్మక ట్రిపుల్ ప్రాజెక్టుకు రూ.36,000 కోట్లు కేటాయించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు లేని చోట కొత్త రోడ్లు, సింగిల్ రోడ్లను డబుల్ లైన్లుగా మార్చే పనులు వేగవంతం చేయనున్నారు. హ్యామ్ ప్రాజెక్ట్ కోసం రూ.11,399 కోట్లు ఖర్చు చేస్తామని, త్వరలో టెండర్లు పిలుస్తామని మంత్రి వెల్లడించారు. ఇవే కాకుండా మన్ననూరు-శ్రీశైలం మధ్య 52 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌కి రూ.8,000 కోట్లు కేటాయించారు. దేశంలోనే కొత్త గుర్తింపునిచ్చే ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూ.20,000 కోట్లు ప్రతిపాదించారు. ఈ రహదారి పూర్తికాగానే తెలంగాణ ముఖచిత్రమే మారిపోతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి పద్దెనిమిది రోజులకు ఒకసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షిస్తున్నారని కోమటిరెడ్డి తెలిపారు. తమ రాజకీయ జీవితంలో ఇంత పెద్ద అవకాశం దక్కడం గర్వకారణమని, నల్గొండ నియోజకవర్గ ప్రజలకు, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నేటితో ప్రచారానికి తెర

- సాయంత్రం 6గంటల నుంచి మూగపోనున్న మైకులు
- నియోజకవర్గ పరిధిలో మద్యం దుకాణాల బంద్
- నేటి సాయంత్రం నుంచి పోలింగ్ రోజు వరకు 3 రోజులు బంద్
- నియోజకవర్గంలో 144 సెక్షన్ విధింపు




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో జరుగనున్నజూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారానికి నేటి సాయంత్రంతో తెర పడనుంది. ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. నియోజకవర్గంలో నేటి సాయంత్రం 6 గంటల నుంచి ప్రచారం ముగియనుంది. నేటి సాయంత్రం నుంచి ఆంక్షలు అమలు కానున్నాయి. నియోజకవర్గం పరిధిలో మద్యం దుకాణాలు కానున్నాయి. నేటి నుంచి 11వ తేదీ మంగళవారం వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. అలాగే ఎక్కువ మంది గుమికూడకుండా 144 సెక్షన్ విధించారు. కాగా..అధికార కాంగ్రెస్ పార్టీ ఈ సీటును ఎలాగైనా గెలిపించుకుని తమ పార్టీ ఖాతాలో వేసుకునేలా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఇక సిట్టింగ్ సీటును ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకోవద్దని బీఆర్ఎస్ పట్టుదలతో ఉంది. బీజేపీ అభ్యర్థి రంగంలో ఉన్నా.. ప్రచారంలో వెనుకబడ్డారనే ప్రచారం జరుగుతోంది. మొదటి దశ ప్రచారం ముగిసింది. ఇక ప్రచారంలో రెండో అంకానికి తెర లేవనుంది. డబ్బుల పంపిణీపై ప్రధాన పార్టీలు దృష్టి సారించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఓటర్లకు డబ్బుల పంపిణి కార్యక్రమంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం ఆరోపించుకుంటున్నాయి.

# ఎన్నికల ఫలితాల తర్వాతే నిర్ణయం

- హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే పొత్తు గురించి ఆలోచిస్తాం
- ప్రస్తుతం తమ అభ్యర్థుల గెలుపే లక్ష్యం
- తాను బీజేపీకి బీ-టీమ్‌నన్న ఆరోపణలను ఖండించిన ఒవైసీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత, ఒకవేళ హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే మహాకూటమితో కలిసే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ పూర్తి దృష్టి తమ అభ్యర్థులను గరిష్ఠ సంఖ్యలో గెలిపించడంపైనే ఉందని ఆయన తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. "నవంబర్ 14న ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఒకవేళ హంగ్ ఏర్పడితే, అప్పుడు కచ్చితంగా స్పందిస్తాం. మా కూటమి అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో గెలిచేలా చూడటమే మా ప్రయత్నం. ఫలితాలు వచ్చినప్పుడు బీహార్ ప్రజల తీర్పు ఎలా ఉందో చూస్తాం" అని ఒవైసీ వివరించారు. బీహార్‌లోని ప్రతిపక్ష కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ప్రధాన భాగస్వాములుగా ఉండగా, ఎన్డీఏలో బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు ఉన్నాయి. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం 19 స్థానాల్లో పోటీ చేసి, ముస్లిం జనాభా అధికంగా ఉండే సీమాంచల్ ప్రాంతంలో ఐదు స్థానాలు గెలుచుకుంది. అయితే, ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరిపోయారు. ఈసారి ఎంఐఎం 25 మంది అభ్యర్థులను బరిలోకి దించింది.

తమ పార్టీ బీజేపీకి 'బీ-టీమ్' అని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఆ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. "వారు నన్ను ఓట్లు చీల్చేవాడినని, బీ-టీమ్ అని అనడంలో అలసిపోరు. కానీ నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని అయ్యారనే విషయాన్ని ఎవరూ మాట్లాడరు. దానికి బాధ్యులెవరు? 450-500 స్థానాల్లో పోటీ చేసి మూడుసార్లు ఓడిపోయినప్పుడు ఇతరులను నిందించడం ఎందుకు? వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి" అని ఒవైసీ ఘాటుగా స్పందించారు. బీహార్‌లో తొలి దశ పోలింగ్ రికార్డు స్థాయిలో 64.66 శాతంగా నమోదైంది. రెండో దశ పోలింగ్ నవంబర్ 11న జరగనుండగా, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు.

# బీసీ కులాల మద్దతు నవీన్ యాదవ్‌కే

- జూబ్లీహిల్స్ ఎన్నికలలో నవీన్ యాదవ్‌ను గెలిపించి బీసీల రాజకీయ ఐక్యతను చాటాలి
- జూబ్లీహిల్స్ ఎన్నికలలో ఎగిరేది బీసీల జెండానే
- నవీన్ యాదవ్ గెలుపుతో రాష్టంలో బీసీల రాజకీయ శకం ఆరంభమవుతుంది
- బీసీల ఓట్ల సునామీ ద్వారా బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించి తీరుతాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి
- కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు బీసీ సంఘాలకు మద్దతు కోరిన కాంగ్రెస్ పార్టీ నేతలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుతం జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ కు సబ్బండ కులాల మద్దతు ఉంటుందని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఈ ఎన్నికల్లో ఓట్ల సునామీ సృష్టించి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించి బడుగుల రాజకీయ ఐక్యతను చాటాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ లోని బీసీ భవన్ కు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నేతలు మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఇరావతి అనిల్ కుమార్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, సీనియర్ నేత డాక్టర్ వినయ్ కుమార్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ లు బిసి భవన్ కు వచ్చి బీసీ సంఘాల నేతలతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు బీసీలకు టికెట్ లు ఇవ్వలేదని, కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీ అభ్యర్థి కి టికెట్ ఇచ్చామని, ఈ విషయంలో బీసీ సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావంతులు సమస్త బీసీ ప్రజలు నవీన్ యాదవ్ కు మద్దతిచ్చి బీసీ బిడ్డ గెలుపు కోసం బీసీ సంఘాలు మద్దతు తెలుపాలని,బిసి అబ్యర్ది గెలుపు కు కలిసి రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల బరిలో ఉన్న ఏకైక బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి తెలంగాణ రాష్ట్రంలోని 136 కుల సంఘాలు, 30 బీసీ సంఘాలు, 12 ఉద్యోగ సంఘాల తో పాటు సబ్బండ కులాలు మద్దతు తెలుపుతున్నామని, నవీన్ యాదవ్ ను గెలిపించడం ద్వారా బీసీల రాజకీయ అధికారానికి తెలంగాణ రాష్ట్రంలో దారులు ఏర్పడతాయని, నవీన్ యాదవ్ గెలుపు బడుగుల రాజకీయాలకు మలుపు అని ఆయన పేర్కొన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలంతా జూబ్లీహిల్స్ ఎన్నికలలో రాజకీయ విజ్ఞతతో వ్యవహరించి బీసీ అభ్యర్థి ని గెలిపించడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు. బీసీ అభ్యర్థిని బడుగు బలహీన వర్గాలంతా ఐక్యమై గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ ఎమ్మెల్యేల సంఖ్య 20 మందికి పెరుగుతారని, మంత్రి వర్గంలో బీసీల సంఖ్య పెరుగుతుందని తద్వారా 2028 లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలనే గెలుపు గుర్రాలుగా భావిస్తూ టికెట్లు ఇవ్వడానికి పోటీ పడతాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాము కురుమ, గంగపుత్ర సంఘం అధ్యక్షులు ధీటీ మల్లయ్య, బీసీ జాగృతి అధ్యక్షులు కేపీ మురళీకృష్ణ, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కవుల జగన్నాథం, సంచార జాతుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్ పూసల, గంగిరెద్దుల సంఘం అధ్యక్షులు జిల్లెల నరసింహ, అరెకటిక సంఘం అధ్యక్షులు అఖిల్ కాలి సురేందర్ జి, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు, బలహీన వర్గాల ఐక్యవేదిక అధ్యక్షులు లచ్చ గౌడ్, ఓయూ జేఏసీ అధ్యక్షులు బొల్లెపల్లి స్వామి, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్, ముదిరాజ్ సంఘం నాయకులు దేగల శ్రీనివాస్, గూడూరు భాస్కర్ మేరు, మేడోజు శంకరాచారి, తాటికొండ శ్రీనివాసచారి, వలబోజు నరసింహాచారి, యాదవ సంఘం నాయకులు విజయభాస్కర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కారణజన్ముడు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కారణ జన్మడని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సమీపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి అందరికీ తినిపించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

మహిళలకు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం, పేదలకు 200 యూనిట్ల కరెంటు, ఇందిరమ్మ ఇళ్ళు, లక్షలాది మందికి వైట్ రేషన్ కార్డులు ఇవ్వడం, పెండింగ్ లో ఉన్న రైతులకు రుణ మాఫీ లాంటి పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మేలు చేస్తున్నారని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని, ఈ మహోన్నత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి, ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూమ వినయ్ కుమార్, మూసాపేట మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూము శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



"ప్రజల శక్తి అపారమైనది."
- బాల గంగాధర తిలక్



"సమానత్వమే నిజమైన స్వేచ్ఛ."
- రామ్ మనోహర్ లోహియా



"దేశం కోసం జీవించటం గొప్ప గౌరవం."
- సర్దార్ వల్లభభాయ్ పటేల్




# పెద్దపల్లి పార్లమెంట్ ముఖచిత్రం.. సంక్షేమంతో సరి..



## మంథని (జనరల్) శ్రీధర్ బాబు



మంథని నియోజక వర్గం రాష్ట్రంలోనే అత్యున్నత ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గాల్లో ఒకటి. మహా మహులు ఇక్కడ రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారు. పీవీ నరసింహారావు ఇక్కడి నుండే నాలుగు సార్లు గెలిచి చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా గెలుపొందిన దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా, షాడో ముఖ్యమంత్రిగా శ్రీధర్ బాబుకు పేరుంది . చిన్న కాళేశ్వరం నిర్మాణం, ఓడేడు బ్రిడ్జి, రోడ్ల నిర్మాణం శంకుస్థాపనలకే పరిమితం కావడంతో పలు విమర్శలను ఎదుర్కొంటున్నప్పటికీ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచడానికి ప్రత్యేక కృషి చేస్తున్నారడానికి ఇప్పటి వరకే తీసుకొచ్చిన 1000 కోట్లకు పైగా నిధులు మంజూరు ఉదాహరణగా చెప్పవచ్చు. నియోజకవర్గంలోని ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఏఐ కనెక్టివిటీతో గ్రామంలో పూర్తిగా ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన మొదటి గ్రామంగా రాష్ట్రంలో నిలిచింది. నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, విద్యారంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు.

## ధర్మపురి (ఎస్సీ) అడ్లూరి లక్ష్మణ్



ధర్మపురి నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నుండి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థిగా 4 సార్లు పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై విజయం సాధించారు. కొద్దిరోజులు ప్రభుత్వ విప్ గా పని చేసి, ప్రస్తుతం సంక్షేమ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. అయితే మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించలేక పోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ధర్మపురి డివిజన్ గా ఏర్పాటు, నియోజకవర్గ కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు వాహనాల పార్కింగ్ లేకపోవడం, మహిళలు గోదావరి స్నానాలు చేసి బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులు నిర్మించక పోవడం, పెగడపల్లి, ధర్మపురిలకు రాత్రి సమయాల్లో బస్సు సౌకర్యం లేకపోవడం, నూతన మండలం ఎండపల్లిలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు చేపట్టకపోవడం వంటి సమస్యలు మంత్రి స్థాయిలో ఉండి కూడా పరిష్కరించడం లో విఫలమయ్యారని విమర్శలు వెల్లువెతుతున్నాయి. అయినప్పటికీ తను ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని నియోజకవర్గాల కంటే అభివృద్ధిలో ముందు ఉంచుతానని దూసుకెళ్తున్నారు.

## రామగుండం (జనరల్) మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధికి సంబంధించిన అంశాలలో కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ రోడ్డు వెడల్పు లో భాగంగా అక్రమ నిర్మాణాలను కూల్చివస్తుండడంతో వ్యాపార వర్గాల నుండి విమర్శలు ఎదుర్కొంటున్నారు.గోదావరి నది కరకట్ట నిర్మాణ పనులు ఇంకా పెండింగ్ దశలో ఉండగా, చివరి ఆయకట్ట వరకు నీరు అందించే పనులు సైతం పెండింగ్ లోనే ఉన్నాయి.అంతర్గాం మండలం పెద్దంపేట్ గ్రామానికి సంబంధిం చిన ఖురూజ్ కమ్మి భూముల పట్టాలు ఇంకా రైతులకు అందలేదు. అంతర్గం స్పిన్నింగ్, వీవింగ్ మిల్ కార్మికుల పిఎఫ్ డబ్బులు బకాయిల చెల్లింపు ఇంకా పెండింగ్ లోనే ఉంది.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.676.55 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతుండగా, రూరల్ ప్రాంతంలో సైతం రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్, తదితర అభివృద్ధి పనులకు కోట్ల రూపాయల నిధులు ఇప్పటికే విడుదల అయినప్పటికీ కొన్ని రకాల ఆరోపణలు మాత్రం ఎదుర్కొంటున్నారు. కూల్చివేతల ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ రాబోయే రోజుల్లో నియోజకవర్గం ఊహించని రీతిలో అభివృద్ధికి నోచుకుంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణలోని 17 లోక్సభ నియోజకవర్గాలలో పెద్దపల్లి ఒకటి. ఇది ఎస్సీ రిజర్వుడు లోక్సభ నియోజకవర్గం. పెద్దపల్లి జగిత్యాల మంచిర్యాల ఇలా మూడు జిల్లాల్లోని ఏడు శాసనసభ నియోజకవర్గాలు పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోకి వస్తాయి. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి మంథని రామగుండం, జగిత్యాల జిల్లాలోని ధర్మపురి, మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల శాసనసభ స్థానాలు ఈ పార్లమెంట్ పరిధిలోకి వస్తాయి. ఈ లోక్సభ స్థానానికి 1962 నుండి ఎన్నికలు జరుగు తున్నాయి. అయితే దశాబ్ద కాలంగా ఈ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి.. అందులోనూ "కాక" కుటుంబానికి కంచుకోటగా ఉంది. గడచిన పార్లమెంటు ఎన్నికలలో కాకా వారసుడు గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలుపొందారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికలలో సైతం పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలు కాంగ్రెస్ గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది. అయిన ప్పటికీ నేతల ఆధిపత్య పోరుతో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అభివృద్ధి అటకెక్కిందనీ ఆరోపణలు వ్యక్తం అవుతు న్నాయి. రాజకీయ పోరు తో అభివృద్ధి ఆమడ దూరంలో నిలిచిపోయింది.ఎంపీగా గెలిచిన వంశీకృష్ణకు ఎమ్మెల్యే లకు మధ్య సయోధ్య లేకపోవడంతో నియోజకవర్గాల్లో అభివృద్ధి అంతంత మాత్రం గానే ఉంది.ఎంపీ వంశీకృష్ణ తండ్రి వివేక్ చెన్నూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రతినిత్యం వహిస్తుండగా ఇటీవలే మంత్రి పదవి చేపట్టారు, జిల్లాకు చెందిన మరో మంత్రి తో వివేక్ కు గ్యాప్ ఉండడం వల్లనే వంశీ నీ ప్రోటోకాల్ ప్రకారం మీ కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదంటూ జిల్లాలో చర్చ కొనసాగుతుంది. ఒకప్పుడు ఎంపీ గా వంశీ తాత అయిన దివంగత గడ్డం వెంకటస్వామి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు రాజకీయంగా దూకుడు మీదున్న వంశీకి ఛాన్స్ ఇస్తే రాజకీయాలను తన గుప్పిట్లోకి తీసుకుంటారని కారణంతో దూరం పెడుతున్నారని మరో టాక్ వినిపి స్తుంది.ఎంపీగా గెలిచిన తను అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే కొంతమంది ఎమ్మెల్యేలు తనకు సహకరించడం లేదంటూ ఎంపీ వంశీకృష్ణ బహిరంగంగానే చెబుతున్నారు.అధికారిక కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం లేదని, శిలాఫలకాల్లో అధికారులు తన పేరు పెట్టడం లేదని సాక్షాత్తు సీఎం పాల్గొన్న సభలోనే నిరసనగలం వినిపించిన పరిస్థితిలో మాత్రం పెద్దగా మార్పు రాలేదు. నిజానికి ఒక ఎంపీ నియోజక వర్గమనేది ఏడు నుంచి ఎనిమిది నియోజకవర్గాలను కలుపుకొని ఉంటుంది. ఎంపీలకు ప్రత్యేకంగా ఒక నియోజకవర్గ అంటూ ఉండదు కాబట్టి వారు ఎమ్మెల్యేలను కలుపుకొని పోవడం సరైన విధానం. కానీ ఎంపీలాడ్స్ నిధుల నుంచి తాము అభి.వృద్ధి కార్యక్రమాలకు భారీగా నిధులు వెచ్చిస్తు న్నామని ధోరణితో తామే నాయకత్వం వహించాలని ఆధిపత్య ధోరణి కొన్నాళ్లుగా దేశవ్యా ప్తంగా పలు పార్లమెంట్ నియోజక వర్గంలో కనిపిస్తు న్నప్పటికీ పెద్దపల్లిలో మాత్రం ఎంపీకి ఎమ్మెల్యేలు సహకరించక పోవడంతో నియోజక వర్గాల్లోనీ ప్రజలు అభివృద్ధికి నోచుకోవడం లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



నాయకుల మధ్య నేలకున్న ఆదిపత్య పోరు ను నివారి ంచి "ఇగో" లకు "ఫుల్ స్టాప్" పెడి తేనే అభివృద్ధి సాధ్యమని పలువురు అభిప్రాయపడు తున్నారు.బెల్లంపల్లి ,చెన్నూరు, మంచి ర్యాల నియోజక వర్గాలలోని ప్రజలు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం 2014లో ,2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులని గెలిపించారు .కానీ 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కారు పార్టీని కాదని కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులని గెలిపించి మార్పును జిల్లాలో నమోదు చేసుకున్నారు.

## పెద్దపల్లి (జనరల్) చింతకుంట విజయ రమణారావు



చింతకుంట విజయ రమణారావు తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 2023లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి పై విజయం సాధించారు. ఎమ్మెల్యేగా గెలిచిన విజయ రమణారావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం వందల కోట్లల్లో నిధులు మంజూరు చేసి తీసుకువస్తున్నప్పటికీ ప్రతిపక్షాలతో పాటు ప్రజలు పలు ఆరోపణలు చేస్తున్నారు. పెద్దపల్లి బస్సు డిపో ఏర్పాటు కోసం బస్టాండ్ ను ఆనుకొని ఉన్న ఎంపీడీవో కార్యాలయంతో పాటు పలు కార్యాలయాలను ఖాళీ చేసి 4.31 ఎకరాల స్థలాన్ని కేటాయించినప్పటికీ డిపో పనులు ముందుకు సాగక పోవడం, ప్రమాదాల నివారణకు బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరైనప్పటికీ నిర్మాణ పనులు చేపట్టకపోవడం, ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు, పెద్దపల్లిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, జిల్లా రైతుల సాగునీటి కష్టాలు తీర్చే పత్తిపాక రిజర్వాయర్ పనులు చేపట్టకపోవడం, పెద్దపల్లిలో బాలికల జూనియర్ కాలేజీ భవన నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారంటూ విమర్శలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ నియోజకవర్గానికి ఇప్పటివరకు 1000 కోట్ల పైగా నిధులు తీసుకురావడంలో సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు.

## చెన్నూరు (ఎస్సీ) గడ్డం వివేక్ వెంకటస్వామి



చెన్నూరు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కాదని కాంగ్రెస్ పార్టీకి చెందిన గడ్డం వివేక్ వెంకటస్వామిని గెలిపించారు. నియోజకవర్గంలో గోదావరి బ్యాక్ వాటర్తో ముంపుకు గురైన ప్రాంతాలలోని రైతులకు గత ప్రభుత్వము ఎలాంటి సహాయం చేయకపోవడం, గ్రామీణ ప్రాంతాల వైపు దృష్టి పెట్టకపోవడంతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన వివేక్ వెంకటస్వామి గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నంలో నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు.

## బెల్లంపల్లి (ఎస్సీ) గడ్డం వినోద్



బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ .బి ఆర్ ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో కొనసాగినప్పటికీ నియోజకవర్గంలో ఆశించినంత అభివృద్ధి చేయలేకపోయారని కారణంతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దుర్గం చిన్నయ్యను కాదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోదును నియోజకవర్గ ప్రజలు విజయాన్ని అందించారు. ఎన్నికల సమయంలో బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చేసిన వాగ్దానాల మేరకు బెల్లంపల్లి పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి బెల్లంపల్లి మార్కెట్ ఏరియాలో గల రహదారి వెడల్పు పనులను కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ప్రజా సమస్యలను తీర్చడానికి నిధుల సమీకరణకు కోసం ప్రయత్నాలను సైతం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

## మంచిర్యాల (జనరల్) కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు రెండుసార్లు శాసనసభకు జరిగిన ఎన్నికల్లో విజయాన్ని సాధించలేకపోయినప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ నియోజకవర్గ ప్రజలకు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు కొక్కిరాల రఘుపతిరావు ట్రస్టు ద్వారా వేసవికాలంలో నియోజకవర్గంలో నీటి ఎద్దడి ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూ, ప్రజలకు రాజకీయాల్లో లేనప్పటికీ ప్రజలకు సేవ చేయడమే ముఖ్యం అనే విధంగా కార్యక్రమాలను కొనసాగిస్తూ వచ్చారు. అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన మాతా శిశు ఆసుపత్రిని వ్యతిరేకించడమే కాకుండా ఐబి ప్రాంతంలో నిర్మించాలని పలుదపాలుగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. అనంతరము 2023లో జరిగిన ఎన్నికలలో విజయాన్ని చేజిక్కించుకొని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఐబీ ప్రాంతంలోనే మాతా శిశు ఆసుపత్రికి శంకుస్థాపన చేయించడమే కాకుండా, చురుకుగా పనులు కొనసాగించడానికి నిధులను మంజూరు చేయించడంలో సఫలం అయ్యారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి నియోజకవర్గంలో పర్యటిస్తూ తనదైన శైలిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టుతున్నారు. దీంతో మంచిర్యాల నియోజకవర్గంలో మార్పు కోరిన ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సైతం చేపట్టడం నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మొదటి నుండి మంత్రి పదవిని ఆశించారు.కానీ అధిష్ఠానం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి ఇచ్చింది.దీనితో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కొంత అసహనంతో ఉండడంతో అతనికి తెలంగాణ పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్గా ప్రభుత్వం నియమించింది.

# భిక్ష వద్దు.. పార్టీల పరంగా అసలే వద్దు

- బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధంగానే కావాలి
- స్వతంత్రదేశంలో బీసీలు హక్కుదారులు
- జనాభాలో 50శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాంగ హక్కులు కల్పించరా?
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్వతంత్ర భారత దేశంలో బీసీలు హక్కుదారులని..రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో ప్రభుత్వం వచ్చే మంత్రివర్గ సమావేశంలో దృఢ వైఖరి అవలంబించాలని, రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా కల్పించాలన్నారు. శనివారం తెలంగాణ బీసీ జాక్ ఆధ్వర్యంలో అంబర్పేట చౌరస్తా నుంచి జ్యోతిరావు పులే విగ్రహం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన జరిపారు. బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ మోడీ రాందేవ్ నాయకత్వం వహించిన ఈ ర్యాలీలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశ్, తెలంగాణా బి.సి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాజేందర్, బి.సి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు.

అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు. గత నెల 18న జరిగిన బంద్ తో నైనా ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన సంస్థలు కళ్ళు తెరవాలని, బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీలలో చైతన్యం వచ్చింది. పోరాట ప్రతిభ పెరిగింది. ఇప్పుడు సాధించకపోతే ఇంకా ఎప్పుడు సాధించమని హెచ్చరించారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు



స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు.

**ఉద్యమం ఉధృతం చేస్తాం: గవ్వల భరత్ కుమార్**

తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షుడు భరత్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేసిందని ఆరోపించారు. "బీసీలు బిచ్చగాళ్ళు కాదు, మీ దయాదాక్షిణ్యాలు మాకు అవసరం లేదు. మాకు చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు దక్కేవరకు ఈ ఉద్యమం ఆగదు. మొన్న మేము నిర్వహించిన బంద్తో యావత్ దేశం తెలంగాణ వైపు చూసింది.

ఇదే స్ఫూర్తితో మా పోరాటాన్ని కొనసాగిస్తాం. మా డిమాండ్లు నెరవేర్చకపోతే అధికార పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనీయం," అని తీవ్రంగా హెచ్చరించారు. ఈ నిరసనతో ఫీజు రీయింబర్స్మెంట్, రిజర్వేషన్ల అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడి పుట్టించింది.

ఈ ప్రదర్శనలో రాష్ట్ర బి.సి ఫ్రంట్ చైర్మన్ గోరేగే మల్లేష్ యాదవ్, బి.సి రాష్ట్ర కార్యదర్శి బాణాల అజయ్, రాష్ట్ర బి.సి కార్యదర్శి భీమ రాజ్, బి.సి విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు శివ కుమార్ యాదవ్, రాష్ట్ర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, ప్రీతం, నిఖిల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం విఫలం

- ప్రజల దృష్టి మళ్లించేందుకే తప్పుడు ప్రచారం
- రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు తెలుసు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలం చెందారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే..ఎందుకు మాట్లడాటం లేదన్నారు. హైదరాబాద్లోని పార్టీ కార్యాలయంలో కిషన్రెడ్డి మీడియాతో మాట్లాడారు. "ప్రజల దృష్టి మళ్లించేందుకు నాపై, బీజేపీ పై రేవంత్రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, బీజేపీ కలిసిపోయాయని తప్పుడు ప్రచారం చేశారు. గతంలోనూ ఎన్నికల సమయంలో రేవంత్రెడ్డి ఇలానే చేశారు. నాపై వ్యక్తిగత విమర్శలకు దిగినా.. నేను భయపడను.

తెలంగాణ అభివృద్ధి విషయంలో రేవంత్ సర్టిఫికెట్ నాకు అవసరం లేదు. ఈ రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు తెలుసు. ఆ రెండు పార్టీల మాదిరి బీజేపీ అవినీతి, కుటుంబ పార్టీ కాదు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే బీజేపీకి తెలుసు. మా పాలనపై చిన్న అవినీతి ఆరోపణ కూడా రాలేదు. ఫేక్ వీడియోలతో మా పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ అభివృద్ధిపై నా వివరణ వినే ధైర్యం కేసీఆర్, రేవంత్రెడ్డికి ఉందా? కాంగ్రెస్ హైకమాండ్కు భయపడి రేవంత్రెడ్డి.. కేసీఆర్పై చర్యలు తీసుకో వడం లేదు. సీఎం రేవంత్ రెడ్డిది ఫెయిల్యూర్ ప్రభుత్వం" అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.



## ఆఫ్రికా పర్యటనకు డీకే అరుణ

- భారత అధికారిక ప్రతినిధి బృందంలో డీకే అరుణకు స్థానం
- అంతర్జాతీయ వేదికపై తెలంగాణ మహిళా నాయకత్వానికి గుర్తింపు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆఫ్రికాలో జరిపే అధికారిక పర్యటనలో మహబూబ్నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ పాల్గొననున్నారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం, సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు.

## వైమానిక భద్రతపై దృష్టి సారించాలి!

డిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజీఐఏ)లో తాజాగా జరిగిన సంఘటనకు ప్రధాన కారణం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో భాగమైన ఆటోమేటిక్ మెసేజ్ స్విచ్చింగ్ సిస్టమ్ లోపం. సాంకేతిక పరంగా లోతుగా చెప్పాలంటే,ఏఎం ఎస్ ఎస్ అనేది విమాన ప్రణాళికలు, విమానాల కదలికల సమాచారం మరియు వాతావరణ సమాచారాన్ని ఆటోమేటిక్గా ఏ టి సి కంట్రోలర్లకు అందించే కీలకమైన ఐపి -ఆధారిత డేటా ఎక్స్చేంజ్ నెట్వర్క్. ఈ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక వైఫల్యం వల్ల, ఈ కీలకమైన సమాచారం కంట్రోలర్ల స్క్రీన్లపై ఆటోమేటిక్గా ప్రదర్శితం కాలేదు. దీనితో, విమానాల టేకాఫ్ మరియు ల్యాండింగ్ అనుమతులను జారీ చేయడానికి, అలాగే విమాన మార్గాలను నిర్ధారించడానికి కంట్రోలర్లు ఆ సమాచారాన్ని మాన్యువల్గా (చేతితో) ప్రాసెస్ చేయాల్సి వచ్చింది. ఈ మాన్యువల్ ప్రక్రియ అత్యంత సమయం తీసుకునేది కావడంతో, విమానాల కార్యకలాపాలలో వేగం గణనీయంగా తగ్గిపోయి, 800కు పైగా విమానాలు ఆలస్యం కావడం, సుమారు 20 విమానాలు రద్దవడం జరిగింది. కొన్ని వర్గాలు ఈ సమస్యకు సాఫ్ట్వేర్ లోపాలు లేదా హార్డ్వేర్ వైఫల్యం కారణమై ఉండవచ్చని సూచించాయి.

భారతదేశ విమానాశ్రయాలలో సాంకేతిక లోపాల వల్ల విమాన కార్యకలాపాలకు అంతరాయం కలగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇటువంటి సంఘటనలు సంభవించాయి, అయితే ఇంత పెద్ద స్థాయిలో అంతరాయం చాలా అరుదు. ఉదాహరణకు, గత కొద్ది నెలల్లో దిల్లీ విమానాశ్రయం పరిసరాల్లో కొన్ని విమానాలు తమ జిపిఎస్ సిగ్నల్స్లో జోక్యాన్ని (సస్పెక్టెడ్ జిపి ఎస్ స్పూఫింగ్) ఎదుర్కొన్నాయి, ఇది నావిగేషన్ సమస్యలకు దారితీసి విమానాలు మళ్లించబడటానికి కారణమైంది. అలాగే, గత సంవత్సరాలలో కూడా వివిధ ప్రాంతీయ విమానాశ్రయాలలో రాడార్ వైఫల్యాలు లేదా పవర్ గ్రిడ్ సమస్యల కారణంగా ఏటిసి కార్యకలాపాలు మాన్యువల్గా నిర్వహించాల్సి వచ్చి, విమానాలు ఆలస్యమయ్యాయి. ఈ సంఘటనలు భారతీయ విమానయాన మౌలిక సదుపాయాలలో తక్షణ బ్యాకప్ వ్యవస్థల అవసరాన్ని మరియు సాంకేతిక నవీకరణల (టెక్నికల్ అప్గ్రేడ్స్) ప్రాముఖ్యతను స్పష్టం చేస్తున్నాయి.

భవిష్యత్తులో ఇటువంటి భారీ అంతరాయాలు జరగకుండా నివారించడానికి, ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు విమానాశ్రయ నిర్వహణ సంస్థలు తక్షణమే పటిష్టమైన నివారణ చర్యలు తీసుకోవాలి. మొదటి మరియు ప్రధానమైన నివారణ చర్య ఏమిటంటే, %రూమీరూ% వంటి కీలకమైన వ్యవస్థలకు తక్షణమే పనిచేసే బ్యాకప్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం. అంటే, ప్రధాన వ్యవస్థలో లోపం తలెత్తిన వెంటనే, బ్యాకప్ సిస్టమ్ ఎటువంటి అంతరాయం లేకుండా సెకన్లలో ఆపరేషన్ను స్వీకరించగలగాలి. రెండవది, సాంకేతిక నిపుణుల బృందాలు ఈ వ్యవస్థలను నిరంతరం మరియు ముందస్తుగా పర్యవేక్షించడం, చిన్నపాటి లోపాన్ని కూడా తక్షణమే గుర్తించి పరిష్కరించడం అవసరం. మూడవది, సిబ్బందికి అత్యవసర మాన్యువల్ ఆపరేషన్లతో సహా అన్ని రకాల వైఫల్య పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించడానికి క్రమం తప్పకుండా విస్తృత శిక్షణ ఇవ్వాలి. నాల్గవది, సైబర్ దాడులు లేదా జిపిఎస్ స్పూఫింగ్ వంటి కొత్త ముప్పులను ఎదుర్కోవడానికి విమానయాన వ్యవస్థల సైబర్ భద్రతను నిరంతరం అప్గ్రేడ్ చేయడం మరియు అత్యంత పటిష్టంగా ఉంచడం ముఖ్యం.

గతంలో కూడా వివిధ విమానాశ్రయాలలో సాంకేతిక లోపాల కారణంగా విమాన కార్యకలాపాలకు అంతరాయాలు ఏర్పడ్డాయి. ఈ పూర్వపు సంఘటనలు సాధారణంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) మౌలిక సదుపాయాలలో లోపాలు, రాడార్ వైఫల్యాలు లేదా పవర్ సప్లై సమస్యల వల్ల సంభవించాయి. ఉదాహరణకు, గత కొన్నేళ్లలో, దేశంలోని కొన్ని ప్రధాన విమానాశ్రయాలలో రాడార్ వ్యవస్థలు తాత్కాలికంగా మొరాయించినప్పుడు, విమాన రాకపోకలను నిర్వహించడానికి కంట్రోలర్లు ద్వితీయ లేదా మాన్యువల్ విధానాలను ఆశ్రయించాల్సి వచ్చింది. ఇలాంటి సమయాల్లో, విమానాల మధ్య సురక్షితమైన దూరాన్ని (సెపరేషన్) నిర్వహించడానికి కంట్రోలర్లు అదనపు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కార్యకలాపాల వేగం తగ్గి, విమానాలు ఆలస్యమయ్యాయి. అలాగే, కొన్ని సందర్భాల్లో, కీలకమైన కమ్యూనికేషన్ వ్యవస్థలలో సమస్యలు తలెత్తాయి, దీంతో పైలట్లు మరియు ఏటీసీ మధ్య సంభాషణకు అంతరాయం కలిగి, విమానాలు కొంతసేపు హోల్డింగ్ ప్యాటర్న్లో (గాలిలో వలయాకారంలో తిరగడం) వేచి ఉండాల్సి వచ్చింది.

సాంకేతిక లోపాల వల్ల విమాన కార్యకలాపాలకు కలిగే అంతరాయాలను తగ్గించడానికి, ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వివిధ చర్యలు తీసుకుంది. మొదటి ముఖ్యమైన చర్య ఏమిటంటే, పాతబడిన రాడార్ మరియు కమ్యూనికేషన్ పరికరాలను ఆధునిక, అత్యాధునిక డిజిటల్ వ్యవస్థలతో భర్తీ చేయడం. ఈ నవీకరణలు వ్యవస్థల విశ్వసనీయతను పెంచుతాయి మరియు నిర్వహణ సమస్యలను తగ్గిస్తాయి. రెండవ చర్య ఏమిటంటే, కీలకమైన ఏటీసీ వ్యవస్థలకు నమ్మదగిన, నిరంతరాయ విద్యుత్ సరఫరా వ్యవస్థలను మరియు డీజిల్ జనరేటర్ల వంటి శక్తివంతమైన బ్యాకప్ పవర్ సోర్స్లను ఏర్పాటు చేయడం. పవర్ వైఫల్యాల వల్ల కార్యకలాపాలు ఆగిపోకుండా ఇది నిర్ధారిస్తుంది. మూడవది, ఏటీసీ కంట్రోలర్లకు మరియు సాంకేతిక సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో, ముఖ్యంగా మాన్యువల్ ఆపరేషన్లను సమర్థవంతంగా నిర్వహించడంలో క్రమం తప్పకుండా ఉన్నత స్థాయి శిక్షణ అందించడం.

అంతేకాకుండా, తాజా ఏఎంఎస్ ఎస్ లోపం వంటి సంఘటనల తర్వాత, భవిష్యత్తులో నివారణ చర్యలలో భాగంగా సైబర్ భద్రత మరియు నెట్వర్క్ వ్యవస్థల పటిష్టతపై మరింత దృష్టి సారించారు. ముఖ్యంగా, జిపిఎస్ స్పూఫింగ్ వంటి కొత్త రకం ముప్పులు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, ఏవియేషన్ కమ్యూనికేషన్, నావిగేషన్ మరియు నిఘా వ్యవస్థల సైబర్ రెసిలెన్స్ను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నారు. దిల్లీలో జరిగిన ఏఎంఎస్ ఎస్ లోపం దృష్ట్యా, ఇలాంటి కీలకమైన డిజిటల్ మెసేజింగ్ మరియు డేటా ఎక్స్చేంజ్ సిస్టమ్లకు హాట్ స్టాండ్బై (తక్షణమే పనిచేసే) బ్యాకప్ సర్వర్లను మరియు నెట్వర్క్లను ఏర్పాటు చేయడం అత్యవసరం. ఈ నిరంతర సాంకేతిక మెరుగుదలలు మరియు సిబ్బంది శిక్షణ ద్వారా, భారతీయ విమానాశ్రయాలు సాంకేతిక లోపాల ప్రభావాన్ని తగ్గించి, ప్రయాణికులకు సురక్షితమైన మరియు సకాలంలో ప్రయాణ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

ఈ సంఘటన భారతీయ విమానయాన పరిశ్రమలో సాంకేతిక వ్యవస్థల యొక్క స్థిరత్వం మరియు విశ్వసనీయత పెంచాల్సిన అవసరాన్ని మరోసారి నొక్కి చెప్పింది. ఇటువంటి నివారణ చర్యల ద్వారానే వేలాది మంది ప్రయాణికులకు మరియు విమానయాన సంస్థలకు భవిష్యత్తులో కలిగే అసౌకర్యాన్ని నివారించవచ్చు.

విమానాశ్రయ నిర్వహణ మరియు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థలలో కృత్రిమ మేధస్సు ను సమగ్రపరచడం అనేది భవిష్యత్తులో సాంకేతిక లోపాలు మరియు వాటి ప్రభావాలను తగ్గించడానికి అత్యంత ముఖ్యమైన నివారణా చర్యగా నిలుస్తుంది. ఏఎం ఎస్ ఎస్ వంటి కీలకమైన వ్యవస్థలలో ఏఐ ని ఉపయోగించడం వల్ల, ఇది సాధారణంగా జరిగే కార్యకలాపాల నుండి అసాధారణ నమూనాలను చాలా వేగంగా గుర్తించగలదు. ఉదాహరణకు, ఒక నెట్వర్క్ లేదా సర్వర్లో చిన్నపాటి పనితీరు తగ్గినా లేదా డేటా ప్రవాహంలో స్వల్ప మార్పు వచ్చినా, ఏఐ వ్యవస్థలు మానవ కంట్రోలర్ కంటే ముందే దాన్ని ముప్పుగా అంచనా వేసి హెచ్చరికలు జారీ చేయగలవు. దీనివల్ల, సమస్య తీవ్రతరం కాకముందే సాంకేతిక బృందాలు దాన్ని పరిష్కరించడానికి తగిన సమయం దొరుకుతుంది. విమానాల ప్రణాళికలు, వాతావరణ డేటా మరియు రాడార్ సమాచారం వంటి భారీ డేటాను విశ్లేషించడానికి ఏఐ ని ఉపయోగించడం ద్వారా, ఏటీసీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా మరియు ఖచ్చితంగా నిర్వహించవచ్చు.అంతేకాకుండా, ఏఐ ని ఉపయోగించి వ్యవస్థాగత లోపాలను గుర్తించడానికి మరియు నివారించడానికి ముందస్తు నిర్వహణ పద్ధతులను అమలు చేయవచ్చు. అంటే, ఏఎం ఎస్ ఎస్ సర్వర్ల హార్డ్వేర్ లేదా నెట్వర్క్ భాగాలలో వైఫల్యం సంభవించడానికి రోజుల లేదా వారాల ముందుగానే ఏ ఐ అల్గారిథమ్లు వాటి పనితీరు డేటాను విశ్లేషించి, "ఫెయిల్యూర్ అయ్యే అవకాశం ఉంది" అని హెచ్చరిస్తాయి. దీని ద్వారా, నిర్వహణ బృందాలు విమాన కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా, ముందుగానే ఆ భాగాలను మార్చవచ్చు లేదా మరమ్మత్తు చేయవచ్చు. ఈ సామర్థ్యం గతంలో జరిగిన ఏఎం ఎస్ ఎస్ లోపం వంటి సంఘటనలను పూర్తిగా నివారించడానికి సహాయపడుతుంది. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు, మాన్యువల్ ఆపరేషన్లను కూడా త్వరితగతిన మరియు సురక్షితంగా నిర్వహించడానికి అవసరమైన సమాచారాన్ని, నిర్ణయాలను ఏఐ ద్వారా కంట్రోలర్లకు అందించవచ్చు. ఈ విధంగా, ఏఐ అనేది కేవలం ఆటోమేషన్ కాకుండా, మొత్తం ఏటీసీ వ్యవస్థ యొక్క స్థిరత్వాన్ని మరియు భద్రతను పెంచే ఒక కీలకమైన సాధనంగా మారుతుంది.

దిల్లీ విమానాశ్రయంలో జరిగిన ఏఎంఎస్ ఎస్ సాంకేతిక లోపం, భారత విమానయాన వ్యవస్థకు ముఖ్యంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వంటి కీలక రంగాలలో పటిష్టమైన సాంకేతిక సదుపాయాలు మరియు తక్షణ ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరాన్ని మరోసారి స్పష్టం చేసింది. గతంలో జరిగిన సంఘటనల నుండి నేర్చుకొని, ఆధునిక సవాళ్లైన సైబర్ రక్షణ మరియు జీపీఎస్ మోసగించడం వంటి వాటిని ఎదుర్కొంటూ, వ్యవస్థలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా, కృత్రిమ మేధస్సు (ఏఐ) వంటి కొత్త సాంకేతికతలను ముందుగానే లోపాలను అంచనా వేయడానికి, అత్యవసర సమయాల్లో వేగవంతమైన నిర్ణయాలకు ఉపయోగించడం ద్వారా, భవిష్యత్తులో ఇటువంటి పెద్ద అంతరాయాలను పూర్తిగా నివారించవచ్చు. ఈ సమగ్రమైన నివారణ చర్యలు, సాంకేతికత మరియు మానవ శిక్షణ కలయికతో, భారతీయ విమానయాన రంగం మరింత విశ్వసనీయంగా మరియు సురక్షితంగా ప్రయాణికులకు సేవలు అందించవచ్చు.

# మేక్ ఇన్ ఇండియా నుండి డిజైన్ ఇన్ ఇండియా వరకూ!




- ఆర్థిక భవిష్యత్తును మార్చగలిగే కీలక పరిణామం సాంకేతికతే
- దేశంలో సరికొత్త ఆవిష్కరణలను ప్రైవేట్ రంగంలోనూప్రోత్సహించాలి
- మేధో సంపత్తి హక్కులను దేశీయ సంస్థలకే దక్కేలా చూడాలి
- దేశీయ అవసరాలకు అనుగుణంగా మెరుగుపరచేలా సాంకేతికత రూపకల్పన
- 'పరిశోధన ల అభివృద్ధి'కి మరిన్ని నిధులు, ప్రోత్సాహం అవసరం

తేజస్విని
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

**పరిశ్రమ మరియు విద్యాసంస్థల బలమైన అనుసంధానం**

అమెరికా విజయం వెనుక యూనివర్సిటీలు (ఎం ఐ టి , స్టాన్ఫర్డ్) మరియు ప్రైవేట్ టెక్ కంపెనీల మధ్య ఉన్న పటిష్టమైన బంధమే కీలకం. యూనివర్సిటీల్లోని పరిశోధనలు త్వరగా మార్కెట్లోకి వచ్చేందుకు ఈ సహకారం తోడ్పడుతుంది. భారతదేశంలో, అకాడెమియా మరియు పరిశ్రమ మధ్య ఉన్న అంతరాన్ని తొలగించాలి. పరిశ్రమల భాగస్వామ్యంతోనే ఆర్ అండ్ ద ప్రాజెక్టులను రూపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారానే, చౌదరి గారు చెప్పినట్లుగా మేక్ ఇన్ ఇండియా కల డిజైన్ ఇన్ ఇండియాగా రూపాంతరం చెందుతుంది. లక్ష కోట్ల నిధిని ఉపయోగించి, కంపెనీలు విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడాన్ని తప్పనిసరి చేయాలి.

**ప్రతిభను ‒ఆకర్షించడం, ప్రోత్సహించడం** అమెరికా ప్రపంచంలోని మేధో సంపత్తిని ఆకర్షించడంలో అగ్రస్థానంలో ఉంది. చైనా కూడా తమ ప్రతిభావంతులను దేశానికి తిరిగి రప్పించుకోవడానికి భారీ ప్రోత్సాహకాలు ఇస్తోంది. భారతదేశం కూడా అత్యుత్తమ పరిశోధకులను ఆకర్షించడానికి వారికి కేవలం జీతాలు మాత్రమే కాకుండా, అత్యాధునిక పరిశోధనా వాతావరణాన్ని, నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పని సంస్కృతిని కల్పించాలి. మన విద్యార్థులు విదేశాలకు వెళ్లాలనే మోజును తగ్గించడానికి, ఆర్ అండ్ డి లో ఉత్తమ అవకాశాలను దేశంలోనే సృష్టించాలి. లక్ష కోట్ల నిధిని ప్రతిభావంతులైన పరిశోధకులకు భారీ గ్రాంట్లు ఇచ్చేందుకు ఉపయోగించాలి.

**వ్యూహాత్మక లక్ష్యాలపై కేంద్రీకరణ:** చైనా, రష్యా దేశాలు తమ ఆర్ అండ్ డి ని జాతీయ భద్రత, రక్షణ మరియు వ్యూహాత్మక సాంకేతికతలపై కేంద్రీకరించాయి. భారతదేశం కూడా సెమీకండక్టర్లు, ఏఐ క్వాంటమ్ టెక్నాలజీ మరియు రేర్ ఎర్త్ వంటి టెక్ సార్వభౌమాధికారం కోసం కీలకమైన రంగాలపై పెట్టుబడులను కేంద్రీకరించి, ఫలితాలు త్వరగా వచ్చేలా పర్యవేక్షించాలి. ఈ రంగాలలో సాంకేతిక ఆధారపడటాన్ని పూర్తిగా తొలగించే లక్ష్యంతో పరిశోధనలకు నిధులు కేటాయించాలి.

**భారత్ అనుసరించాల్సిన వ్యూహాలు:**

**మేక్ ఇన్ా ఇండియా నుండిా డిజైన్ా ఇన్ా ఇండియా వరకు:**మనం కేవలం వస్తువులను అసెంబుల్ చేయడం లేదా తయారు చేయడం మాత్రమే కాకుండా, ఆ ఉత్పత్తుల డిజైన్ మరియు మేధో సంపత్తిని సొంతం చేసుకోవాలి. లక్ష కోట్ల ఆర్ డి ఐ పథకం ద్వారా లభించే నిధులు, దేశీయంగా చిప్ డిజైన్, ఎలక్ట్రానిక్స్ తయారీలో అవసరమైన అత్యాధునిక ఆర్ అండ్ డి ల్యాబ్లు మరియు టెస్టింగ్ ఫెసిలిటీలను ఏర్పాటు చేయడానికి దోహదపడతాయి. ముఖ్యంగా, సాఫ్ట్వేర్, హార్డ్వేర్ ఇంటిగ్రేషన్ కోసం స్వదేశీ సాంకేతిక ప్రమాణాలను అభివృద్ధి చేయాలి. దేశీయ డిజైన్ను పెంచడం ద్వారానే, మనం చైనాపై ఆధారపడటాన్ని సమర్థవంతంగా తగ్గించగలం. ఒక ఉత్పత్తిని మనమే డిజైన్ చేసి, దానికి కావాల్సిన కీలక భాగాలను మనమే తయారు చేస్తే, ఆ మొత్తం విలువ గొలుసు భారతదేశం లోపలే ఉంటుంది. ఈ ఆర్ డి ఐ నిధి, విదేశీ దిగ్గజాల కోసం డిజైన్ సేవలు అందించే భారతీయ కంపెనీలను, తమ సొంత భారతీయ పేటెంట్లు మరియు ఉత్పత్తులను అభివృద్ధి చేసేలా ప్రోత్సహించాలి.

**సెమీకండక్టర్స్, ఏఐ :**సెమీకండక్టర్ ఫ్యాబ్లు (తయారీ యూనిట్లు) అత్యంత పెట్టుబడితో కూడుకున్నవి. చౌదరి గారు నొక్కి చెప్పినట్లుగా, ఈ రంగంలో చైనా వంటి దేశాలతో పోటీ పడాలంటే, మనకు భారీగా నిధులు కావాలి. ఈ లక్ష కోట్ల నిధి, ఏఐ అల్గారిథమ్స్, భారతీయ భాషలకు ప్రత్యేకమైన ఏఐ మోడల్స్ మరియు చిప్ డిజైన్లో పరిశోధనలు చేసే స్టార్టప్లకు ఆర్థిక భద్రతను అందిస్తుంది.

సెమీకండక్టర్ రంగంలో ఆర్ అండ్ డి అనేది ఫ్యాబ్స్ కంటే కూడా కీలకమైనది. ఫ్యాబ్ ఏర్పాటు చేయడానికి లక్షల కోట్లు అవసరం కాగా, చౌదరి గారు సూచించినట్లుగా, చిప్ల తయారీకి అవసరమైన మెటీరియల్ సైన్స్, లేజర్ టెక్నాలజీ, అధునాతన ప్యాకేజింగ్ వంటి అంశాలపై దేశీయ పరిశోధనలు జరగాలి. ఏఐ రంగంలో, మనం విదేశీ కంపెనీల మోడల్స్ (ఉదాహరణకు, జిపిటి వంటివి) పై ఆధారపడకుండా, భారతీయ భాషలు, సంస్కృతులు, చట్టాలకు అనుగుణంగా సొంత ఫౌండేషనల్ మోడల్స్ ను అభివృద్ధి చేయడానికి ఈ నిధిని ఉపయోగించాలి.

**రేర్ ఎర్త్ :**వ్యూహాత్మకంగా ముఖ్యమైన రేర్ ఎర్త్ లోహాల వెలికితీత, శుద్ధి మరియు ప్రాసెసింగ్లో ఆర్ అండ్ డి అవసరం ఎంతో ఉంది. ఈ ఆర్ డి ఐ నిధులు ఈ అరుదైన ఖనిజాల ప్రాసెసింగ్లో స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేయడానికి, విదేశీ ఆధారపడటాన్ని తగ్గించడానికి ఉపయోగపడతాయి. ఈ లోహాలు ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలలో, విండ్ టర్బైన్లలో, అత్యాధునిక రక్షణ పరికరాలలో కీలక పాత్ర పోషిస్తాయి.ప్రస్తుతం చైనా ఈ రేర్ ఎర్త్ ప్రాసెసింగ్ను దాదాపు గుత్తాధిపత్యం చేస్తోంది. ఈ ఆధారపడటం భారతదేశ భవిష్యత్ పరిశ్రమలకు అతిపెద్ద అడ్డంకి. ఆర్ డి ఐ నిధిని ఉపయోగించి, పర్యావరణపరంగా సురక్షితమైన పద్ధతులలో ఈ లోహాలను వెలికితీయడం మరియు శుద్ధి చేసే సాంకేతికతలను అభివృద్ధి చేయాలి. తద్వారా, రేర్ ఎర్త్ సరఫరా గొలుసులో భారతదేశం ఒక కీలక శక్తిగా ఎదగడానికి మరియు వ్యూహాత్మక స్వయం సమృద్ధిని సాధించడానికి అవకాశం లభిస్తుంది.

**కేవలం నిధి సరిపోదు: ముందున్న సవాళ్లు బీ** లక్ష కోట్ల రూపాయల ఆర్ డి ఐ పథకం ఒక అద్భుతమైన ప్రారంభం అయినప్పటికీ, ఈ నిధిని సక్రమంగా ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలి.

ఆర్ అండ్ డి వ్యయాన్ని పెంచడం: జిడిపి లో ఆర్ అండ్ డి కోసం భారత్ చేస్తున్న ఖర్చు ఇతర అగ్రదేశాల కంటే చాలా తక్కువ. లక్ష కోట్ల నిధి గొప్ప ప్రారంభం అయినప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలకు చేరుకోవాలంటే, ప్రభుత్వం నిరంతరాయంగా మరియు దీర్ఘకాలికంగా ఆర్ అండ్ డి పెట్టుబడులను పెంచాలి. కేవలం ప్రభుత్వమే కాకుండా, ప్రైవేట్ రంగం కూడా ఆర్ అండ్ డి లో పెట్టుబడి పెట్టేలా పన్ను రాయితీలు మరియు ప్రోత్సాహకాలను భారీగా పెంచాలి. ఈ పెట్టుబడి సాంకేతికతపై భారతదేశం యొక్క మొత్తం ఆధారపడటాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.బ్యూరోక్రసీని సరళీకృతం చేయడం: ఆర్ అండ్ డి ప్రాజెక్టులకు నిధులు త్వరగా, పారదర్శకంగా మంజూరు కావాలి. బ్యూరోక్రటిక్ అడ్డంకులు పరిశోధనల వేగాన్ని తగ్గించకుండా, ఈ లక్ష కోట్ల నిధిని ఉపయోగించే ప్రక్రియను స్టార్టప్లు మరియు విద్యా సంస్థలకు అనుకూలంగా ఉండేలా మార్చాలి. దరఖాస్తు, మంజూరు ప్రక్రియలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలి. పరిశోధన ప్రాజెక్టుల పురోగతిని, ఫలితాలను బట్టి, నిధులను త్వరగా విడుదల చేసేలా ఒక స్వతంత్ర పర్యవేక్షక వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

ప్రతిభను ఆకర్షించడం: ఈ నిధులు కేవలం మౌలిక సదుపాయాలకు మాత్రమే కాకుండా, ప్రపంచ స్థాయిలో పోటీపడగల పరిశోధకులను మరియు విజ్ఞానవేత్తలను ఆకర్షించడానికి, వారికి ప్రోత్సాహకాలు ఇవ్వడానికి కూడా ఉపయోగపడాలి. విదేశాలలో స్థిరపడిన భారతీయ శాస్త్రవేత్తలను తిరిగి దేశానికి రప్పించేందుకు వారికి ఆకర్షణీయమైన పరిశోధన వేదికలు, మంచి వేతనాలు మరియు అత్యాధునిక వనరులు కల్పించాలి. దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో పరిశోధన విద్య నాణ్యతను పెంచడం ద్వారా స్వదేశీ ప్రతిభను ప్రోత్సహించాలి. లక్ష కోట్ల రూపాయల ఆర్ డి ఐ పథకం అనేది భారతదేశ పరిశోధన రంగానికి ఒక జీవనాడి వంటిది. అజయ్ చౌదరి వంటి టెక్ నిపుణులు దశాబ్దాలుగా కోరుతున్న నిధుల కొరత సమస్యను ఇది కొంతవరకు పరిష్కరించగలదు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, మేక్ ఇన్ ఇండియా కలలను టెక్ సార్వభౌమాధికారం లక్ష్యంగా మార్చుకోవడానికి ప్రభుత్వం, పరిశ్రమలు మరియు విద్యాసంస్థలు సంయుక్తంగా కృషి చేయాలి. ఈ పెట్టుబడి ఆర్ అండ్ డి ద్వారా భారతదేశాన్ని చైనా సహా ఇతర విదేశీ శక్తులపై ఉన్న సాంకేతిక ఆధారపడటం నుండి విముక్తి చేస్తుంది. అప్పుడే భారతదేశం కేవలం సాంకేతిక మార్కెట్గా కాకుండా, ప్రపంచానికి సాంకేతిక ఆవిష్కర్తగా ఎదగగలదు.

భారతదేశం యొక్క భవిష్యత్తు, ముఖ్యంగా టెక్ సార్వభౌమాధికారం మరియు ఆర్థిక శక్తిగా ఎదగడం అనేది పరిశోధన మరియు అభివృద్ధి ( ఆర్ అండ్ డి ) లో మనం సాధించే పురోగతిపైనే ఆధారపడి ఉంటుంది. ఒక లక్ష కోట్ల రూపాయల ఆర్ డి ఐ పథకం ప్రారంభం కావడం అనేది చారిత్రక పరిణామం. అజయ్ చౌదరి వంటి నిపుణులు హెచ్చరించినట్లుగా, కేవలం తయారీ పై దృష్టి పెడితే సరిపోదుబీ మనం రూపకల్పన మరియు ఆవిష్కరణ పై పెట్టుబడి పెట్టాలి. సెమీకండక్టర్లు, ఏఐ, రేర్ ఎర్త్ వంటి వ్యూహాత్మక రంగాలలో చైనా వంటి దేశాలపై ఉన్న సాంకేతిక ఆధారపడటాన్ని తగ్గించడానికి, ఈ ఆర్ డి ఐ నిధులను కేంద్రీకరించడం అత్యవసరం. అమెరికా, చైనా వంటి అగ్రరాజ్యాలు అనుసరిస్తున్న స్థిరమైన, భారీ ఆర్ అండ్ డి పెట్టుబడుల వ్యూహాలను, ప్రాథమిక పరిశోధనలకు ప్రాధాన్యతనిచ్చే విధానాలను మనం అనుసరించాలి.

ఈ చారిత్రక నిధిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి, ప్రభుత్వం తక్షణమే బ్యూరోక్రటిక్ అడ్డంకులను తొలగించాలి, పరిశోధన ప్రాజెక్టులకు నిధులు త్వరగా చేరేలా చూడాలి. ఆర్ అండ్ డి వ్యయాన్ని నిరంతరాయంగా పెంచుతూ, అంతర్జాతీయంగా పోటీపడగల ప్రతిభావంతులను ఆకర్షించాలి. అంతేకాకుండా, లక్ష కోట్ల నిధిని సద్వినియోగం చేస్తూ, పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య బలమైన భాగస్వామ్యాన్ని పెంపొందించాలి. ఈ విధంగా, దేశీయంగా ఒక బలమైన ఆర్ అండ్ డి వాతావరణాన్ని సృష్టించినప్పుడే, భారతదేశం యొక్క ఈ ఆర్ డి ఐ పెట్టుబడి నిజమైన ఫలితాలను అందించి, మన దేశాన్ని ప్రపంచానికి సాంకేతిక ఆవిష్కర్తగా మరియు స్వయం సమృద్ధి కలిగిన శక్తిగా నిలబెట్టగలుగుతుంది.

# రాజకీయ 'సర్కస్'కు నవ్వులే నవ్వులు!?



- అన్ని పార్టీ నాయకుల ప్రసంగాల మాటల తూటాలు
- తమ పాలనకు 'రెఫరెండం' గా భావించబోమన్న సిఎం రేవంత్
- ఓడితే ప్రజాభిప్రాయం గౌరవించి తప్పులుంటే సరిదిద్దుకుంటామని వెల్లడి
- ప్రాజెక్టు పల్లీ, బఠానీల్లా ఎలా అమ్మగలుగుతున్నారంటూ కేటీఆర్
- 'బ్యాడ్ బ్రదర్స్' వెసర్స్ పల్లీ బఠానీల కథ!లతో ప్రచారం రసవత్తరం
- మతపరమైన రాజకీయాలు చేసేందుకే అజార్ కు మంత్రి పదవని బిజేపి 'కౌంటర్'

ఫిరోజ్ ఖాన్,
9640466464

ప్రియమైన పాఠకులారా.. రాజకీయ 'కామెడీ ఎక్స్ప్రెస్' రైలు జూబ్లీహిల్స్ స్టేషన్లో ఆగింది. ముఖ్యమంత్రి, మాజీ మంత్రి, ఇతర నాయకుల ప్రసంగాల మాటల తూటాలు వింటుంటే, ఈ ఉప ఎన్నిక కేవలం ఒక స్థానానికే కాదు, టాలీవుడ్ యాక్షన్-కామెడీ సినిమాకు అరంగేట్రం లాగా ఉంది. ఇరుపక్షాలు విసిరిన హాస్యం, తీవ్రత, ఆరోపణల 'మిక్స్ వెజ్ కర్రీ' ని విశ్లేషిద్దాం.

**మనసులో మాట..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఎన్నికను తమ పాలనకు 'రెఫరెండం' గా భావించబోమని చెప్పడం, రాజకీయ కామెడీలో క్లైమాక్స్ను ముందుగానే లీక్ చేసినట్టు అయ్యింది. ఎన్నికలంటేనే అధికారంలో ఉన్న పార్టీ పనితీరుపై ప్రజాభిప్రాయం అంటారు. కానీ ముఖ్యమంత్రి తాము రెఫరెండంగా చూడట్లేదంటే, ఓటమిని ముందుగానే అంగీకరిస్తున్నట్టా? అని ప్రతిపక్షాలు ప్రశ్నించడం... ప్రశ్న అడిగిన దానికంటే సమాధానంలోనే నవ్వు ఎక్కువగా రావడం విశేషం.

**'బ్యాడ్ా బ్రదర్స్'- పల్లీ బఠానీల కథ!** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓఆర్ఆర్ను పల్లీ, బఠానీల్లా అమ్మేశారని ఆరోపించారు. మరోవైపు, కె. తారకరామారావు ముఖ్యమంత్రిని దొంగ హామీలతో గద్దెనెక్కిన నాయకుడు అని తిట్టారు. ఇంత విలువైన ప్రాజెక్ట్ను పల్లీ, బఠానీల్లా ఎలా అమ్మగలరు, అమ్మిన వారు ఎంత చవకగా ఇచ్చారు, అనే ప్రశ్నలు వస్తే... ఇది రాజకీయ 'ఉప్పు-కారం' మాట తప్ప, నిజంగా పల్లీల రేటుకు అమ్మేస్తే, ఆ కొనుగోలుదారుడే దేశంలో అతి పెద్ద ధనవంతుడు అయ్యేవాడు కదా. ఇలాంటి భారీ ఆరోపణలను చిన్నపాటి స్నాక్స్లా వినిపిస్తే, పాఠకులకు నవ్వు రాకమానదు.

**డ్రగ్స్ వెసర్స్ రౌడీా. ఎలక్షన్ా స్కిట్లో కొత్త పాత్రలు** కె. తారకరామారావు హైదరాబాద్ను గంజాయి, డ్రగ్స్కు అడ్డాగా మార్చారని, ఆయన బావమరిది ఇచ్చిన పార్టీలో కొకైన్ సేవించి దొరికిన విషయం నిజం కాదా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మరోవైపు, బీఆర్ఎస్ నాయకులు తమ అభ్యర్థిని 'రౌడీ' అని పిలిచారని విమర్శించారు. ఎన్నికల బరిలో నిలిచిన నాయకులను 'డ్రగ్స్ అడ్డా' కు కారకులుగా, 'రౌడీ' గా పిలుచుకోవడం, విలన్ల ఎంపికలో మన రాజకీయ నాయకులు ఎంత క్రియేటివో చెబుతోంది. అసలు ఓటర్లు ఎవరికి ఓటేయాలి.. ఆరోపణల మధ్య నిజమైన అభివృద్ధి ఎక్కడ ఉంది. అందుకే ఈ ఉప ఎన్నికను 'సర్కస్' అనడంలో తప్పేలేదు.

**అప్పుల కథ - లెక్కల మాంత్రికులు..** ముఖ్యమంత్రి రూ.20 లక్షల కోట్ల బడ్జెట్ను దేని కోసం ఖర్చు చేశారో చెప్పాలని బీఆర్ఎస్ను ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినా, అప్పుల ఫిగర్ మాత్రం మారదు. ఒక ప్రభుత్వం అప్పు చేసిందంటే, తర్వాతి ప్రభుత్వం దాన్ని లెక్కపెట్టి మరీ, ప్రజలకు చెబుతుంది. కానీ, ఆ అప్పులన్నీ దేనికి ఖర్చు చేశారో, వాటి వల్ల ఏమైనా ప్రయోజనం కలిగిందో తెలుసుకోవడానికి మాత్రం రాజకీయ 'లెక్కల మాంత్రికులు' మాత్రం ఎప్పుడూ సిద్ధంగా ఉండరు. అందుకే ప్రతి ఎన్నికలలోనూ అప్పుల 'గోల' వినిపిస్తూనే ఉంటుంది.

**మతపరమైన రాజకీయాలు - మంత్రి పదవి 'కౌంటర్':** బీఆర్ఎస్ నాయకులు ముస్లింలకు మంత్రి పదవి ఇవ్వనందుకు విమర్శించగానే, ముఖ్యమంత్రి హడావుడిగా అజహరుద్దీన్కు మంత్రి పదవి కట్టబెట్టారు. మంత్రి పదవి ఇవ్వకపోవడాన్ని రాజకీయ అస్త్రంగా వాడుకోగానే, గత్యంతరం లేక ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం చూస్తే... మైనారిటీలకు 'గెలుపు ట్రిక్' ఎంత బాగా పనిచేసిందో అర్థమవుతుంది. ఆ పదవి ఇచ్చిన తర్వాత, ఎంఐఎం దూరంగా జరగడం చూస్తే, 'రివర్స్ పాలిటిక్స్' కు జూబ్లీహిల్స్ ఎంత గొప్ప వేదికో తెలుస్తుంది.

**బుల్డోజర్ల గారడీా.** కె. తారకరామారావు హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చడంపై మండిపడ్డారు. మంత్రుల అడ్డగోలు అక్రమ ఫాంహౌస్లు, నిర్మాణాలు ముఖ్యమంత్రికి కనిపించడం లేదా అని నిలదీశారు. పేదల ఇళ్ల కూల్చివేత అనేది సున్నితమైన అంశం. కానీ మంత్రులు అడ్డగోలుగా కట్టిన 'అక్రమ ఫాంహౌస్లు' కూల్చకుండా, వాటిని కేవలం ఎస్ఈడీ స్క్రీన్లపై ప్రదర్శించడం చూస్తే, బుల్డోజర్ రాజకీయాలకు ఎంత 'కలర్' ఉందో అర్థమవుతుంది. పేదల ఇళ్లు కూల్చినా, మంత్రుల అక్రమాలు కూల్చకపోయినా, ఇద్దరి లక్ష్యం ఓట్లే కదా.

**జవాబుదారీతనం - ఎవరి బాధ్యత?** "కాంగ్రెస్ ను ఓడిస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు అవుతాయి" అని బీఆర్ఎస్ ప్రకటించడం, ఉప ఎన్నికలో అత్యంత 'నాన్-సెన్స్' ప్రకటన. హామీలు ఇచ్చిందని ఒకరు, కానీ ఆ హామీలు అమలు కావాలంటే ప్రజలు ఇంకొకరిని ఓడించాలంట. అంటే, ఓటమి భయాన్ని తమ ప్రత్యర్థులపైకి నెట్టి, తమ హామీల బాధ్యతను ప్రజలపైకి నెట్టే ఈ కొత్త రాజకీయ వ్యూహాన్ని చూసి, ఓటర్లు బ్రహ్మానందం కామెడీని గుర్తు చేసుకుంటారు.

**సర్కస్ ఎప్పటికీ‒ఆగదు..** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కేవలం ఒక సీటు ఫలితాన్ని మాత్రమే కాదు, రాష్ట్రంలో రాజకీయ కామెడీ స్టాండర్డ్ను కూడా నిర్ణయించింది. ఫోన్ టాపింగ్, డ్రగ్స్, ఓటుకు కోట్లు కేసుల ఆరోపణల మధ్య, నిజమైన అభివృద్ధి ఎక్కడ ఉందో వెతకడానికి ప్రజలకు బైనాక్యులర్ కావాల్సిందే. ఏదేమైనా, ఈ 'పవర్ స్టార్స్' షోను ఆస్వాదించండి, నవ్వుకోండి, కానీ నిజమైన జవాబుదారీతనం కోసం మాత్రం ఓటు వేయడం మర్చిపోకండి సార్.

# తిరుమల దర్శనాల్లో ఆన్‌లైన్ ఆధిపత్యం ఏమిటి ?



- భక్తి కన్నా సాంకేతికతకు ప్రాధాన్యం
- దర్శన అవకాశాల నుండి దూరమవుతున్న ఎందరో భక్తులు
- అవగాహన కల్పించాల్సిన చోట మృగ్యమైన ప్రయత్నాలు
- ఇప్పటికే ఈ దర్శన్ కౌంటర్లు గురించి చెప్పరెందుకు?
- జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసిన టీటీడీ టిక్కెట్ కౌంటర్లు కనిపించని వైనం

అప్పన్న గొనప
9440733620

తిరుమలలో సాధారణ భక్తుల కష్టాలు పెరుగుతున్నాయి. కరోనా మహమ్మారి అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనేక మార్పులు తీసుకువచ్చింది. భక్తుల సౌకర్యం కోసం అని చెప్పుకుంటూ, దాదాపు అన్ని దర్శన టిక్కెట్లు ఆన్లైన్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంచారు. కానీ ఈ నిర్ణయం అనుకోకుండా వేలాది మంది సాధారణ భక్తులకు ఇబ్బందులను తెచ్చిపెడుతోంది. ముఖ్యంగా వయోవృద్ధులు, దివ్యాంగులు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మరియు ఆన్లైన్ వేదికలను సరిగ్గా వినియోగించలేని వారు ఇప్పుడు పూర్తిగా దర్శన అవకాశాల నుండి దూరమవుతున్నారు. టీటీడీ వెబ్సైట్లో సర్వర్ సమస్యలు, టిక్కెట్ స్లాట్లు క్షణాల్లో ఖాళీ కావడం, మరియు మోసపూరిత వెబ్సైట్లు పెరుగుతుండడం వంటి అంశాలు ప్రజలలో తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి. తిరుమలలో ఇప్పటికీ సీనియర్ సిటిజన్లకు, దివ్యాంగులకు ఆఫ్లైన్ దర్శనం ప్రారంభం కాలేదు. గతంలో ఈ రెండు వర్గాలకు ప్రత్యేకంగా కౌంటర్లు ఉండేవి. భక్తులు తాము నిర్దేశిత సమయానికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకునే సౌలభ్యం ఉండేది. కానీ ప్రస్తుతం ఆ అవకాశమూ లేదు. జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసిన టీటీడీ ఈ-దర్శన్ కౌంటర్లు కూడా నెలలుగా మూతపడ్డాయి. ఇది గ్రామీణ ప్రజలకు పెద్ద దెబ్బగా మారింది. ఎందుకంటే వారు ఆన్లైన్ రిజర్వేషన్లకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేని పరిస్థితుల్లో తమకు దర్శన టిక్కెట్ పొందడం అసాధ్యమవుతోంది. ఈ-దర్శన్ కేంద్రాలు తిరిగి ప్రారంభిస్తే ఈ వర్గాల భక్తులకు కొంత ఉపశమనం కలిగే అవకాశం ఉంది. కానీ ఇప్పటి వరకు వాటిని పునఃప్రారంభించాలన్న ఎటువంటి చర్యలూ కనిపించడం లేదు. టీటీడీ అధికారుల వాదన ప్రకారం ఆన్లైన్ విధానం పారదర్శకత కోసం అని చెబుతున్నారు. కానీ వాస్తవంలో, దాని వల్ల సామాన్య ప్రజల చేరికకు అడ్డంకులు ఏర్పడ్డాయి. ప్రతి నెల టిక్కెట్ కోటాలు విడుదలవగానే, కొద్దిసేపులోనే అన్ని స్లాట్లు పూర్తవుతున్నాయి. ఫలితంగా సాధారణ భక్తుడు స్వామివారి దర్శనం కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. ఇంటర్నెట్ వసతులు సరైన రీతిలో లేని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ విధానం పెద్ద భారమవుతోంది. తిరుమల శ్రీవారి సేవ అంటే భక్తి, అనుభూతి, సమర్పణ. కానీ ఇప్పుడు అది ఒక డిజిటల్ పోటీగా మారింది.. ప్రతిరోజు లక్షలాది మంది భక్తులు తిరుమల వెళ్లాలని ఆశపడుతున్నారు. కానీ టిక్కెట్ లేకపోవడం వల్ల చాలా మంది భక్తులు తిరుపతిలోనే ఆగిపోవలసి వస్తోంది. కొందరు ఆలయంలో ఉన్న లడ్డూ ప్రసాదం తీసుకుని తిరిగి వెళ్లిపోతున్నారు. భక్తుల భావాలను, వారి ఆకాంక్షలను గౌరవించడం దేవస్థానం యొక్క ప్రధాన బాధ్యత. కానీ ఇప్పుడు అది కేవలం సాంకేతిక వ్యవస్థల ఆధారంగా నడుస్తోంది. సీనియర్ సిటిజన్ల విషయానికి వస్తే, వీరికి నడకలో, క్యూలైన్లో నిలబడటంలో ఇబ్బందులు ఉంటాయి. గతంలో ప్రత్యేక దర్శన సమయాలు ఇవ్వడం వలన వారు సౌకర్యంగా దర్శనం చేసుకునే వారు. ఇప్పుడు వారిని కూడా ఆన్లైన్ పోటీకి దిగమంటున్నారు. ఇది మానవతా విలువలకు విరుద్ధంగా ఉంది. దివ్యాంగులకు కూడా ఇదే పరిస్థితి. వారు ప్రత్యేక ప్రవేశ ద్వారం ద్వారా వెళ్లే అవకాశం లేకపోవడంతో తిరుమల యాత్రకు వెళ్ళడమే ఒక సవాల్గా మారింది. ఈ పరిస్థితులు టీటీడీ ప్రతిష్ఠకు అనుకూలం కావు. ఆలయ వ్యవస్థ అంటే కేవలం ఆర్థిక నిర్వహణ కాదు, భక్తుల భావోద్వేగాలను కూడా గౌరవించడం అవసరం. గతంలో ఆఫ్లైన్ విధానంలో కూడా పారదర్శకతతో వ్యవహరించిన అనేక సందర్భాలు ఉన్నాయి. భక్తులు రాత్రి క్యూలైన్లలో నిలబడి అయినా స్వామిని దర్శించేవారు, అది వారికి భక్తి పరాకాష్టగా అనిపించేది. ప్రస్తుతం డిజిటల్ ఆధారిత టిక్కెట్ విధానం వల్ల మధ్య తరగతి, పేద ప్రజలు వెనుకబడుతున్నారు. ఆన్లైన్ ద్వారా టిక్కెట్లు పొందేవారు ప్రధానంగా నగరాల వారే. గ్రామాల్లోని వృద్ధులు, రైతులు, రోజువారీ కూలీలు ఈ వ్యవస్థలో స్థానం లేకుండా పోతున్నారు. ప్రభుత్వాల, దేవస్థానాల ప్రాధాన్యత భక్తులకు సమాన అవకాశాలు కల్పించడంలో ఉండాలి కానీ సాంకేతిక పరిమితులు పెంచడంలో కాదు. టీటీడీ ఈ సమస్యను సీరియస్గా తీసుకోవాలి. తిరిగి జిల్లా కేంద్రాలలో ఈ-దర్శన్ కౌంటర్లను ప్రారంభించడం అత్యవసరం. అలాగే సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, గ్రామీణ ప్రాంతాల భక్తుల కోసం ప్రత్యేకంగా ఆఫ్లైన్ కోటాలను కేటాయించాలి. భక్తుల ప్రవాహం పెరిగిందని చెప్పి అందరికీ ఒకే విధమైన డిజిటల్ విధానాన్ని రుద్దడం న్యాయబద్ధం కాదు. భక్తి అంటే నమ్మకం. ఆ నమ్మకం సాంకేతిక సౌకర్యాలతో కాదు, అనుభూతితో పెంపొందుతుంది. తిరుమల శ్రీవారి దర్శనం ప్రతి ఒక్కరికీ సమానంగా లభించాలనే దైవ ధర్మాన్ని టీటీడీ గుర్తుంచుకోవాలి. ఈ భూమ్మీద ఎంత ఆధునికత వచ్చినా, భక్తుడి కన్నీరు, మనసులోని వినయమే దైవానికి దగ్గర చేస్తాయి. ఆ భక్తిని కంప్యూటర్ స్క్రీన్ ముందు నిలబెట్టకూడదు. అందువల్ల తిరుమలలో సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, గ్రామీణ ప్రజల కోసం ఆఫ్లైన్ దర్శనాలను తిరిగి ప్రారంభించాలి. ఈ-దర్శన్ కేంద్రాలను పునఃప్రారంభించి ప్రతి జిల్లాలో టిక్కెట్లు సులభంగా అందుబాటులో ఉంచాలి. టీటీడీకి భక్తుల నమ్మకం అంటే దైవం ఇచ్చిన విశ్వాసం. ఆ విశ్వాసం కాపాడటం వారి ప్రధాన కర్తవ్యం కావాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# వోల్క్స్‌స్వాగన్ విర్టస్ రికార్డు నెలవారీ అమ్మకాలు



వోల్క్స్‌స్వాగన్ ఇండియా తన ప్రధాన ప్రీమియం సెడాన్ విర్టస్ అక్టోబర్ 2025లో 2,453 యూనిట్లతో అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది. గత రెండు నెలలలో ప్రీమియం సెడాన్ విభాగంలో 40% పైగా షేర్ సాధిస్తూ విర్టస్ నాయకత్వాన్ని కొనసాగిస్తోంది.ఇండియా 2.0 రేంజ్‌లోని టైగున్ మరియు విర్టస్ కలిపి దేశీయ మార్కెట్లో 1,60,000 యూనిట్ల కంటే ఎక్కువ అమ్మకాలు సాధించాయి. వినియోగదారులు డిజైన్, డ్రైవింగ్ డైనమిక్స్, పనితీరు మరియు భద్రతను ప్రాధాన్యం ఇస్తున్నారని ఈ ఘనత చూపిస్తోంది.బ్రాండ్ డైరెక్టర్ నితిన్ కోహ్లీ వ్యాఖ్య ప్రకారం, "విర్టస్ 20 నెలలుగా ప్రీమియం సెడాన్ విభాగంలో అప్రతిఘాత నాయకత్వాన్ని కొనసాగిస్తోంది. స్టైల్ మరియు పనితీరు పరంగా విర్టస్ ఒక ఐకానిక్ వాహనం స్థాయికి చేరింది." అని చెప్పారు.ఎస్‌యూవీ మరియు సెడాన్ మోడళ్లు పరస్పరం ఆకర్షణను పెంచుతూ ఇండియా 2.0 శ్రేణి ప్రీమియం కార్ల మార్కెట్‌లో వోల్క్స్‌స్వాగన్ స్థానాన్ని బలపరిచాయి. టైగున్ మరియు విర్టస్ అమ్మకాల స్థిరత్వం బ్రాండ్ వ్యూహం విజయాన్ని ధృవీకరిస్తోంది.

వోల్క్స్‌స్వాగన్ విర్టస్ కొత్త ఫీచర్స్, అత్యాధునిక సాంకేతికతతో వినియోగదారులను ఆకర్షిస్తోంది. ప్రీమియం సెడాన్ విభాగంలో దీని ప్రత్యేకత, స్టైలిష్ డిజైన్ మరియు సౌకర్యవంతమైన ఇంటీరియర్ వినియోగదారులనుంచి ప్రశంసలు పొందింది. ఈ లక్షణాలు విర్టస్ మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపును పొందడానికి కారణమయ్యాయి.

వోల్క్స్‌స్వాగన్ భారతీయ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వాహనాలను రూపొందించడం కొనసాగిస్తోంది. ఇండియా 2.0 శ్రేణిలోని విర్టస్ మరియు టైగున్ వాహనాలు ప్రపంచస్థాయి ప్రమాణాలతో, భారతీయ రోడ్ల పరిస్థితులకు తగినట్లు రూపొందించబడ్డాయి. దీని వల్ల బ్రాండ్ విశ్వసనీయతను పెంచుతోంది.భవిష్యత్తులో విర్టస్ మరిన్ని మోడళ్లు, హైబ్రిడ్ మరియు సాంకేతికతను మరింత సవాలుగా ప్రవేశపెట్టే లక్ష్యం ఉంది. విర్టస్ విజయం, వోల్క్స్‌స్వాగన్ భారతీయ ప్రీమియం మార్కెట్లో స్థిరమైన స్థానం సాధించడంలో కీలకమని తెలుస్తోంది. వినియోగదారుల విశ్వాసం మరియు బ్రాండ్ నమ్మకంతో, విర్టస్ విజయగాథ కొనసాగుతోంది.

## టర్కిష్ ఎయిర్‌లైన్స్ మూడో త్రైమాసిక ఆర్థిక పురోగతి నివేదిక



టర్కిష్ ఎయిర్‌లైన్స్ తన 2033 లక్ష్యాల దిశగా స్థిరంగా ముందుకు సాగుతూ 2025 మూడో త్రైమాసికంలో 1.1 బిలియన్ అమెరికన్ డాలర్ల ప్రధాన కార్యకలాపాల లాభాన్ని సాధించింది. మొత్తం ఆదాయం గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 4.9% పెరిగి సుమారు 7 బిలియన్ డాలర్లకు చేరింది, తొమ్మిది నెలల వ్యవధిలో మొత్తం ఆదాయం 17.8 బిలియన్ డాలర్లను మించిపోయింది. ప్రయాణికుల సంఖ్య 27.2 మిలియన్లకు చేరి సంస్థ చరిత్రలో అత్యధిక మూడో త్రైమాసిక రికార్డు నెలకొల్పింది. ఈబిటిడార్ 2.1 బిలియన్ డాలర్లుగా ఉండగా, మార్జిన్ 29.6% గా నమోదైంది. కంపెనీ 2025 సంవత్సరం చివరికి 22%–24% ఈబిటిడార్ మార్జిన్‌ను కొనసాగించాలని అంచనా వేస్తోంది. 43.2 బిలియన్ డాలర్ల ఆస్తులతో మరియు 1 లక్ష 1 వేల మందికి పైగా ఉద్యోగులతో సంస్థ తన కార్యకలాపాలను బలపరుస్తోంది. స్పెయిన్‌కి చెందిన ఎయిర్ యూరోపాలో మైనారిటీ వాటా కొనుగోలు ఒప్పందం కుదుర్చి ప్రపంచ నెట్వర్క్ విస్తరణకు దోహదపడింది. ప్రస్తుతం విమానాల సంఖ్య 506కి చేరగా, 2033 నాటికి 800కి పైగా విమానాలతో బలమైన వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. సంస్థ సుస్థిర అభివృద్ధి పథంలో ధైర్యంగా ముందుకు సాగుతోంది.

## అభ్యాస్ లెక్స్ క్వెస్ట్ 2026: యువ న్యాయ ప్రతిభకు హైదరాబాద్ వేదిక



అభ్యాస్ ఎడ్యు టెక్నాలజీస్ నిర్వహిస్తున్న "అభ్యాస్ లెక్స్ క్వెస్ట్ 2026" హైదరాబాద్‌లో యువ న్యాయ ప్రతిభను వెలికితీయడానికి అతిపెద్ద వేదికగా రూపొందుతుంది. మెర్క్యూర్ హైదరాబాద్‌లో ప్రముఖ మీడియా ప్రతినిధుల సమక్షంలో "ది క్రానికల్స్ ఆఫ్ చేంజ్" అనే కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించడం ద్వారా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు 69 పాఠశాలల్లో 1,640 మంది విద్యార్థులు ప్రాథమిక పరీక్షల్లో పాల్గొన్నారు, మొత్తం 5,000 మంది విద్యార్థుల భాగస్వామ్యం ఉంటుందని అంచనా. విద్యార్థుల్లో న్యాయంపై ఆసక్తి పెంచేందుకు రూపొందించిన యంగ్ లాయర్ కోర్సు ద్వారా వారు రాజ్యాంగ విలువలు, తార్కిక ఆలోచన, వాదన నైపుణ్యాలు నేర్చుకుంటున్నారు. 25 జట్లను ఎంపిక చేసి, నవంబర్ 26, 2025న తెలంగాణ కార్పొరేటర్స్ క్లబ్‌లో జరిగే గ్రాండ్ మూట్ ఫైనల్ పోటీకి సిద్ధం చేశారు. న్యాయనిపుణులు, విద్యావేత్తలు, ప్రముఖ సినీ దర్శకుడు వరకు నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. అభ్యాస్ గ్రూప్ చైర్మన్ నరేశ్ రెడ్డి దుబ్బుడు మాట్లాడుతూ, "లెక్స్ క్వెస్ట్ కేవలం పోటీ కాదు, ఇది మేధస్సు, తర్కం, నాయకత్వం యొక్క ఉత్సవం" అని పేర్కొన్నారు. ప్యానెల్ చర్చలు, వర్క్‌షాపులు, న్యాయ నిపుణుల సూచనలతో కూడిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చట్టంపై అవగాహన, వాదన సామర్థ్యం, సామాజిక బాధ్యతను పెంపొందించే ఒక మార్పు ఉద్యమంగా మారుతోంది.

## గోద్రేజ్ అగ్రోవెట్ రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు

గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్ (గాఎల్) సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన రెండో త్రైమాసిక మరియు అర్థవార్షిక ఫలితాలను ప్రకటించింది. సంస్థ అన్ని ప్రధాన విభాగాలలో వాల్యూమ్ ఆధారిత ఆదాయ వృద్ధిని నమోదు చేసుకోగా, మార్జిన్లు కూడా గణనీయంగా మెరుగయ్యాయి. యానిమల్ ఫీడ్ విభాగం రికార్డు స్థాయిలో వాల్యూమ్ సాధించింది, క్యాటిల్ ఫీడ్‌లో 18% వృద్ధి సాధించింది. కూరగాయల నూనె విభాగం అత్యధిక ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో (ఓఈఆర్) సాధించి, లాభదాయకతను పెంచింది. వరదల ప్రభావంతో పంట సంరక్షణ వ్యాపారం 30% తగ్గినా, ఆస్టెక్ లైఫ్ సైన్సెస్ విభాగం 15% వృద్ధితో నష్టాలను తగ్గించింది. డైరీ విభాగంలో విలువ ఆధారిత ఉత్పత్తుల (వ్యాప్) 10% వృద్ధి చూపగా, వాటి వాటా మొత్తం అమ్మకాలలో 36%కు పెరిగింది. గోద్రేజ్ ఫుడ్స్ బ్రాండెడ్ ఉత్పత్తుల అమ్మకాలు 19% పెరిగి, విభాగ లాభాలు 28% వృద్ధి సాధించాయి. బంగ్లాదేశ్‌లోని ఏసీఐ గోద్రేజ్‌లో స్థానిక కార్యకలాపాల ప్రకారం ఆదాయం 11% తగ్గినా, వాల్యూమ్లు త్రైమాసిక ప్రాతిపదికన 6% పెరిగాయి. మొత్తం మీద, యానిమల్ ఫీడ్, డైరీ, ప్రాసెస్డ్ ఫుడ్స్ విభాగాలలో బలమైన పనితీరు సంస్థ యొక్క స్థిరమైన వృద్ధి మార్గాన్ని ప్రతిబింబించింది.

## బజాజ్ ఫిన్సర్వ్ బ్యాంకింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్ ప్రారంభం

భారత ఆర్థిక రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో, బజాజ్ ఫిన్సర్వ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ "బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్" అనే ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, బీమా, క్యాపిటల్ మార్కెట్ మధ్యవర్తులు మరియు ఆస్తి నిర్వహణ సంస్థల్లో పెట్టుబడులు పెడుతుంది. నవంబర్ 10 నుండి 24, 2025 వరకు కొత్త ఫండ్ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఈ ఫండ్ నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ టీఆర్ఐ సూచీని బెంచ్‌మార్క్‌గా తీసుకుంటుంది. బజాజ్ ఫిన్సర్వ్ మ్యూచువల్ ఫండ్ యొక్క "మెగాట్రెండ్స్ స్ట్రాటజీ" ఆధారంగా ఈ ఫండ్ 180–200 కంపెనీలలో విశ్లేషించి 45–60 నాణ్యమైన కంపెనీలలో పెట్టుబడులు పెడుతుంది. దీర్ఘకాల పెట్టుబడిదారులకు ఈ పథకం అధిక వృద్ధి అవకాశాలు, ఆర్థిక రంగం విస్తరణలో భాగస్వామ్యం కల్పిస్తుంది. మేనేజింగ్ డైరెక్టర్ గణేష్ మోహన్ మాట్లాడుతూ, "భారతం వికసిత్ భారత్ దిశగా సాగుతున్న ఈ సమయంలో బీఎఫ్ఎస్ఐ రంగం దేశ ఆర్థిక శక్తివంతానికి ప్రధాన ఆధారం అవుతుంది," అన్నారు. సీఐఓ నిమేష్ చందన్ ప్రకారం, "నాణ్యమైన కంపెనీలు, బలమైన పాలన, సుదీర్ఘ దృష్టితో ఈ ఫండ్ పెట్టుబడిదారులకు స్థిరమైన రిస్క్-అడ్జస్టెడ్ రాబడులను అందించడమే లక్ష్యం." కనీస పెట్టుబడి ₹500 ఉండగా, 3 నెలల్లో రిడీమ్ చేస్తే 1% ఎగ్జిట్ లోడ్ వర్తిస్తుంది. ఫండ్‌కి గ్రోత్ మరియు ఐడిసిడబ్ల్యు ఎంపికలు అందుబాటులో ఉన్నాయి.

హ్యుందాయ్ హోప్ ఫర్ క్యాన్సర్

## భారత క్యాన్సర్ సంరక్షణలో నూతన దిశ



జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ మరియు ఐఐటి మద్రాస్ సంయుక్తంగా ప్రారంభించిన 'హ్యుందాయ్ హోప్ ఫర్ క్యాన్సర్' కార్యక్రమం భారతదేశంలో పిల్లల క్యాన్సర్ చికిత్సా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. సెప్టెంబర్ 2025లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పటివరకు 11,000 మందికి పైగా స్క్రీనింగ్ నిర్వహించి, 1,104 క్యాన్సర్ డేటా నమూనాలను సేకరించింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ఐఐటి మద్రాస్‌లో "హ్యుందాయ్ సెంటర్ ఫర్ క్యాన్సర్ జీనోమిక్స్" స్థాపించబడింది. ఇది భారతదేశంలోని తొలి కమ్యూనిటీ ఆధారిత క్యాన్సర్ డేటా బయోబ్యాంక్‌గా నిలిచింది. అలాగే దేశంలోని తొలి ఓపెన్ యాక్సెస్ క్యాన్సర్ జీనోమ్ డేటాబేస్ "భారత్ క్యాన్సర్ జీనోమ్ అట్లస్" ను కూడా ప్రారంభించారు. రూ. 56 కోట్ల సామాజిక పెట్టుబడితో, అందులో రూ. 3 కోట్ల ప్రత్యేక క్యాన్సర్ కేర్ ఫండ్‌తో హెచ్ఎంఐఎఫ్ ముందడుగు వేస్తోంది. తమిళనాడు, హరియాణా మరియు మహారాష్ట్రలో నాలుగేళ్లలో 225కి పైగా క్యాన్సర్ అవగాహన శిబిరాలు నిర్వహించి 1.27 లక్షల మందిని చేరుకోవడం, 5,000కి పైగా బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం లక్ష్యంగా ఉంది. ఇప్పటివరకు తమిళనాడులో 93 అవగాహన శిబిరాలు నిర్వహించగా, 448 మందిలో ప్రారంభ దశలో క్యాన్సర్ గుర్తించి చికిత్సకు రిఫర్ చేశారు. పిల్లల లూకేమియా కేసులపై 528 పూర్తి జీనోమ్ సీక్వెన్సింగ్ పూర్తయింది. భవిష్యత్తులో పేద పిల్లలకు ఉచిత క్యాన్సర్ చికిత్స, జీనోమిక్ స్క్రీనింగ్‌లో వైద్యుల శిక్షణ, మరియు మొబైల్ స్క్రీనింగ్ వాహనాల విస్తరణ వంటి కార్యక్రమాలను హెచ్ఎంఐఎఫ్ చేపట్టనుంది. ఈ ప్రాజెక్ట్ సాంకేతికత, దయ, మరియు సహకారంతో భారత క్యాన్సర్ సంరక్షణ వ్యవస్థను కొత్త స్థాయికి తీసుకువెళ్తోంది.

# స్వల్ప నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

**94 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్-17 పాయింట్లు తగ్గిన నిఫ్టీ-ఐటీ, ఎఫ్ఎంసీజీ రంగాల్లో**

**అమ్మకాల ఒత్తిడి-బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో కొనుగోళ్ల వెల్లువ**



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. రోజంతా తీవ్ర ఒడిదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో, ఆరంభంలో భారీ నష్టాలను చవిచూసిన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల షేర్లలో కొనుగోళ్లు ఊపందుకోవడంతో చాలా వరకు కోలుకున్నాయి. కొన్ని కంపెనీల సానుకూల రెండో త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్లకు అండగా నిలిచాయి.

ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 94.73 పాయింట్ల నష్టంతో 83,216.28 వద్ద స్థిరపడింది. ఉదయం 83,150.15 వద్ద బలహీనంగా ప్రారంభమైన సెన్సెక్స్, ఒక దశలో 82,670.95 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని 83,390.11 గరిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఇక ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 కూడా 17 పాయింట్ల స్వల్ప నష్టంతో 25,492.30 వద్ద ముగిసింది.

"కీలక మద్దతు స్థాయిల వద్ద కొనుగోళ్లు జరగడంతో దేశీయ ఈక్విటీలు ప్రారంభ నష్టాల నుంచి కోలుకున్నాయి. అయితే మిశ్రమ త్రైమాసిక ఫలితాలు, అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐ) అమ్మకాల కొనసాగింపు వంటి కారణాలతో ఇది మార్కెట్ ట్రెండ్ మార్పు అని చెప్పడానికి తొందరపాటు అవుతుంది" అని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

ముఖ్యంగా, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) పరిమితి పెంపు, రంగాల విలీనంపై వస్తున్న ఊహాగానాలతో పీఎస్‌యూ బ్యాంకుల షేర్లలో భారీ ర్యాలీ కనిపించిందని వారు తెలిపారు. భవిష్యత్తులో యూఎస్ షట్‌డౌన్, అమెరికా–భారత్, అమెరికా–చైనా మధ్య టారిఫ్‌లకు సంబంధించిన పరిణామాలను మార్కెట్లు నిశితంగా గమనిస్తాయని వివరించారు.

రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 0.49%, నిఫ్టీ ఐటీ 0.62% నష్టపోయాయి. మరోవైపు నిఫ్టీ ఆటో 0.57%, నిఫ్టీ బ్యాంక్ 0.56%, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 0.76% చొప్పున లాభపడ్డాయి.ప్రధాన షేర్లలో భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, హెచ్‌యూఎల్, ఐటీసీ, ఎస్‌బీఐ, టీసీఎస్ నష్టపోగా.. టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ లాభాలతో ముగిశాయి. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.63% లాభపడగా, స్మాల్‌క్యాప్

# జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ క్యూ 2 లాభం పెరుగుతుంది



జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఆర్థిక సంవత్సరం26 సెప్టెంబర్ త్రైమాసికంలో 75.36 కోట్ల రూపాయల లాభం సాధించింది, ఇది గత సంవత్సరం 75.82 కోట్ల రూపాయల నష్టానికి తూలిపోతూ పెద్ద మార్పు. ఈ లాభం ప్రధానంగా 3.11 మిలియన్ టన్నుల సేల్స్ వాల్యూమ్ పెరుగుదల వల్ల సాధించబడింది.

ఆర్థిక ఫలితాల ప్రకారం, ఈ త్రైమాసికంలో ఆదాయం 1,436.43 కోట్ల రూపాయలకు చేరింది, మొత్తం ఖర్చులు 1,348.72 కోట్లుగా నమోదయ్యాయి. మొదటి అర్ధవార్షికంలో (హెచ్ 1 / ఆర్థిక సంవత్సరం 26) మొత్తం సంపూర్ణ ఆదాయం 3,041.93 కోట్లుగా నమోదైంది.నికర రుణం సీటు తగ్గిందిబీ జూన్ 30, 2025న 4,566 కోట్లలోనుంచి సెప్టెంబర్ 30, 2025న 3,231 కోట్లకు తగ్గింది, ఐపిఓ ద్వారా లభించిన వనరుల కారణంగా. కంపెనీ ఈ కాలంలో మె-ంత్తం 964 కోట్ల రూపాయల పెట్టుబడి చేసినట్టు తెలిపింది.బోర్డు జెఎస్‌డబ్ల్యు గ్రీన్ ఎనర్జీ పదిహేను లిమిటెడ్ నుండి సౌర విద్యుత్తును కొనుగోలు చేసేందుకు పవర్ పర్చేజ్ ఒప్పందానికి ఆమోదం ఇచ్చింది. దీని కోసం కంపెనీ 26% ఈక్విటీ వాటాను 21.78 కోట్ల రూపాయలకు సభ్యత్వాన్ని పొందండి చేయనుంది. జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 21.60 ఎంటిపిఎ నుండి 41.85 ఎంటిపిఎ వరకు పెంచేందుకు లక్ష్యం పెట్టుకుంది.

# మైషెలిన్ గైడ్ కొత్తగా న్యూజిలాండ్‌లో ప్రవేశించింది




మైషెలిన్ గైడ్ ఇప్పుడు ఓషియానియా ప్రాంతంలో మొదటిసారి న్యూజిలాండ్‌లో ప్రవేశించింది. అక్కొక రాష్ట్రాలైన ఆక్లాండ్, వెల్లింగ్టన్, క్రైస్టుర్చ్, క్వీన్‌స్టాన్‌లో రెస్టారెంట్ పరిశీలనలు మొదలయ్యాయి. 2026 మధ్యలో ఆ ప్రారంభ ఎంపికలను ప్రకటిస్తారు.న్యూజిలాండ్ వంటకాలు మౌలిక మావారస్యం, పసిఫిక్ ప్రభావాలు, స్థానిక ఉత్పత్తుల వినూత్న వాడకంతో ప్రత్యేకతను పొందాయి. అక్కొక నగరాలు వేర్వేరు సాంస్కృతిక, రుచిపరమైన వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఆక్లాండ్‌లో అంతర్జాతీయ వంటకాలు, వెల్లింగ్టన్‌లో కాఫీ సంస్కృతి, క్రైస్టుర్చిలో తూర్పు మరియు పసిఫిక్ రుచులు, క్వీన్‌స్టాన్‌లో ప్రాకృతతిక వనరులను ఉపయోగించిన సృజనాత్మక వంటకాలు కనిపిస్తాయి.

మైషెలిన్ గైడ్ తన ప్రమాణాల ప్రకారం రెస్టరెంట్లను ఎంపిక చేస్తుంది. ప్రధాన క్రిటెరియాలు పదార్థ నాణ్యత, వంట నైపుణ్యం, రుచుల సమ్మేళనం, వంటక స్వభావం, స్థిరత్వం. పరిశీలనలు రహస్యంగా, స్వతంత్రంగా, కచ్చితంగా జరుగుతాయి.మైషెలిన్ స్టార్‌లు, బిబ్ గౌర్మాండ్ వంటి గుర్తింపులు రుచికరమైన వంటకాలను ప్రోత్సహిస్తాయి. ఇది న్యూజిలాండ్‌లో వంటక కళను ప్రపంచమందిరపరుస్తుంది, స్థానిక ప్రతిభను మెరుగుపరుస్తుంది, మరియు పర్యాటకులను ఆకర్షిస్తుంది.

న్యూజిలాండ్‌లో వంటకాలు ప్రకృతి సమృద్ధి, సీజనల్ పదార్థాలపై ఆధారపడి ఉంటాయి. తక్కువ దూరపు సముద్ర ఉత్పత్తులు, ఎగిరిన మాంసం, సేంద్రియ పండ్లు వంటకాల్లో ప్రధానంగా వాడబడతాయి. స్థానిక పదార్థాలను సృజనాత్మకంగా ఉపయోగించి ఆధునిక వంటకాలు రూపుదిద్దుకుంటాయి.ఆక్లాండ్‌లో నగర వాతావరణం, సముద్ర వనరులు, బహుసాంస్కృతిక వంటకాలు, అద్భుతమైన వైన్‌లతో కలసి గ్లోబల్ స్థాయి రుచిని అందిస్తాయి. వెల్లింగ్టన్‌లో సుస్థిర ఉత్పత్తులు, ఫారమ్–టు–టేబుల్ ఆచరణ, మరియు ప్రత్యేకమైన కాఫీ కల్చర్ వంటకాలను ప్రత్యేకతను ఇస్తాయి.

దక్షిణ ద్వీపంలో క్రైస్టుర్చి, ఫ్రెష్ కెన్టర్బరీ పండ్లు, బాంక్స్ పెనిన్సుల సముద్ర ఉత్పత్తులు వంటకాలకు ప్రేరణగా ఉంటాయి. స్థానిక పదార్థాలను పసిఫిక్ రుచులతో మిళితం చేయడం వలన ప్రత్యేక వంటక సంస్కృతి ఎదుగుతుంది.క్వీన్‌స్టాన్‌లో సేంద్రియ, సీజనల్ పదార్థాల వినియోగం, వనరుల పరిరక్షణతో కూడిన వంటకాలు ఉంటాయి. సెంట్రల్ ఓటాగో వైన్ ప్రాంతం, అడివి మాంసం, స్థానిక పంటలు వంటకాలను సమృద్ధిగా చేస్తాయి. ఇక్కడి వంటకాలు పర్యాటకులకు అసాధారణ అనుభవాన్ని ఇస్తాయి.న్యూజిలాండ్‌లో "మానాకిటంగా" భావన ద్వారా విందు, వంటక అనుభవం మానవ సంబంధాలు, భూమి మరియు సాంస్కృతిక విలువలతో అనుసంధానమవుతుంది. ప్రతి విందులో స్థానిక ఆత్మ మరియు సృజనాత్మకత ప్రతిబింబిస్తుంది.మైషెలిన్ గైడ్ ద్వారా న్యూజిలాండ్ ప్రపంచ వంటక నక్షత్రంలో చేరింది. స్థానిక శెఫ్‌లు, విత్తకదారులు, హాస్పిటాలిటీ రంగం కృషిని ప్రోత్సహిస్తుంది. పర్యాటకులు వంటకాల ద్వారా స్థానిక సాంస్కృతిక అనుభవాలను ఆస్వాదించగలుగుతారు.మైషెలిన్ గైడ్ మునుపటి 125 సంవత్సరాల ధోరణిని కొనసాగిస్తూ, కేవలం వంటక నాణ్యతపై దృష్టి పెట్టి, ప్రత్యేకతను గుర్తిస్తుంది. ఈ గుర్తింపుతో న్యూజిలాండ్ అంతర్జాతీయ వంటక సంస్కృతిలో స్థానం పొందుతుంది.తయారైన రహస్య పరిశీలనలు, స్థిరమైన ప్రమాణాలు, మరియు స్వతంత్ర మూల్యాంకనం ద్వారా మాత్రమే మైషెలిన్ గుర్తింపు పొందుతుంది. ఇది నిజమైన ప్రతిభను మాత్రమే వెలుగులోకి తీస్తుంది.

# భారతదేశ ప్రధాన నివాస మార్కెట్ల స్థిరస్థితి కొనసాగుతోంది

భారతదేశం ప్రధాన నివాస మార్కెట్లలో 2025 మూడవ త్రైమాసికంలో అమ్మకాలు మరియు కొత్త సరఫరా స్థిరంగా ఉన్నాయి. ప్రధానంగా ఆక్లాండ్, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, కోల్‌కతా, ముంబై, పునే మరియు ఢిల్లీ ఎన్‌సిఆర్ మార్కెట్లు పరిశీలించబడ్డాయి. భూభాగ ధరలు, నిర్మాణ ఖర్చులు మరియు ద్రవ్యోల్బణం కారణంగా సౌకర్యవంతమైన హౌసింగ్ ప్రాజెక్టులపై అభివృద్ధిదారుల ఉత్సాహం తగ్గింది.కొత్త లాంచ్ చేసిన హౌసింగ్ యూనిట్లు 94,419 గా ఉండగా, గత సంవత్సరం 91,863 యూనిట్లతో పోలిస్తే చిన్న పెరుగుదల కనిపించింది. బెంగుళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్ వంటి నగరాల్లో త్రైమాసికంగా 20% పైగా పెరుగుదల చోటు చేసుకుంది. కొలకతా మరియు చెన్నైలో సంవత్సరాంతరంగా గణనీయమైన వృద్ధి కనిపించింది, ఇది కొత్త మరియు అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలలో అభివృద్ధిదారుల చురుకుదనం సూచిస్తుంది.

అమ్మకాలు 100,000 యూనిట్ల కంటే తక్కువగా ఉండగా, అధిక ధరల గృహాలు (45 లక్షల పైగా) మొత్తం అమ్మకాలలో 84% వాటా కలిగి ఉన్నాయి. బెంగుళూరు, కోల్‌కతా, చెన్నైలో ఉద్యోగ మార్కెట్లు, వృత్తిపరమైన ప్రవాహాలు గృహ అమ్మకాలను ప్రోత్సహించాయి. యథాతథంగా భవన వ్యయం తగ్గించడానికి, పాలసీ ప్రోత్సాహకాలు, సులభతర అనుమతులు మరియు వినూత్న ఆర్థిక వ్యవస్థలు అవసరం.భవన మార్కెట్ల పరిస్థితిని సమతుల్యంగా నిలిపేందుకు, సర్కార్ నిర్దిష్ట విధానాలను అమలు చేయడం అవసరం. అభివృద్ధిదారులు మరియు కొనుగోలు దారులకు ఆర్థిక ప్రోత్సాహకాలు, రుణ సౌకర్యాలు, అనుమతుల సరళీకరణ వంటి చర్యలు మార్కెట్ ఉత్సాహాన్ని పెంచగలవు. ఇది ప్రధానంగా సౌకర్యవంతమైన గృహ విభాగానికి మద్దతు ఇచ్చే మార్గంగా పనిచేస్తుంది.ప్రధాన నగరాల్లో భవన సరఫరా మరియు అమ్మకాలు కొంత స్థిరంగా ఉన్నప్పటికీ, పెరుగుతున్న భూభాగ ధరలు మరియు నిర్మాణ ఖర్చులు సౌకర్యవంతమైన హౌసింగ్ ప్రాజెక్టులపై ప్రభావం చూపుతున్నాయి.

దీని ఫలితంగా, మధ్యతరహా మరియు ప్రీమియం విభాగాలు ఇంకా దృఢమైన డిమాండ్ కొనసాగించగా, తక్కువ ధరల గృహ విభాగంలో కొత్త లాంచ్‌లు పరిమితంగా ఉండటం కనిపిస్తుంది.

# కియా ఇండియా ఫ్లాంట్ ఓటీఏ స్మార్ట్ వాహనాలు



కియా ఇండియా కనెక్ట్ మరియు ఇంటెలిజెంట్ మొబిలిటీ లక్ష్యంతో, ఇండస్ట్రీలో తొలి ఫ్లాంట్ రిమోట్ ఓటీఏ సౌకర్యాన్ని పరిచయం చేసింది. కనెక్ట్ చేయబడిన కార్ నావిగేషన్ కాక్‌పిట్ (సిసిఎన్‌సి) కలిగిన వాహనాల్లో ఈ ఫీచర్ ద్వారా ప్రతి కారు ఫ్లాంట్ నుండి బయలుదేరే ముందు తక్షణం సాఫ్ట్వేర్ అప్‌డేట్ పొందుతుంది, తద్వారా వినియోగదారులు కొత్త వాహనం తీసుకున్నప్పటి నుండి సమగ్ర మరియు అప్‌డేటెడ్ డ్రైవింగ్ అనుభవాన్ని పొందుతారు.

ఈ సౌకర్యం ద్వారా వినియోగదారులు డీలర్‌షిప్ వెళ్ళకుండా, నూతన కనెక్ట్ ఫీచర్స్ మరియు సేవలను వెంటనే ఉపయోగించగలరు. ఫ్లాంట్ ఓటీఏ వాహనాల సౌకర్యాన్ని పెంచి వినియోగదారుల అనుభవాన్ని సులభతరం చేస్తుంది.

కనెక్ట్ చేయబడిన కార్ సిస్టమ్ 2.0 (సిసిఎస్ 2.0) ప్రమాణాలతో కంట్రోలర్ ఓటీఏ ఫంక్షనాలిటీని ఉపయోగిస్తూ, కియా ఇండియా భవిష్యత్తులో అన్ని కనెక్ట్ మోడల్స్‌లో ఈ ఫీచర్ ప్రవేశపెట్టనుంది. ఇది ప్రొడక్షన్ మరియు డెలివరీ మధ్య గ్యాప్ తగ్గించి, సకాలంలో సాఫ్ట్వేర్ మరియు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందిస్తుంది, వినియోగదారుల సంతృప్తి మరియు మాలికీ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తుంది.

కియా ఇండియా ఫ్లాంట్ ఓటీఏ ద్వారా వాహనాల ప్రతి యూనిట్‌కి రిమోట్ సాఫ్ట్వేర్ అప్‌డేట్ లభించడం వల్ల, వినియోగదారులు కొత్త ఫీచర్లు, ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, నావిగేషన్ మరియు ఇతర కనెక్ట్ సేవలను వెంటనే పొందగలరు. ఇది వాహనం ప్రామాణికత, పనితీరు మరియు సేఫ్టీ ఫీచర్లను తక్షణమే మెరుగుపరుస్తుంది. వినియోగదారుల కోసం ఈ సౌకర్యం భవిష్యత్తులో కనెక్ట్ చేయబడిన మొబిలిటీ అనుభవాన్ని మరింత సులభతరం చేస్తుంది.

# హెక్సావేర్ సైబర్‌సాల్వ్ కొనుగోలు సైబర్ సెక్యూరిటీ విస్తారం

హెక్సావేర్ టెక్నాలజీస్ సైబర్‌సాల్వ్‌ను స్వీకరించడం ద్వారా కృత్రిమ బుద్ధి ఆధారిత సైబర్‌సెక్యూరిటీ సామర్థ్యాలను విస్తరించింది. సైబర్‌సాల్వ్ ఐడెంటిటీ మరియు యాక్సెస్ మేనేజ్మెంట్ లో నిపుణత కలిగి ఉండి, 230 పైగా నిపుణులు, 650 పైగా అమలు ప్రాజెక్టులు, 20 పైగా సాంకేతిక భాగస్వామ్యాలను అందించింది. ఈ విలీనంతో, సంస్థలు ఐడెంటిటీ వ్యవస్థలను ఆధునీకరించగలవు, నియంత్రణలను ఆటోమేషన్ చేయగలవు, మరియు సంక్లిష్ట సాంకేతిక వాతావరణంలో సురక్షితంగా కార్యకలాపాలను నిర్వహించగలవు.ఈ విలీనంతో హెక్సావేర్ 24/7 సైబర్ రిసిలియెన్స్, జిఆర్‌సి, క్లౌడ్ సెక్యూరిటీ, డెవ్‌సెక్ ఆప్స్ వంటి సేవలను అందిస్తుంది. . వినియోగదారులు సులభంగా మార్పులను స్వీకరించగలరు, త్వరిత ఆన్‌బోర్డింగ్, సాఫీదైన మైగ్రేషన్‌లు, నిరంతర అనుగుణ్యత మరియు సురక్షిత పనిదినాల అనుభవాన్ని పొందగలరు, తద్వారా ఆర్థిక మరియు వ్యాపార వృద్ధి వేగవంతం అవుతుంది.

# బ్రిటానియా బోర్బన్‌ఐటీ ఛాలెంజ్ 2.0

## ఏఐతో రుచుల కొత్త అనుభవం




బ్రిటానియా మరియు డబ్ల్యుపిపి మీడియా కలిసి బోర్బన్‌ఐటీ ఛాలెంజ్ .0ను మరింత కొత్త రూపంలో ప్రారంభించాయి. ఈ సీజన్‌లో గూగుల్ జెమిని మరియు ఎలెవన్ లాబ్స్ ఆధారంగా రూపొందించిన ఏఐ ఆధారిత వాయిస్–ఇంటరాక్టివ్ వేదిక ద్వారా వినియోగదారులు వంటకాలను తమ స్వరంతో సృష్టించవచ్చు. బోర్బన్ ప్యాక్‌పై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేస్తే, వినియోగదారులు హిందీ, తెలుగు, తమిళం, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ, కన్నడ భాషలలో వంట ఆలోచనలను పంచుకొని, వెంటనే పదార్థాలు, దశలవారీ మార్గదర్శకతతో కూడిన వంటక సూచనలను పొందవచ్చు. ఈ సీజన్‌లో చీఫ్ టేస్టింగ్ ఆఫీసర్ చెఫ్ పూజా ధింగ్రా తన డిజిటల్ ఏఐ అవతారంలో తిరిగి వచ్చారు, ఆమె స్వరంతో వినియోగదారులకు వంట దశలను చెప్పి, సంభాషణాత్మకంగా మార్గదర్శనం చేస్తుంది. పాల్గొనే ప్రతి ఒక్కరికి పూజా ధింగ్రా సంతకం చేసిన వ్యక్తిగత రెసిపీ సర్టిఫికేట్ లభిస్తుంది. చివరలో, విజేతలకు పూజా స్వయంగా బహుమతులను ప్రకటిస్తారు. బ్రిటానియా మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ్ గుప్తా మాట్లాడుతూ, "మొదటి సీజన్‌లో దేశం నలుమూలల నుండి 28,000కి పైగా వంటకాలు అందాయి. ఈసారి మేము వాయిస్ మరియు ప్రాంతీయ భాషలతో అనుభవాన్ని మరింత సులభతరం చేస్తున్నాం," అన్నారు. చెఫ్ పూజా ధింగ్రా మాట్లాడుతూ, "ఇప్పుడు నా ఏఐ అవతారంతో మాట్లాడి, మీ ఆలోచనలను పంచుకుని, ఏ వంటకానికైనా బోర్బన్ ట్విస్ట్ ఇవ్వవచ్చు ం సరదాగా, సహజంగా!" అని తెలిపారు. బోర్బన్‌ఐటీ ఛాలెంజ్ 2.0లో ప్రతి బిస్కెట్ ప్యాక్ సృజనాత్మకతకు ద్వారం అవుతుండగా, పాల్గొనేవారికి ఐఫోన్ లేదా స్విట్జర్లాండ్ ట్రిప్ గెలుచుకునే అవకాశం కూడా ఉంది. మరింత సమాచారం కోసం bourbonit.in సందర్శించండి.

బంధన్ మ్యూచువల్ ఫండ్

# ఆరోగ్య రంగంలో కొత్త పెట్టుబడి అవకాశం

బంధన్ మ్యూచువల్ ఫండ్ బంధన్ హెల్త్‌కేర్ ఫండ్ పేరుతో ఓపెన్–ఎండెడ్ ఈక్విటీ పథకాన్ని ప్రారంభించింది. ఈ ఫండ్ ఆ స ం వ ( త ం ల ం , డయాగ్నోస్టిక్స్, ఔషధాలు, బయోటెక్నాలజీ, హెల్త్‌టెక్, వెల్‌నెస్ వంటి భారతదేశంలోని వేగంగా ఎదుగుతున్న ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులు పెడుతుంది. న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) నవంబర్ 10 నుంచి 24, 2025 వరకు అందుబాటులో ఉంటుంది. బంధన్ %ూవీజ% సీఈఓ విశాల్ కపూర్ మాట్లాడుతూ, "హెల్త్‌కేర్ కేవలం అవసరమే కాదు, ఇది దీర్ఘకాల వృద్ధికి ప్రధాన అంశం. భారతదేశంలో ఆదాయం, బీమా కవరేజ్ పెరుగుతుండటంతో ఆరోగ్య వ్యయం కూడా వేగంగా పెరుగుతోంది. ఈ ఫండ్ ద్వారా పెట్టుబడిదారులు ఆరోగ్య రంగంలోని ఈ నిర్మాణాత్మక మార్పులో భాగమయ్యే అవకాశాన్ని పొందుతారు," అన్నారు. ఫండ్ మేనేజర్ విరాజ్ కుల్కర్ణి ప్రకారం, ఈ ఫండ్ నాలుగు ప్రధాన విభాగాలపై దృష్టి సారిస్తుంది ం ఆసుపత్రులు & డయాగ్నోస్టిక్స్, ఎగుమతి సిడిఎంఓ & ఎపిఐ, ఎగుమతి జనరిక్స్, మరియు దేశీయ బ్రాండెడ్ ఫార్ములేషన్స్. ప్రతి విభాగం 20%–30% వాటాను కలిగి ఉంటుంది. బలమైన వ్యాపార నమూనాలు, ఆర్థిక స్థిరత్వం, మరియు స్థిర లాభదాయకత కలిగిన సంస్థలను ఎంపిక చేయడమే లక్ష్యం. దీర్ఘకాల పెట్టుబడిదారులకు భారత ఆరోగ్య రంగ విస్తరణలో భాగస్వామ్యం కావడానికి ఇది సరైన అవకాశం. మరిన్ని వివరాలకు bandhanmutual.com/nfo/bandhan-healthcare-fund సందర్శించండి.

## ప్రపంచ మధుమేహ దినోత్సవం: ఆరోగ్యానికి బాదం ప్రయోజనాలు



ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే ప్రపంచ మధుమేహ దినోత్సవం ఈసారి "పని ప్రదేశంలో మధుమేహం" అనే అంశంపై అవగాహన కల్పిస్తోంది. నేటి వేగవంతమైన జీవనశైలిలో ప్రాసెస్ చేసిన ఆహారం, చక్కెరలు అధికంగా ఉండటం వల్ల భారతదేశంలో మధుమేహం పెరుగుతోంది. ఐసీఎంఆర్ నివేదిక ప్రకారం 101 మిలియన్ మంది మధుమేహంతో బాధపడుతుండగా, మరో 136 మిలియన్ మంది ప్రీడయబెటిక్ స్థితిలో ఉన్నారు. ఈ పరిస్థితిలో సమతుల ఆహారం ఎంతో కీలకం. బాదం పప్పులు ప్రోటీన్, అన్‌సాచ్యురేటెడ్ కొవ్వులు, ఆహార రేశాయంతో సమృద్ధిగా ఉండి రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడతాయి. డాక్టర్ అనూప్ మిశ్రా నేతృత్వంలోని అధ్యయనంలో భోజనం ముందు బాదం తినడం రక్త చక్కెర నియంత్రణను మెరుగుపరుస్తుందని తేలింది. పోషక నిపుణులు షీలా కృష్ణస్వామి, రితికా సమద్దార్ లు కూడా బాదం రోజువారీ ఆహారంలో భాగం చేయడం ద్వారా మధుమేహం నియంత్రణ సాధ్యమని సూచిస్తున్నారు. ఆయుర్వేద నిపుణురాలు మధుమిత కృష్ణన్ ప్రకారం బాదం జీర్ణక్రియను ప్రోత్సహించి దోషాలను సమతుల్యం చేస్తుంది. నటీమణి సోహా అలీ ఖాన్ బాదం తినడం శక్తిని, సమతుల్యాన్ని ఇస్తుందని చెబుతున్నారు. రోజూ కొద్ది బాదం తినడం శరీర ఆరోగ్యాన్ని కాపాడడమే కాక మధుమేహ నియంత్రణకు సహజ మార్గమని నిపుణుల అభిప్రాయం.

# స్ట్రింగ్ మెటావర్స్ కంపెనీ రికార్డ్ వృద్ధి ఫలితాలు

స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ (బిఎస్ఇ: మెటా) 2025 సెప్టెంబర్ 30న ముగిసిన రెండవ త్రైమాసికంలో అత్యధిక ఆర్థిక వృద్ధిని సాధించింది. రివెన్యూ, ఇబిఐటిడిఎ, నికర లాభం మరియు క్యాష్ ఇబిఐటిల్లో గణనీయ–ంమైన వృద్ధి నమోదు అయింది. వినియోగదారుల సంఖ్య 4 మిలియన్ల నుండి 4.7 మిలియన్లకు పెరిగింది, ఐడిల్‌మైన్ 3.0, స్ట్రింగ్ డ్రైవ్, స్ట్రింగ్ టెట్రిస్ మరియు రాబిట్ 9ఎక్స్ వంటి గేమింగ్ ప్లాట్ఫారమ్‌లు విజయవంతంగా ప్రారంభించబడ్డాయి. $ఐడిఎల్ఇ టోకెన్ ఇంటిగ్రేషన్, 1 మిలియన్ం ఆన్–చైన్ లావాదేవీలు, $50మిలియన్లుం ట్రేడింగ్ వాల్యూమ్ మరియు డెరిబిట్, బైనాన్స్ వేదికలపై $920 మిలియన్లుం ట్రాన్సాక్షన్ వాల్యూమ్ సాధించింది. సొలానా వాలిడేషన్ నోడ్స్, హెచ్ఎఫ్టి సర్వర్లు మరియు హెచ్‌పిసి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ల ద్వారా రియల్–టైమ్ ట్రేడింగ్, తక్కువ ఆలస్యపు ఎక్సిక్యూషన్ సాధ్యమైంది. కంపెనీ ఆర్థిక, నిర్మాణాత్మక వృద్ధి సాధిస్తూ, డిజిటల్ ఆస్తులు మరియు ఆర్థిక మౌలిక సదుపాయాలను మిళితం చేస్తూ ఇంటర్నెట్ ఫైనాన్షియల్ సిస్టమ్ ఆపరేటింగ్ సిస్టమ్‌గా మారుతోంది.

# భారతీయ ఆర్థిక వృద్ధికి ఐసిఐసిఐ యూనిట్ ఫండ్



ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త యులిప్ ఫండ్, బిఎస్ఇ 500 ఎన్హాన్స్ విల్యూ 50 ఇండెక్స్ ఫండ్ ప్రారంభించింది, ఇది 50 శక్తివంతమైన కానీ తాత్కాలికంగా తక్కువ ధర ఉన్న కంపెనీలపై పెట్టుబడి పెట్టే అవకాశాన్ని అందిస్తుంది. ఈ ఫండ్ క్రమబద్ధమైన, నియమావళి ఆధారిత విధానంలో నిర్వహించబడుతుంది మరియు త్రైమాసికంగా తిరిగి సమీక్షించబడుతుంది, తద్వారా పెద్ద, మధ్య మరియు చిన్న–పన్ను కంపెనీలలో విలువ అవకాశాలతో సరిపోతుంది. ఫండ్ ద్వారా వినియోగదారులు తక్కువ శ్రమతో విభిన్న పోర్ట్‌ఫోలియోకు అప్రోచ్చి, దీర్ఘకాలికంగా పెట్టుబడి విలువ పెరుగుదల నుంచి లాభం పొందవచ్చు. గత 2006 నుండి 2024 వరకు 19 సంవత్సరాల్లో 12 సంవత్సరాల్లో ఫండ్ తల్లిదండ్రుల సూచిక కన్నా సుస్థిరంగా ప్రదర్శించిందని చారిత్రకంగా తెలుస్తుంది. ఈ ఫండ్ యులిప్ల ద్వారా వ్యవస్థాగత సేవింగ్స్ మరియు దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడానికి సహాయపడుతుంది, తద్వారా విరామం లేకుండా సంపత్తి సృష్టి సాధ్యమవుతుంది. దీన్ని ఐసిఐసిఐ ప్రూ సిగ్నేచర్ అష్యూర్, ఐసిఐసిఐ ప్రూ స్మార్ట్‌కిడ్ అష్యూర్, ఐసిఐసిఐ ప్రూ స్మార్ట్ ఇన్సూరెన్స్ ప్లాన్ ప్లస్ వంటి ప్రముఖ యులిప్ ఉత్పత్తులతో పొందవచ్చు.ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ బిఎస్ఈ 500 ఎన్‌హాన్స్‌డ్ వాల్యూ 50 ఇండెక్స్ ఫండ్ మా కస్టమర్‌లను క్రమపద్ధతిలో ఆదా చేయడానికి వీలు కల్పిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. సంపద సృష్టి అనేది దీర్ఘకాలిక ప్రక్రియ మరియు యులిప్ లు, డిజైన్ ద్వారా దీనికి అనువైనవి ఎందుకంటే అవి కస్టమర్‌లను పెట్టుబడికి సెమీ–ఫోర్స్డ్ క్రమశిక్షణ కలిగి ఉండేలా ప్రోత్సహిస్తాయి. ఈ ఇండెక్స్ ఫండ్ మా కస్టమర్‌లు పదవీ విరమణ ప్రణాళిక నుండి పిల్లల విద్య వరకు వారి దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించడానికి వీలు కల్పిస్తుంది. ముఖ్యంగా, యులిప్ అందించే జీవిత కవర్‌ఈ ఉత్పత్తులు ఖర్చు మరియు పన్ను సమర్థతతో పాటు, ఏదైనా సంఘటన జరిగినప్పుడు కుటుంబానికి ఆర్థిక భద్రతను నిర్ధారిస్తాయి" అని అన్నారు.



“నివిఫలం విజయం దారిలో భాగం.”

- స్టీవ్ జాబ్స్



“ప్రతిబంధకాలు అవకాశాలు అవుతాయి.”

-ఎలాన్ మస్క్



“జీవితం అంటే నిన్ను నువ్వు చూసుకోవటం కాదు, నిన్ను నువ్వు రూపు దిద్దుకోవటం.”

- సుందర్ పిచాయ్

# బిహార్‌కు తుపాకుల రాజ్యం వద్దు

- పిల్లల మెదళ్లలో విషం నింపుతున్నారు
- విద్యార్థులకు ల్యాప్‌టాప్స్, ఫుట్‌బాల్‌లు, హాకీ స్టిక్‌లను మేం అందిస్తున్నాం
- వారు మాత్రం తుపాకులు అందిచి హింసను ప్రేరేపిస్తున్నారు
- లాలూ తరహ అవినీతి చేయలేవ్వరూ.. - ఆర్జేడీపై ప్రధాని మోదీ

**బిహార్‌లోని సీతామర్హిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోదీ**



**పట్నా:** బిహార్‌కు అవినీతి, తుపాకుల ప్రభుత్వం అక్కర్లేదంటూ మహాగర్‌బంధన్‌పై ప్రధాని నరేంద్రమోదీ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు అలాంటి ప్రభుత్వాన్ని కోరుకోవడం లేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకులకు నిద్రలేని రాత్రులు ఇస్తున్నారని అన్నారు. ఈ మేరకు సీతామర్హిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ, వేదికపై పలు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఓ వీడియోలో బాలుడు మాట్లాడిన విషయంపై పరోక్షంగా స్పందించారు.

**మెదళ్లలో విషం నింపుతున్నారు!**

తాము విద్యార్థులకు ల్యాప్‌టాప్స్, ఫుట్‌బాల్‌లు, హాకీ స్టిక్‌లను అందిస్తున్నామని మోదీ తెలిపారు. కానీ ప్రజలకు రివాల్వర్లు ఇవ్వడం గురించి ఆర్జేడీ మాట్లాడుతుందని దుయ్యబట్టారు. పిల్లలను గ్యాంగ్‌స్టర్లుగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. వారి మెదళ్లలో విషం నింపుతున్నారని విమర్శించారు. యువతను రౌడీలు, దోపిడీదారులుగా మార్చాలని ఆర్జేడీ కోరుకుంటుందని ఆరోపించారు. కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో కేంద్రం రూపాయి ఇస్తే ప్రజలకు 15 పైసలే అందేవని మండిపడ్డారు. దోపిడీకి కారణమెవరో అందరికీ తెలుసని దుయ్యబట్టారు.

“బిహార్‌లో పిస్టల్‌తో వచ్చి హ్యాండ్సప్ అని చెప్పడం. ఫ్యాషన్‌గా ఉండేది కదా. ఇప్పుడు బిహార్‌లో అలాంటివారికి స్థానం లేదు. బిహార్‌లో స్టార్టప్‌ల గురించి కలలు కనేవారు కావాలి. హ్యాండ్సప్ చెప్పేవాళ్లు వద్దు. మేం పిల్లల చేతికి పుస్తకాలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు ఇస్తున్నాం. మనపిల్లలు ఆటల్లో ఎదగాలని వారికి క్రికెట్ బ్యాట్లు ఇస్తున్నాం. హాకీస్టిక్, ఫుట్‌బాల్, వాలీబాల్ అందిస్తున్నాం. కానీ ఆర్జేడీ మాత్రం బిహార్ యువతకు రివాల్వర్లు, డబుల్ బ్యారెల్ గన్లు ఇవ్వడం గురించి మాట్లాడుతోంది. ఆ వ్యక్తులు తమ పిల్లలను మాత్రం మంత్రిని చేయాలనుకుంటున్నారు. తమ పిల్లలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రులను చేయాలని వారు కలలు కంటున్నారు. మీ పిల్లలను మాత్రం దోపిడీదారులుగా, గ్యాంగ్‌స్టర్లుగా చేయాలనుకుంటున్నారు” అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**‘వారిని మనం గెలిపిస్తామా?’**

“అలా రాష్ట్రంలోని పిల్లల కోసం ఆర్జేడీ ఏం చేయాలనుకుంటుందో వారి ఎన్నికల ప్రచారంలో స్పష్టంగా కన్పిస్తోంది. జంగిల్‌రాజ్‌ల పాటలు, నినాదాలు వినండి. కచ్చితంగా మీరు షాక్ అవుతారు. వారి వేదికలపై అమాయక పిల్లలతో దోపిడీదారులుగా, గ్యాంగ్‌స్టర్లుగా మారాలనుకుంటున్నామని చెప్పాలంటూ బలవంతం చేస్తున్నారు. అందుకే బిహార్‌లో పిల్లలు డాక్టర్లు అవ్వాలా? దోపిడీదారులు కావాలా? మన పిల్లలను చెడ్డవారిగా మారాలని కోరుకునే వారిని మనం ఎప్పుడైనా గెలిపిస్తామా” అంటూ ప్రజలకు ప్రధాని మోదీ ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగారు. దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు.

**మునిగిపోయేందుకు రాహుల్ రెడీ**

కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్‌ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారని కాంగ్రెస్ వెల్లడించింది.

**ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం: ప్రియాంక**

రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టొచ్చని భాజపా భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ విమర్శించారు. కతిహార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు . “ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని తన ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకే అప్పగిస్తున్నారు. ఆయన కట్టా (నాటు తుపాకీ) వంటి పదాలను ఉపయోగించి, ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు” అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించే దిశగా రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు

**ఎన్నికల్లో శిక్షించాలని ప్రజలకు మోదీ పిలుపు**

ఆర్జేడీ, కాంగ్రెస్‌లకు ఇండస్ట్రీలో ఏ,బీ,సీ,డీలు కూడా తెలియవని మోదీ ఎద్దేవా చేశారు. పరిశ్రమలు ఎలా మూసేయాలో మాత్రమే వారికి తెలుసని విమర్శించారు. జంగిల్ రాజా 15 ఏళ్ల పాలనలో బిహార్‌లో ఓ పెద్ద ఆస్పత్రి గానీ, వైద్య కళాశాల కానీ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. సీఎం నీతీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి వచ్చాకే బిహార్ ప్రజలకు కోల్పోయిన నమ్మకం తిరిగి వచ్చిందని తెలిపారు. పెట్టుబడిదారులు రాష్ట్రానికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలను నిందించిన వారిని ఎన్నికల్లో శిక్షించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మొదట విడత పోలింగ్‌లో ప్రజలు ఎన్డీఏ వైపు ఉన్నారని తెలిపారు.

# గౌరవాన్ని కాపాడుకోని మోడీజీ

**- గాంధీ చేసిన పోరాటమే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోంది**

**బిహార్‌లో ప్రియాంక గాంధీ పర్యటన- మోదీ, బీజేపీపై వ్యాఖ్యలు**



**పట్నా** : కట్టా (నాటు తుపాకీ) వంటి పదాలను ఉపయోగించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన గౌరవాన్ని కాపాడుకోవడం లేదని కాంగ్రెస్ నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారంటూ దుయ్యబట్టారు. ఓవైపు ప్రధానమంత్రి అహింసకు నిలయమైన ‘వందేమాతరం’ను కీర్తిస్తూనే, మరోవైపు నాటు తుపాకీల గురించి మాట్లాడుతున్నారని ఆమె అన్నారు.

బిహార్‌లోని కతిహార్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన ప్రియాంక, ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే ఇప్పుడు కాంగ్రెస్, మహాగర్‌బంధన్ చేస్తున్నాయని తెలిపారు. కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాదని, ఓటు హక్కుతో సహా పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడే పోరాటంగా వర్ణించారు. ప్రస్తుతం అది ముప్పులో ఉందని ఆమె పేర్కొన్నారు.

“కాంగ్రెస్ పార్టీ, మహాగర్‌బంధన్ నేడు పోరాడుతున్న యుద్ధం అప్పట్లో మహాత్మా గాంధీ పోరాడిన యుద్ధం లాంటిదే. నేటికీ, మేము మీ హక్కుల కోసం, సత్యం కోసం, ఒక సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. అది నరేంద్ర మోదీ సామ్రాజ్యం. నేడు, ఆయన ప్రజలను అణచివేయడం ద్వారా ఈ దేశాన్ని అదే విధంగా నడుపుతున్నారు. ఆయన పార్టీ వదంతులను, గాలివార్తలను వ్యాప్తి చేస్తోంది” అని ఆమె అన్నారు.

రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య ప్రక్రియను బలహీనపరిచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. “నేడు, మహాత్మా గాంధీ పోరాడిన హక్కులు ప్రమాదంలో ఉన్నాయి. అత్యంత ముఖ్యమైన హక్కుల్లో ఒకటి ఓటు హక్కు. నేడు, రాజ్యాంగాన్ని బలహీనపరిచేందుకు బీజేపీ తమ శాయశక్తులా ప్రయత్నించింది. వారు ఓట్ల దొంగతనం చేయడం ప్రారంభించారు” అని ఆమె జోడించారు.

ఎన్డీఏ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైందని, ప్రభుత్వ రంగ సంస్థలను ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకు అప్పగిస్తోందని ఆమె విమర్శించారు. మహిళలకు రూ.10,000 లంచం ఇచ్చి ఓట్లు రాబట్టుకోవాలని బీజేపీ భావిస్తోందని ఆరోపించారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం.

మరోవైపు, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగగా, దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు.

కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

## భారత వృద్ధి బాగున్నప్పటికీ..

# పెరగని దేశీయ స్టాక్ మార్కెట్

సెన్సెక్స్, నిఫ్టీ 50 కొత్త గరిష్ఠాలకు చేరడంలో ఎందుకు తడబడుతున్నాయి? అన్నది భారత మదుపర్లలో ఇప్పుడున్న అతిపెద్ద ప్రశ్న! దేశీయంగా అంతా బాగానే ఉన్నప్పటికీ సూచీలు ఎందుకు పడుతున్నాయి? దీనికి కారణాలు, స్టాక్ మార్కెట్ ఎదుర్కొంటున్న సవాళ్లపై నిపుణుల అభిప్రాయాలను ఇక్కడ తెలుసుకోండి..భారతదేశ వృద్ధి-ద్రవ్యోల్బణ అంశాలు అనుకూలంగా ఉన్నప్పటికీ, భారతీయ స్టాక్ మార్కెట్ కొత్త శిఖరాలను చేరుకోవడానికి తడబడుతోంది. ఈ విషయం మదుపర్లను ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో, స్థిరమైన %ు%2 ఆదాయాలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై ఉన్న ఆశల మద్దతుతో, సెన్సెక్స్,నిఫ్టీ 50 వరుసగా అక్టోబర్ 23న52 వారాల గరిష్ఠ స్థాయిలైన 85,290, 26,104 ను తాకాయి. రాబోయే కొద్ది రోజుల్లో మార్కెట్లు కొత్త శిఖరాలను అధిరోహిస్తాయని ఇది ఆశలు రేపింది. అయితే, ఆ తర్వాత జరిగింది అంచనాలకు పూర్తి విరుద్ధం! దేశీయ స్టాక్ మార్కెట్‌లో అన్ని సెగ్మెంట్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఫలితంగా, సెన్సెక్స్- నిఫ్టీ 50 వరుసగా రెండవ వారం పాటు నష్టాలను కొనసాగించే దిశగా పయనిస్తు : ు.

**మార్కెట్‌కు ప్రేరేపించే అంశాలు లేవా?**దేశీయ మార్కెట్ అనుకూల-ప్రతికూల అంశాల మధ్య నలిగిపోతోంది! మార్కెట్‌కు ముఖ్యమైన సానుకూలతలు: అంచనాలకు అనుగుణంగా వచ్చిన ఆదాయాలు, తగ్గుతున్న వాల్యుయేషన్లు, తక్కువ ముడి చమురు ధరల కారణంగా భారతదేశానికి ఉన్న ఆరోగ్యకరమైన స్థూల దృక్పథం, మంచి వర్షపాతం. మరోవైపు, ప్రపంచ అనిశ్చితులు, అమెరికా టారిఫ్ ముఖ్యమైన సవాళ్లుగా నిలిచాయి.భారత కంపెనీల క్యూ2 ఫలితాలు స్థిరంగా ఉన్నాయి. వాస్తవానికి, చమురు మార్కెటింగ్ కంపెనీలు, లోహాలు వంటి కొన్ని రంగాలు అంచనాలను మించాయి.

**కోటక్ సెక్యూరిటీస్ ఒక నివేదికలో..** “కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ పరిధిలోని కంపెనీల ఆదాయాల ముద్రణలో లోహాలు, మైనింగ్, ఓఎంసీలు అంచనాలను మించడంతో, మొత్తం ఆదాయాలు మా అంచనాల కంటే మెరుగ్గా ఉన్నాయి,” అని పేర్కొంది.

స్థూల ఆర్థిక పరంగా చూస్తే, ఈ సంవత్సరం ద్రవ్యోల్బణం తక్కువగానే ఉండవచ్చు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలం ఉన్నప్పటికీ జీడీపీ వృద్ధి స్థిరంగా ఉండవచ్చు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ), అక్టోబర్ 1న జరిగిన చివరి పాలసీ సమావేశంలో, ఎఫ్‌వై26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణ అంచనాను గతంలో అంచనా వేసిన 3.1 శాతం నుంచి 2.6 శాతానికి తగ్గిం చింది. మరోవైపు, ఎఫ్‌వై26 జీడీపీ వృద్ధి అంచనాలను అంతకుముందు అంచనా వేసిన 6.5 శాతం నుంచి 6.8 శాతానికి పెంచింది.

**కన్సల్టెన్సీ సంస్థ డెలాయిట్ ప్రకారం..** ఈ ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6.7-6.9 శాతం వృద్ధి చెందే అవకాశం ఉంది. దీనికి ప్రధాన కారణాలు: బలమైన దేశీయ డిమాండ్, నిలకడగా ఉన్న విధాన సంస్కరణలు, ప్రైవేట్ పెట్టుబడుల పునరుద్ధరణ.లార్జ్ క్యాప్ కంపెనీల వాల్యుయేషన్లు కూడా ఇప్పుడు సౌకర్యవంతమైన స్థాయిలకు తగ్గాయి.మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన నందిష్ షా (ఏవీపీ%-% పీసీడీ రీసెర్చ్ అండ్ అడ్వైజరీ) అభిప్రాయం ప్రకారం, నిఫ్టీ 50 ప్రస్తుతం 21.4 రెట్లు ట్రేడ్ అవుతోంది. ఇది దాని దీర్ఘకాల సగటు అయిన 20.8 రెట్ల కంటే కొద్దిగా ఎక్కువ. ఆదాయ వృద్ధి పెరిగినట్లు ఏ చిన్న ఆధారం కనిపించినా, వాల్యుయేషన్లు పెరగడానికి అవకాశం ఉంది.

**పెద్ద ఆటంకాలు..** ఇన్ని ముఖ్యమైన అనుకూలతలు ఉన్నప్పటికీ, మార్కెట్ కొత్త గరిష్ఠాలను తాకడానికి ఎందుకు కష్టపడుతోంది?

గత 12-15 నెలలుగా అధిక వాల్యుయేషన్లు, పెద్ద మొత్తంలో ఆదాయాల తగ్గింపులు, భారతదేశంలో ఏఐ ఆధారిత షేర్లు లేకపోవడం, నిరంతర విదేశీ మూలధన ప్రవాహం కారణంగా గత సంవత్సరంలో భారత స్టాక్ మార్కెట్ ప్రధాన అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల కంటే వెనుకబడి ఉంది.విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐలు) ఈ సంవత్సరం జూలై నుంచి నిరంతరం భారతీయ స్టాక్‌లను అమ్ముతున్నారు. జూలై నుంచి నవంబర్ 6 వరకు వారు నగదు విభాగంలో సుమారు రూ. 1.4 లక్షల కోట్లు విలువైన భారతీయ ఈక్విటీలను అమ్మివేశారని డేటా చూపిస్తుంది. మార్కెట్ లాభాలను నిలుపుకోలేకపోవడానికి ఇదే ప్రధాన కారణం.

ఐసీఐసీఐ సెక్యూరిటీస్‌లో రీసెర్చ్ హెడ్ అయిన పంకజ్ పాండే మాట్లాడుతూ, “మేము స్పష్టంగా సెక్టార్ రొటేషన్‌ను చూస్తున్నాము. ఎఫ్ఐఐ ప్రవాహాలు ఇంకా అడపాదడపాగానే ఉన్నాయి. అందుకే, గతంలో ప్రైవేట్ రంగ బ్యాంకులు, ఆటోలు, ఐటీ రంగాల వల్ల నడిచిన ర్యాలీ ఇప్పుడు ఇతర రంగాలకు మళ్లింది,” అని అన్నారు.అదనంగా, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న అనిశ్చితి మార్కెట్‌పై ఒక పెద్ద భారాన్నికలిగిస్తోంది. దేశీయంగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఈ జాగ్రత్త వైఖరికి దోహదపడ్డాయి.పాండే మాట్లాడుతూ, “బిహార్ ఎన్నికల చుట్టూ కొంత ఆందోళన ఉంది. ఇది అనిశ్చితిని సృష్టించింది. వాణిజ్య ఒప్పందంపై మొదట్లో ఉన్న అంచనాలు ఉన్నప్పటికీ, పురోగతి లేకపోవడం మార్కెట్ ఆందోళనను పెంచింది. ఈ ప్రస్తుత అస్థిరతకు ఈ అంశాల కలయికే కారణం,” అని అన్నారు.

**స్టాక్ మార్కెట్‌కు ముందుంది ఏంటి? :**మార్కెట్‌లో స్థిరమైన అప్‌ట్రెండ్ దేశీయంగా, ప్రపంచవ్యాప్తంగా అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది.ఎఫ్ఐఐలు గణనీయంగా తిరిగి రావాలంటే, భారతదేశం-యూఎస్ వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చాలని, ఇది ప్రస్తుతం అనిశ్చితంగా ఉందని పాండే అభిప్రాయపడ్డారు.

వాణిజ్య ఒప్పందం కాకుండా, స్థూల ఆర్థిక సూచికలు, కార్పొరేట్ ఆదాయాలతో పాటు చాలా దేశీయ పారామితులు అంచనాలకు అనుగుణంగానే ఉన్నాయి. అవి మరింత మెరుగుపడితే, అది మార్కెట్ సెంటిమెంట్‌కు గణనీయమైన బూస్ట్ ఇస్తుంది.

మోతిలాల్ ఓస్వాల్‌కు చెందిన షా ప్రకారం, భారత మార్కెట్లు గత సంవత్సరంతో పోలిస్తే ఆరోగ్యకరమైన స్థితిలో ఉన్నాయి. భవిష్యత్తులో భారత ఈక్విటీలు తమ సగటుకు చేరుకొని పెరుగుదలను నమోదు చేయడానికి వేదిక సిద్ధంగా ఉందని ఆయన విశ్వసిస్తున్నారు

ఆయన మాట్లాడుతూ, “ప్రభుత్వం తీసుకునే చర్యలు కార్పొరేట్ ఆదాయాల గమనాన్ని మార్చడానికి సహాయపడతాయని, దేశీయ సంస్కరణలు కొనసాగుతాయని మేము విశ్వసిస్తున్నాము. అదే సమయంలో, టారిఫ్ ప్రతిష్టంభన ఏదైనా పరిష్కారం అయితే, అది ఒక ముఖ్యమైన బాహ్య ఉత్ప్రేరకం అవుతుంది,” అని అన్నారు.

## మేం 88 వేలమంది చొరబాటుదారులను తిప్పిపంపాం

**కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్**



పట్నా: అక్రమ వలసదారులను ప్రతిపక్షాలు కాపాడుతున్నాయంటూ భాజపా ఆరోపిస్తోంది. బిహార్ ఎన్నికల వేళ దీన్ని ప్రచారాస్త్రంగా వినియోగిస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీఏ పదేళ్ల పాలనలో 88 వేలమంది చొరబాటుదారులను వెనక్కి పంపినట్లు వెల్లడించారు. కానీ, గత 11 ఏళ్లలో ఎన్డీయే సర్కారు కేవలం 2,400 మందిని మాత్రమే గుర్తించినట్లు విమర్శించారు.“బిహార్ ఎన్నికల్లో చొరబాటుదారుల అంశాన్ని భాజపా పదేపదే లేవనెత్తుతోంది. కానీ, వాస్తవం ఏంటంటే.. యూపీఏ తన పదేళ్ల పాలనలో 88 వేలమంది అక్రమ వలసదారులను తిప్పిపంపింది. కానీ, భాజపా మాత్రం 11 ఏళ్లలో కేవలం 2,400 మంది చొరబాటుదారులను మాత్రమే గుర్తించింది. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు గుర్తించిన సంఖ్యలో ఇది మూడు శాతం కూడా లేదు. అయినప్పటికీ.. భాజపా ఎల్లప్పుడూ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తోంది” అని దిగ్విజయ్ విమర్శించారు. “గతంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా ఎన్నికల సంఘం చూసుకునేది. కానీ, ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కింద పౌరసత్వాన్ని నిరూపించుకునే బాధ్యతను ప్రజలపైకి నెట్టేసింది. ఒకవేళ ఎవరైనా తమ పౌరసత్వాన్ని నిరూపించుకోలేకపోతే దాని పర్యవసానం ఏంటి?” అని ప్రశ్నించారు. 2003లో జనన ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, స్కూల్ సర్టిఫికేట్ల వంటివి సరిపోయాయని, ఇప్పుడు 99 శాతం భారతీయుల వద్ద లేని పత్రాలను డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు.

# డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ :** పారమెంట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు శీతాకాల సమావేశాలను నిర్వహించనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఈ మేరకు ఆయన శనివారం సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’లో పోస్ట్ పెట్టారు. ‘రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ శీతాకాల సమావేశాలను 2025 డిసెంబర్ 1 నుంచి 19 వరకు నిర్వహించేందుకు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల తీరును బట్టి తేదీల్లో మార్పులు ఉండొచ్చు’ అని కేంద్రమంత్రి పేర్కొన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజాస్వామ్య బలాన్ని మరింతగా పెంపొందించే నిర్మాణాత్మక, సార్థకమైన సమావేశాలు జరగాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. కాగా, ఈ సమావేశాల్లో అమెరికా సుంకాలతో పాటు ఇతర అంశాలను చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే, ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీ మాత్రం కేంద్రంపై ఓటు చోరీ లాంటి అంశాలపై నిలదీసేందుకు రెడీగా ఉంది.

# శతాబ్ది ఉత్సవాలతో దేశమంతా ఆర్ఎస్ఎస్ సందడి..

**బెంగళూరు వేదికగా మోహన్ భగవత్ కీలక ప్రసంగం!**



**బెంగళూరు::** శతాబ్ది ఉత్సవాలతో దేశమంతా ఆర్ఎస్ఎస్ సందడి చేస్తోంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అక్టోబర్ 2, 2025న విజయదశమి నాడు తన శతాబ్ది ఉత్సవాలను పూర్తి చేసుకుంది. ఈ శతాబ్ది సంవత్సరంలో, దేశవ్యాప్తంగా విజయదశమి వేడుకలు, యువజన సమావేశాలు, ఇంటింటికి చేరుకోవడం, హిందూ సమావేశాలు, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడం, ప్రముఖ పౌరులతో చర్చలు వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 100వ సంవత్సరంలో కూడా, సంఘ్ ప్రముఖ వ్యక్తులు, విధాన నిర్ణేతలు, సామాజిక కార్యకర్తలతో తమ అభిప్రాయాలను పంచుకుంటోంది. ఇందులో భాగంగా, %=ూా% సర్సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భగవత్ నవంబర్ 8-9 తేదీలలో కర్ణాటక రాజధాని బెంగళూరులో ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నారు. “100 ఇయర్స్ ఆఫ్ ది సంఘ్: న్యూ హారిజన్స్” సిరీస్‌లో భాగంగా రెండవ ఉపన్యాసం బెంగళూరులోని బనశంకరిలోని హొసకరేహళ్లి రింగ్ రోడ్‌లోని పిఇఎస్ విశ్వవిద్యాలయంలో శనివారం (నవంబర్ 8), ఆదివారం (నవంబర్ 9) జరుగుతుంది. ఆహ్వానించిన అతిథులకు మాత్రమే తెరిచి ఉన్న ఈ కార్యక్రమం నవంబర్ 8-9, 2025 తేదీలలో జరుగుతుంది. ప్రధానంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాల నుండి సుమారు 1,200 మంది ప్రముఖులను ఆహ్వానించారు. విద్య, సాహిత్యం, సంస్కృతి, కళలు, సైన్స్, పరిపాలన, జర్నలిజం, క్రీడలు, పరిశ్రమ, సామాజిక సేవ, ఆధ్యాత్మికతతో సహా దాదాపు అన్ని రంగాల నుండి విశిష్ట వ్యక్తులను ఈ ఉపన్యాసానికి ఆహ్వానించారు. శతజయంతి సంవత్సరంలో, ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్ భగవత్ దేశవ్యాప్తంగా నాలుగు ప్రధాన నగరాలలో ఢిల్లీ, బెంగళూరు, ముంబై, కోల్‌కతాలో ఉపన్యాసించనున్నారు. “100 సంవత్సరాల సంఘ ప్రయాణం: కొత్త అవధులు” అనే శీర్షికతో వరుస ఉపన్యాసాలు నిర్వహిస్తారు. మొదటి ఉపన్యాసం 2025 ఆగస్టు 26, 27, 28 తేదీలలో న్యూఢిల్లీలో జరిగింది. రెండవ ఉపన్యాసం బెంగళూరులో జరుగుతోంది.

# హెచ్-1బీ దుర్వినియోగంపై ట్రంప్ ‘ఫైర్‌వాల్’

**. 175 కేసుల్లో దర్యాప్తుం**




వాCఇంగ్టన్ : హెచ్-1బీ వీసా దుర్వినియోగం వల్ల విదేశీ కార్మికులతో ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయని అమెరికా ప్రభుత్వం ఆరోపిస్తోంది. అందులోభాగంగా కార్మిక శాఖ సెప్టెంబర్‌లో ప్రాజెక్ట్ ఫైర్‌వాల్ ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. దానికింద ఈ వీసా అవకతవకలపై దర్యాప్తు ప్రారంభించిన కార్మిక శాఖ 175 కేసులు నమోదు చేసింది. ఈ మేరకు అమెరికా మీడియా సంస్థ కథనం పేర్కొంది. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాతే కార్మికశాఖ ప్రాజెక్ట్ ఫైర్‌వాల్‌ను ప్రారంభించింది. అమెరికన్ యువత స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ కార్మికులతో కంపెనీలు ఉద్యోగాలు భర్తీ చేయకుండా చూడటమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశం. అలాంటి దుర్వినియోగంపై లేబర్ విభాగం ఆడిట్ నిర్వహిస్తోంది. ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తున్నామని ఆ శాఖ మంత్రి లోరి చావెజ్ వెల్లడించారు. అయితే ఈ దర్యాప్తునకు సంబంధించిన వివరాలను మాత్రం బయటపెట్టలేదు. అధ్యక్షుడి నాయకత్వంలో అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు మొదట అమెరికా కార్మికులకే వెళ్లేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల కార్మికశాఖ ఒక వీడియోను రూపొందించిన సంగతి తెలిసిందే. “హెచ్-1బీ వీసా దుర్వినియోగం కారణంగా విదేశీ కార్మికులతో ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయి. యువ అమెరికన్ల అమెరికా డ్రీమ్ దొంగతనానికి గురవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, లేబర్ విభాగం నాయకత్వంలో వీసాను దుర్వినియోగం చేస్తున్న కంపెనీలను జవాబుదారీ చేస్తున్నాం” అని అందులో ప్రస్తావించింది. హెచ్-1బీల్లో 72 శాతం భారతీయులకే వెళున్నాయని వీడియోలో భాగంగా ఓ గ్రాఫ్‌లో చూపించిన సంగతి తెలిసిందే.

# అమెరికాలో షట్‌డౌన్ ఎఫెక్ట్

**1,000కి పైగా విమాన సర్వీసులు రద్దు**

**ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని అంటున్న ప్రయాణీకులు**



వాషింగ్టన్ : అమెరికాలో షట్‌డౌన్ కారణంగా విమానయాన రంగంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. 1,000కు పైగా విమానాల సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదుని ప్రయాణికులు అంటున్నారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తడి తగ్గించడానికి విమాన సేవల్లో కోత విధించాలని నిర్ణయం తీసుకోవడంతో ఈ ఇబ్బందులు తలెత్తాయి.షట్‌డౌన్ కారణంగా విమాన సేవల్లో కోత విధించినున్నట్లు దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. దీని ప్రకారం దేశంలోని రద్దీ ఎక్కువగా ఉండే 40 ప్రాంతాల్లో 10 శాతం విమాన సర్వీసులను రద్దు చేయాలని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశించింది. దీనిని శుక్రవారం(నవంబర్ 7) నుంచి అమల్లోకి తీసుకొచ్చారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ తెలిపారు. పరిస్థితి మరింత అదుపుతప్పితే అదనపు ఆంక్షలు విధిస్తామని మంత్రి డఫీ వెల్లడించారు. ఇది ప్రజల భద్రత కోసం తీసుకున్న నిర్ణయమని తెలిపార. షట్‌డౌన్ ముగిస్తే పరిస్థితి మెరుగవుతుందని అన్నారు.

శుక్రవారం ఒక్కరోజే 1,000కు పైగా విమానాలు రద్దు అయ్యాయని ఫ్లైట్ అవేర్ వెబ్‌సైట్ వెల్లడించింది. ఇది గురువారం కంటే ఐదు రెట్లు ఎక్కువ అని తెలిపింది. రేగన్ జాతీయ విమానాశ్రయంపై దీని ప్రభావం ఎక్కువగా పడింది. 18శాతం అంటే 81 విమానాలు రద్దయ్యాయి. షికాగో ఓ హేర్, అట్లాంటా, డల్లాస్, డెన్వర్ వంటి కేంద్రాల్లో కూడా 3% వరకు విమానాలు రద్దయ్యాయి. యితే ఈ చర్యతో ప్రయాణికులు క్యూల్లో నిలబడి సెక్యూరిటీ చెక్‌కు గంటల తరబడి వేచిచూడాల్సి వస్తోంది. హ్యూస్టన్‌లోని జార్జ్ బుష్ ఇంటర్‌కాంటినెంటల్ ఎయిర్‌పోర్ట్, అట్లాంటా, డల్లాస్, డెన్వర్, చార్లెట్ వంటి ప్రధాన కేంద్రాల్లో పెద్ద ఎత్తున సెక్యూరిటీ లైన్లు కదల్లేకపోవడంతో ప్రయాణికులు నేలపై కూర్చోవాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని ప్రయాణీకులు అంటున్నారు. రీషెడ్యూల్ చేయడం వల్ల చివరికి ట్రక్ వెళ్తున్నట్లు ఓ సర్జన్ తెలిపారు.

**సరుకు రవాణాపై కూడా ప్రభావం :** ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, విమానాశ్రయ భద్రతా సిబ్బంది సహా వేలాది మంది కీలక ఉద్యోగులకు జీతాలు అందడం లేదు. దీంతో సిబ్బంది కొరత ఏర్పడింది. చాలామంది అనారోగ్య కారణాలతో సెలవులు పెడుతుండటం వల్ల ఏటీసీ సేవలకు అంతరాయం కలుగుతోంది. ఇక అమెరికాలో మొత్తం విమాన సరుకు రవాణాలో సగం వరకు ప్రయాణికుల విమానాల ద్వారానే జరుగుతుంది. అందువల్ల ఈ షట్‌డౌన్ ఇంకా కొనసాగితే సరుకు రవాణా ఖర్చులు కూడా పెరగవచ్చని నిపుణులు అంటున్నారు.

**ప్రయాణికులకు సూచనలు :**ఎయిర్‌లైన్స్ నిపుణులు ప్రయాణికులను శాంతంగా ఉండమని, ప్రత్యామ్నాయ విమానాల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని సూచిస్తున్నారు. ‘మీ ఫ్లైట్ రద్దయితే, రీఫండ్ హక్కు ఉంటుంది. కానీ భోజనం లేదా హొటల్ ఖర్చులు ఎయిర్‌లైన్ పరిధిలో ఉండవు’ అని యుఎస్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది.



"అర్థరహితమైన మాటలకన్నా, అర్థవంతమైన నిశ్శబ్దం చాలా గొప్పది.."
- రతన్ టాటా



"తనమీద నమ్మకం ఉంచు."
- నారాయణ మూర్తి



"విప్లవాత్మక ఆలోచనలే నాయకులను సృష్టిస్తాయి."
- జెఫ్ బెజోస్





# సీఎం రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తున్నా

● ఫీజు రీయింబర్స్‌మెంట్ అడిగితే వీధి రౌడీలాగా మాట్లాడుతారా?
● వరద బాధితులకి న్యాయం చేయాలి ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

తెలంగాణ బ్యూరోప్రతినిధి:సీఎం రేవంత్‌రెడ్డి పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడిగినందుకు సీఎం రేవంత్‌రెడ్డి వీధి రౌడీలాగా మాట్లాడారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ(శనివారం) వరంగల్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో కవిత పాల్గొన్నారు. కవితకి కాజీపేట ఫాతిమా నగర్ బ్రిడ్జి దగ్గర బోనాలతో తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మాట తప్పినందుకే ప్రైవేట్ కాలేజీల నిర్వాహకులు బంద్‌కి దిగారని గుర్తుచేశారు. ఆయా కాంట్రాక్టర్లకు పైసలు ఇచ్చారని.. కానీ ప్రైవేట్ కాలేజీలకు కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పిల్లల భవిష్యత్తు గురించి రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే ఆలోచించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను తాను ఖండిస్తున్నానని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు వరంగల్ నగరంలో ఉండి స్థానిక సమస్యలు తెలుసుకుంటానని చెప్పుకొచ్చారు కవిత. అలాగే, వరంగల్ నగరంలోని సమ్మయ్యనగర్ కాలనీలో వరద బాధిత ప్రాంతాల్లో కవిత పర్యటించారు. వరద బాధితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారి సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని మాటిచ్చారు. వరద బాధితులకి న్యాయం చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని.. కానీ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం మాట అంటే గవర్నమెంట్ ఆర్డర్ అని చెప్పుకొచ్చారు కవిత. వరద బాధితులకు ఇప్పటిదాక కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కనీస తక్షణ సాయం చేయలేదని ప్రశ్నించారు. వరద బాధితులు ఒక్కరికీ నయా పైసా కూడా ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. వరంగల్ జిల్లా కలెక్టర్ వెంటనే బాధితులకు సాయం అందించాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా వరంగల్ నగరాన్ని వరదలు చుట్టుముట్టాయని ఆరోపించారు. ఇది ప్రకృతి విపత్తు కాదని కాంగ్రెస్ తెచ్చిన విపత్తు అని ఎద్దేవా చేశారు కవిత. మరోవైపు.. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో కవిత పర్యటించారు. రోగుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం ఆస్పత్రిని గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. ఎంజీఎంలో రోగులకు కనీస మౌలిక వసతులు కరువయ్యాయని తెలిపారు. ఎంజీఎం ఆస్పత్రిలో సూది ఉంటే దూది లేదని.. దూది ఉంటే సూది లేదని విమర్శించారు. వరంగల్ జిల్లాలో ఇద్దరు మహిళా మంత్రులు ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి దౌర్భాగ్య స్థితిలో ఉందని ఆక్షేపించారు. రాజకీయ ఉద్దేశంతో తాను పర్యటనలు చేయడం లేదని స్పష్టం చేశారు. కేవలం ప్రజా సమస్యల మీద తాను పోరాటం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు.

# ఫీజు బకాయిల పోరాటం

● పేద విద్యార్థుల భవిష్యత్తుకోసమే ● కాలేజీ యాజమాన్యాల కోసం అసలే కాదు ● సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనపై బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య వివరణ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం బీసీలు చేస్తున్న పోరాటం ఉద్యమం కాలేజీ యాజమాన్యాల కోసం కాదు. విద్యార్థుల కష్టాలు బాధలు తీర్చడం కోసం చేస్తున్నానని ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రి ప్రకటనపై వివరణ ఇచ్చారు. ఇది కొత్త కాదు గత 50 సంవత్సరాల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ చదువు కోసం పోరాడుతున్నా. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "కృష్ణన్న యజమాన్యాల ఉచ్చులో పడకు" అని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. ఫీజుల రియంబర్స్‌మెంట్ స్కీం కోసం 2004 నుంచి 2008 వరకు అనేక పోరాటాలు చేశాను. చివరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి స్పందించి, మంత్రివర్గ ఉప సంఘం నిర్మించి, వారితో చర్చించి ఈ పథకం ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఈ పథకం కింద లక్షలాదిమంది విద్యార్థులు పైసా ఖర్చు లేకుండా ఉన్నత విద్య చదువుకున్నారు. ఈ స్కీము ప్రవేశ పెట్టినప్పుడు జీవో జారీ చేసిన జీవో నెంబర్ 8 మరియు 50 లపైన నా పేరు రిఫరెన్స్ లో ఉంది. ఈ స్కీము అమలు చేయడంలో, బడ్జెట్ విడుదల విషయంలో ప్రభుత్వం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు పడుతున్న బాధలు చూసి స్పందించి ఉద్యమాలు చేస్తున్నాను. ఈ ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన ఫీజులు లేక సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చిన వారు అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తీసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా ఫీజులు రాక సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు. నూతన విద్యా విధానం అమలు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఆ దిశగా చర్యలు చేపట్టాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# 'బెటర్ బర్తింగ్ ఎక్స్‌పీరియన్స్ కాన్ఫరెన్స్' నిర్వహిస్తున్న ఫెర్నాండెజ్ హాస్పిటల్

దేశంలో సహజ ప్రసవాలు, గౌరవప్రదమైన ప్రసూతి సంరక్షణపై చర్చ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రసూతి, నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణలో అగ్రగామిగా ఉన్న ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఖైరతాబాద్ లోని పార్క్ హెూటల్ లో 'బెటర్ బర్తింగ్ ఎక్స్‌పీరియన్స్ (బీబీఈ) కాన్ఫరెన్స్' రెండవ ఎడిషన్‌ను ప్రారంభించింది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం భారత్ తో పాటు విదేశాల నుండి వైద్యులు, మంత్రసానులు (మిడ్వైవ్స్), నర్సులు, ప్రజారోగ్య నిపుణులను కలిసి ప్రసవాలను సురక్షితంగా, మరింత సహజంగా, మరింత గౌరవప్రదంగా చేయడానికి వినూత్న మార్గాలను అన్వేషించడానికి నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం థీమ్... "రీఇమాజినింగ్ చైల్డ్ బర్త్: ఏ కాల్ ఫర్ చేంజ్". ఈ ప్రయత్నం వ్యవస్థలను పునఃపరిశీలించడానికి, సురక్షితమైన, సాధికారత కలిగిన, అనవసరమైన జోక్యాలు లేని ప్రసవ వాతావరణాలను సృష్టించడానికి తిరిగి కట్టుబడి ఉండటానికి పెరుగుతున్న ఉద్యమాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సమావేశంలో ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు, పేపర్ ప్రెజెంటేషన్‌లు, ప్యానెల్ చర్చలు తదితరాలు ఉన్నాయి. ఇవి సి-సెక్షన్‌లను తగ్గించడానికి మార్గాలను అన్వేషించడం ద్వారా తల్లి-నవజాత శిశువుల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం, మిడ్‌వైఫరీ నేతృత్వంలోని సంరక్షణను ప్రోత్సహించడం, సహకార నమూనాలను బలోపేతం చేయడం, ప్రతి మహిళకు సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడానికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ మాట్లాడుతూ.. "ఒక దేశంగా భారతదేశ పురోగతి దేశంలోని మహిళల ఆరోగ్యం, సాధికారత నుండి విడదీయరానిది. ముఖ్యంగా ప్రసూతి సంరక్షణ... స్త్రీ శరీరాన్ని, ఆమె ఎంపికలను, ఆమె గౌరవాన్ని గౌరవించినప్పుడు, మనం మరింత కరుణ, అనువైన సమాజానికి దగ్గరగా వెళ్తాము. బెటర్ బర్తింగ్ ఎక్స్‌పీరియన్స్ కాన్ఫరెన్స్ ఆ దృష్టి వైపు ఒక ప్రధాన ముందడుగు"ని తెలిపారు. భారతదేశ ప్రసూతి మరణాల నిష్పత్తి 97 (2018%-%20) నుండి 93 (2019%-%21)కి మెరుగుపడినప్పటికీ... దేశం సి-సెక్షన్ డెలివరీలలో, ముఖ్యంగా ప్రైవేట్ వేదికల్లో ఇది భయంకరమైన పెరుగుదలను



సంతరించుకుంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం.. ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రులలో దాదాపు రెండు జననాలలో ఒకటి సిజేరియన్ అని చెబుతుంది. బీబీఈ 2025 నిపుణులు శస్త్రచికిత్స జననాలు వైద్యపరంగా అవసరమైన కేసులకే పరిమితం అయ్యేలా చూసుకోవడానికి.. కొత్త వాదన, శిక్షణ, ప్రజా అవగాహన కోసం పిలుపునిస్తున్నారు. భారతదేశంలో ఏడు దశాబ్దాలకు పైగా ఫెర్నాండెజ్ హాస్పిటల్ ప్రసూతి పద్ధతులను మెరుగుపరచడంలో ముందంజలో ఉంది. సంస్థ చొరవలలో మిడ్‌వైఫరీ విద్య, కెపాసిటీ బిల్డింగ్, జనన సహచరుల పరిచయం, హైడ్రోథెరపీ, నీటి ప్రసవ ఎంపికలతో పాటు దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ నిపుణులకు గౌరవప్రదమైన ప్రసూతి సంరక్షణలో నిరంతర శిక్షణ అందిస్తుంది.

## కేంద్రం అప్రూవ్ చేసిన నిధులను
# ఏపీజీబీలో డిపాజిట్ చేయండి

● శ్రీశైలం దేవస్థాన బోర్డు చైర్మన్‌కు బీఎంఎస్ నేతల వినతి
● జీ. వెంగళ్ రెడ్డి, డి వి ఎస్ రాజు వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బీఎంఎస్ యూనిట్ జనరల్ సెక్రటరీ జీ. వెంగళ్ రెడ్డి , డి వి ఎస్ రాజు డిమాండ్ చేశారు. శ్రీశైలం దేవస్థాన బోర్డు చైర్మన్ పి రమేష్ నాయుడు శనివారం రోజు విజయవాడ కు వచ్చిన క్రమంలో ఆయనను కలిసి వారు తమ బ్యాంక్ ఉద్యోగుల సమస్యలను విన్నవించారు. ఈ మధ్య సెంట్రల్ గవర్నమెంట్ అప్రూవ్ చేసిన 2000 కోట్ల రూపాయల నిధులను తమ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో డిపాజిట్ చేయమని కోరారు. కంప్యూటర్ ఇంక్రిమెంట్ చెల్లింపులలో లోపాలను గూర్చి, మరియు తమకు చెల్లించాల్సిన ఏరియర్స్ గురించి చర్చించినట్లు తెలిపారు. ఇటీవల బ్యాంక్ జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ కు తమ సమస్యలను విన్నించామన్నారు. ఈ క్రమంలో శ్రీశైలం దేవస్థాన బోర్డు చైర్మన్ పి రమేష్ నాయుడు ఇందుకు సానుకూలంగా స్పందించి, నిధులను తమ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నందే పెట్టడానికి ఖచ్చితంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారని బీఎంఎస్ యూనిట్ జనరల్ సెక్రటరీ జీ. వెంగళ్ రెడ్డి , డి వి ఎస్ రాజు తెలిపారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు సీఎం రేవంత్‌ను విమర్శిస్తారా?

● అమెరికాలో 45 వేల కోట్ల పెట్టుబడులు పెట్టుకోలేదా? ● నిజమైన దొంగలు వారే ● టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం విమర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అమ్మాయిలంటే గౌరవం లేదని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం విమర్శించారు. శనివారం గాంధీ భవన్‌లో గజ్జల కాంతం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ..కేటీఆర్ ముంబై వెళ్లినప్పుడు తాజ్ కృష్ణా లోని 120 రూం నెంబర్లో ఉంటూ ఇష్టానుసారం వ్యవహరించారని విమర్శించారు. ఇలా కేటీఆర్ దుబాయ్, లండన్, అమెరికాలో ఏ హెూటల్లో ఉంటాడో అన్ని బయటపెడతానన్నారు. దివంగత ఎంఎల్ఏ మాగంటి గోపినాథ్ ను చెడగొట్టిందే కేటీఆర్ అన్నారు. మాగంటి కుటుంబాన్ని కేటీఆర్ ఆగం పట్టించాడన్నారు. మాగంటి గోపినాథ్ కి సునీత మూడవ భార్య అని వివరించారు. గోపినాథ్ చనిపోతే సునీత రాజకీయాల్లోకి రాను అని కేటీఆర్ కి చెప్పిందని సునీతను బతిమిలాడి రప్పించారన్నారు. గోపినాథ్ మొదటి భార్య, కుమారులు రానివ్వకపోతేనే రాజకీయాల్లోకి వస్తానని సునీత కండిషన్ పెట్టిందన్నారు. మాగంటి గోపినాథ్ ఆస్తుల్లో వాటాను మొదటి భార్యకి ఇప్పిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారన్నారు. తన కొడుకు చావు బతుకుల్లో ఉంటే చూడనివ్వలేదని గోపినాథ్ తల్లి చెప్తోందని చెత్త పనులు చేసిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్, మా ముఖ్యమంత్రిని విమర్శిస్తారా? నిజమైన దొంగలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ కేటీఆర్ అమెరికాలో 45 వేల కోట్ల పెట్టుబడులు పెట్టారు. కేటీఆర్ దుబాయిలో అక్కడి రాజు కొడుకుతో కలిసి 35వేల కోట్ల పెట్టుబడులు పెట్టారు. కేటీఆర్ లండన్ లో 25 వేల కోట్ల పెట్టుబడులు పెట్టారు. హరీష్ రావు సింగపూర్ లో కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టారు. సింగపూర్ లో ఇల్లు కూడా కొన్నారు. తెలంగాణలో సొమ్ము దోచుకొని విదేశాల్లో పెట్టుబడులు పెట్టింది నిజం కాదా? కేటీఆర్, హరీష్ నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారు. కేటీఆర్, హరీష్ లాగా రేవంత్ తెలంగాణను దోపిడి చేశాడా? తెలంగాణను దోచుకుంది కేసీఆర్ కుటుంబం. కేటీఆర్, హరీష్ తెలంగాణ సొమ్మును దోచుకొని విదేశాల్లో పెట్టుబడులు పెట్టారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక
# హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ దృష్ట్యా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం పరిధిలో నేటి ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ జరగనున్న 11వ తేదీ (మంగళవాం) సాయంత్రం 6 గంటల వరకు, తిరిగి ఓట్ల లెక్కింపు జరిగే 14న ఉదయం 6 గంటల నుంచి 15 సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలన్నీ మూసి వేయాలని, హెూటళ్లు, రెస్టారంట్‌లు, క్లబ్బులు మూసివేయాలని ఆదేశించారు. శాంతిభద్రతల నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధమన్నారు. ఓట్ల లెక్కింపు రోజున రహదారులు, జనావాసాల్లో టపాసులు పేల్చడం నిషేధమని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజా కళాకారుల మద్దతు



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఉద్యమ కళాకారులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా నియమించిన కళాకారులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల సంఘం కళాకారులు స్వచ్ఛందంగా ప్రచారం చేయడం గమనార్హం. నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి జూబ్లీహిల్స్ ఉప ఎనల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యాదవ్‌కు పూర్తి మద్దతు తెలిపి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఒకవైపు కళాకారులు పాటలు పాడుతూ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి వి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతున్నారు. కళాకారులు రంగ ప్రవేశం చేసి ప్రచారంలో పాటలు పాడుతూ ప్రజల వద్దకు వెళ్లడంతో కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్తేజంగా ముందుకు సాగుతోంది. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న, చైర్మన్ అనువోజ్ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరకంటి కిరణ్, ఉపాధ్యక్షులు జువ్వాజి ప్రవీణ్,కొంౡ కుమార్, పందిరి సైదులు, కోట వీరస్వామి పరకాల రామ ఎండి రజాక్ గుగ్గిళ్ళ ఎల్లన్న, సత్తన్న కుమారస్వామి గణేష్ లతోపాటు సుమారు 70 మంది కళాకారులు గత ఐదు రోజులుగా ప్రచారం చేస్తున్నారు.

# తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే మా అజెండా

● ప్రతి అడుగు భావితరాల భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధి కోసమే
● కాంగ్రెస్‌ను ఆదరించాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే మా ప్రభుత్వ 'అజెండా' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే బీఆర్ఎస్, బీజేపీ మాపై 'దుష్ప్రచారం' చేస్తున్నాయన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా శనివారం శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డి గూడలోని పలు కాలనీల్లో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ పాలనలో దొర్లిన తప్పులను సరిదిద్దేందుకు తీసుకున్న చర్యలను ఓటర్లకు వివరించారు. మేం వేసే ప్రతి అడుగు భావితరాల భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధి కోసమేనని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని, ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురయ్యిందన్నారు. చాలా కాలనీలు, బస్తీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఇప్పుడు ఆ పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారో నిలదీయాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు. ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ... స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న నవీన్ యాదవ్ ను ఇక్కడ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే... ఇక్కడి ప్రజలు, నియోజకవర్గానికి మేలు జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ నియోజకవర్గం అభివృద్ధికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# ఘనంగా 'రంగోత్సవ్' వార్షికోత్సవ వేడుక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పల్లవి మోడల్ స్కూల్ అల్వాల్ లో 9వ 'రంగోత్సవ్' వార్షికోత్సవ వేడుకలు నయి భారత్ నయ సోచ్ అనే పేరుతో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ దర్శకుడు కె.వి.ఆర్. మహేంద్ర గారు, భారత జాతీయ ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ విక్టర్ అమల్రాజ్ గారు విచ్చేశారు. పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎం. కొమరయ్య , ఎం. పల్లవి (కో-ఫౌండర్), ఎం. యశస్వి (సీఈవో), ఎం. త్రిభువన (డైరెక్టర్) అతిథులుగా విచ్చేశారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు 'స్వాగతం', 'ఆరాధన', 'స్వాగత నృత్యం', 'విషయ గీతం'తో ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపల్ విద్యాధరి తమ ప్రసంగంలో గత సంవత్సర విజయాలను, సంకల్పాలను వివరించారు. 'పురస్కార్ సమారోహ్' ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. 'పర్ల్స్ ఆఫ్ విస్డం'లో చైర్మన్ విద్యార్థులకు మానవీయ విలువలతో కూడిన మార్గదర్శనాన్ని అందించారు. అతిథులు తమ అనుభవాలను, విద్యార్థులకు గ్రామీణ-పౌర మార్పునకు స్వాగతం పలకాలని, క్రీడల్లో, కళల్లో, విజ్ఞానశాస్త్ర రంగాల్లో ముందడుగు వేయాలని సందేశం ఇచ్చారు. 'కృషికి నయా పహచాన్', 'సీక్‌నే కి నయా ఉడన్' అనే కృషి-విజ్ఞాన ప్రదర్శనలు వర్ణరంజితంగా సాగాయి. "మాజీ ఫుట్‌బాల్ కెప్టెన్ విక్టర్ అమల్ రాజ్ 'ధైర్యం' మరియు 'క్రమశిక్షణ' గురించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. 'కళ', 'విజ్ఞానం', 'సోచ్‌శక్తి', 'ది వింగ్స్ ఆఫ్ ఛేంజ్' వంటి అంశాలతో విద్యార్థుల సృజనాత్మకత వెలుగొందింది. 'రెటీరిక్ పవర్ జూలియస్ సీసర్', 'సప్నో సే సాకార్', 'నవశక్తి %-% ది రిథమ్ ఆఫ్ స్ట్రింగ్స్', 'వందన సమర్పణ' వంటి ప్రదర్శనలతో కార్యక్రమం ముగిసింది. నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఉల్లాస భరితంగా వార్షికోత్సవ కార్యక్రమం ముగిసింది.

# విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనాలి

● డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రితి రాజ్ వెల్లడి ● మ్యాజిక్ ఆఫ్ సినిమా" థీమ్‌తో ప్రేక్షకులకు కనువిందు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వారి వ్యక్తిత్వం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రితి రాజ్ అన్నారు. "మ్యాజిక్ ఆఫ్ సినిమా" (సినిమా మాయాజాలం) అనే వినూత్న థీమ్‌తో శనివారం నాడు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థుల సృజనాత్మకత, ప్రతిభ మరియు ప్రదర్శన కళలపై వారికున్న ఆసక్తిని ప్రదర్శించేందుకు ఈ వేదుక ఒక అద్భుతమైన వేదికగా నిలిచింది. శనివారం నాడు సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క ప్రతిష్టాత్మక వార్షికోత్సవ వేడుకలు భాగంగా వీటిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రితి రాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన ద్వారా వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సునంద్ సురపనేని, చైర్ పర్సన్ పద్మప్రియ సురపనేని, మేనేజింగ్ డైరెక్టర్ కుమారి సాధనాదేవి సురపనేని, ఆపరేషన్స్ డైరెక్టర్ జి. మురళీమోహన్, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ శోభ్నా శిరోహి, సీఐఈ ప్రిన్సిపాల్ సరితా కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి లత, అకాడమిక్ హెడ్ శిరీష కొల్లి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, పాఠశాల వార్షిక నివేదికను వెల్లడించి చదువు, క్రీడలు, మరియు సాంస్కృతిక రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



"మ్యాజిక్ ఆఫ్ సినిమా" థీమ్, భారతీయ మరియు అంతర్జాతీయ చలనచిత్రాల స్వర్ణయుగం నుండి నేటి ఆధునిక సాంకేతిక యుగం వరకు సినిమా ప్రయాణాన్ని కళ్లకు కట్టింది. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకాలు మరియు సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను చలనచిత్ర ప్రపంచంలోకి తీసుకువెళ్లాయి. సినిమా అనేది భాష, సంస్కృతి అనే హద్దులను చెరిపివేసే ఒక సార్వత్రిక కళారూపం అనే సందేశాన్ని ఈ ప్రదర్శనలు చాటిచెప్పాయి.

# గాంధీ భవన్‌లో కేక్ కట్

గజ్జల కాంతం ప్రభృతులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సరిగ్గా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సమయంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు రావడంతో.. కాంగ్రెస్ పార్టీ కి చెందిన ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు ఖుషీగా ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో బర్త్ డే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్‌లోనూ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీ భవన్ లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పెద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు తెలిసిప వారిలో ఓయూ గిరిజన రాష్ట్ర నేత డా.బి.సంజీవ్ నాయక్ తో పాలు పలువురు నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా గజ్జల కాంతం మాట్లాడుతూ రూ.3,000 వేల కోట్లను ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేకంగా కేటాయిస్తామని ప్రభుత్వం తెలిపిందన్నారు. ఆ నిధులతో 2 నెలల్లో ఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అందిస్తామని చెప్పారు. ఇందుకు సరైన ప్లాన్ రెడీ చెయ్యాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారన్నారు. అధికారులు ఓ నెల రోజుల్లో బ్లూ-ప్రింట్‌తో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల కొత్త ఉపాధి పథకాన్ని ప్రారంభిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వీటితో పాటు తెలంగాణ లోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు కాంగ్రెస్ సర్కారు తీపికబురు ప్రకటించిందని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం లేటెస్ట్ గా రూ.2,780 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2,432 అభివృద్ధి పనులు చేపట్టనున్నారన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో పనులు వేగవంతంగా ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారని గజ్జల కాంతం వెల్లడించారు.

# హైదరాబాద్‌లోని అతి పెద్ద పెట్ షో ప్రారంభించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నార్సింగిలోని ఓం కన్వెన్షన్ వద్ద 500 కుక్కలు, 100 పిల్లులతో ఏర్పాటు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : "నేను కుక్కల ప్రేమికుడిని. నాకు పెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచే నాకు పెంపుడు జంతువులు ఉన్నాయి. నా కొడుక్కి ఏడుకు పైగా వేర్వేరు జాతుల కుక్కలు ఉన్నాయి. కుక్కలు మన పిల్లల లాంటివి. వాటిని చాలా ఇష్టపడతాను. నా చెర్రీతో ఆడటం నాకు స్ట్రెస్ బస్టర్ లాంటిది. ఎంత బిజీగా ఉన్నా, నేను ప్రతిరోజూ కొంత సమయం చెర్రీతో గడుపుతాను." అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో కూడ కేటీఆర్ ప్రత్యేకంగా హైక్యాన్ 2025 కుక్కల షోకు హాజరై గంటకు పైగా అక్కడ గడిపారు. ఆయన ప్రజలతో, పెంపుడు జంతు యజమానులతో మాట్లాడారు, వివిధ జాతుల గురించి విచారించారు, అలాగే సెల్ఫీలు కోరిన వారందరితో ఓపికగా ఫోటోలు దిగారు. హైదరాబాద్ నర్సింగిలోని ఓం కన్వెన్షన్ వద్ద 500 కుక్కలు, 100 పిల్లులతో హైక్యాన్ 2025 ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కెనైన్ క్లబ్ కమిటీ సభ్యుడు రోహిత్ మాట్లాడుతూ "కేటీఆర్ గొప్ప పెట్ లవర్. ఆయన ఎప్పుడూ పెట్ ఇండస్ట్రీకి మద్దతు ఇస్తున్నారు. భారతదేశంలో మొదటి డాగ్ పార్క్ హైదరాబాద్‌లో రావడానికి ఆయనే కారణం" అని చెప్పారు. ఈ ప్రదర్శనలో కుక్కలు, పిల్లులు, "ఆక్వా జోన్"లో జలచర ప్రదర్శనలు, మరియు పెట్ వ్యాపారాలకు అవకాశాలు ఉన్నాయి. 80 నుండి 100 రకాల చేపల ప్రదర్శన ఉందని ఫిలిప్ బట్, హైదరాబాద్ కెనైన్ క్లబ్ గౌరవ కార్యదర్శి తెలిపారు. ఈ వార్షిక కార్యక్రమం మనుషుల మరియు జంతువుల మధ్య ఉన్న బంధాన్ని వేడుకగా జరుపుకుంటుంది. ఈ సంవత్సరం రెండు ముఖ్యమైన ప్రజాహిత కార్యక్రమాలను కూడా ప్రవేశపెట్టింది. మొదటిసారిగా, హైక్యాన్ 2025 తెలంగాణ ప్రభుత్వం జీహెచ్ఎంసీ తో కలిసి "సేఫ్ విత్ డాగ్స్" అనే ప్రజావిజ్ఞాన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది కుక్కల పట్ల భయం తగ్గించడం, అవగాహన పెంచడం, బాధ్యతాయుతమైన పెంపుడు యాజమాన్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా కలిగివుంది. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను నిజమైన డాగ్-ఫ్రెండ్లీ నగరంగా మార్చడమే లక్ష్యం. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు రోజుకు నాలుగు సార్లు నిర్వహించబడుతుంది. దీన్ని హైదరాబాద్ కలెక్టర్ శ్రీమతి హరిచందనా ప్రారంభించనున్నారు. మరొక ప్రత్యేక కార్యక్రమంగా, హైక్యాన్ 2025లో నేషనల్ కెనైన్ బ్రేవరీ అవార్డ్స్ ప్రదానం చేయబడ్డాయి. ఇవి ఆర్ఆర్‌యూ కమాండో కే9 అకాడమీ మరియు హైదరాబాద్ కెనైన్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశంలోని





పోలీస్ మరియు భద్రతా దళాల్లో సేవలందిస్తున్న కుక్కల ధైర్యాన్ని సత్కరించడం జరిగింది. కేంద్ర మరియు రాష్ట్ర పోలీస్ కే9 యూనిట్లు పాల్గొన్నాయి. ఉత్తమంగా ఎంపికైన 2-3 కుక్కలకు అవార్డులు ప్రదానం చేశారు. అదనంగా, ఈ షోలో ఆల్-బ్రీడ్ ఛాంపియన్‌షిప్ డాగ్ షోలు, క్యాట్ ఛాంపియన్‌షిప్, ఆక్వాటిక్ డిస్ప్లే, మరియు ఇంటర్నేషనల్ డాగ్ గ్రూమింగ్ పోటీలు, గ్రూమింగ్ సెమినార్లు, క్యాట్ గ్రూమింగ్ వర్క్‌షాపులు కూడా ఉన్నాయి. కుటుంబాల కోసం మరియు పిల్లల కోసం సరదా కార్యక్రమాలు, ఇంటరాక్టివ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. ఈ వారాంతం పెంపుడు జంతువుల పట్ల ప్రేమ, విద్య, ఆనందం కలయికగా జరగనుంది.



## దూషణ భూషణలే

# ప్రచార అస్త్రాలా?

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కట్టు దాటిన విమర్శలు ప్రతి విమర్శలు
### ప్రజా స్వామ్య విలువలు కాలరాస్తున్న నేతలు
### తెలంగాణ సిఎం, మాజీ మంత్రులు, కేంద్రమంత్రులు అదే తీరు



**మాటల తూటాలు పేలుతున్నాయి. డైలాగ్లు ఆటంబాంబుల్లా రీసౌండ్నిస్తున్నాయి. ఎన్నికల్లో హీట్ పెంచడానికి కొందరు నేతలు వాడుతున్న అభ్యంతకర భాష శ్రుతిమించుతోందా?.. జూబ్లీహిల్స్ ఎన్నికలో మూడు పార్టీల పెద్ద నాయకుల లాంగ్వేజ్ హద్దు దాటుతోందా? జూబ్లీహిల్స్ పోలింగ్ దగ్గరపడేకొద్దీ మాటల తూటాలు పేలుతున్నాయి. గల్లీగల్లీ చుట్టేస్తూ..రోడ్ షోలు నిర్వహిస్తూ లీడర్లు డైలాగ్ డోస్ పెంచుతున్నారు. అంతవరకు బాగానే ఉన్నా%ొ%లాంగ్వేజ్ని మరో లెవెల్ కి తీసుకెళ్లడమే క్యాంపెయిన్ తీరును మార్చేస్తోంది. ఒకరిని మించి ఒకరు మాటల స్థాయిని దిగజారేస్తున్నారు. ఒకప్పుడు ఎన్నికల ప్రచారంలో ఒకరినొకరు తిట్టుకున్నా%ొ%.పార్టీ సిద్ధాంతం చుట్టే ప్రసంగాలు తిరిగేవి. ఇప్పుడు వ్యక్తిగత దూషణలకు వేదికలవుతున్నాయి. ఏ పార్టీకి ఆ పార్టీ సొంత సోషల్ మీడియా ఏర్పాటు చేసుకొని ఎవరి బాధను వాళ్లు వినిపించుకోవచ్చు. కానీ వాడుతున్న భాష పట్లనే అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పార్టీ ఆ పార్టీ అని కాదు.. అన్ని పార్టీల నేతలు దూషణల పర్వాన్ని ఎంచుకుంటున్నారు.**

## బిజెపి, బీఆర్ఎస్ లను వదలని రేవంత్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం తారస్థాయికి చేరుకున్నట్లుగానే.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ మధ్య పరస్పర విమర్శలు.. దూషణల పర్వం కూడా అదే స్థాయికి చేరుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థి లెంకల దీపక్ రెడ్డి మధ్య పైకి ముక్కోణపు పోటీ నెలకొన్నట్లుగా కనిపిస్తున్నా.. ప్రధానంగా కాంగ్రెస్, బీఆరెస్ మధ్యే పోటీ ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కేటీఆర్, బీజేపీ నుంచి కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి ఎవరూ కూడా తగ్గేదే లేదన్నట్లుగా ప్రత్యర్థులపై విమర్శలు సంధిస్తున్నారు. పరిపాలన సంబంధిత విజయాలు, వైఫల్యాల చుట్టు సాగిన విమర్శల పర్వం కాస్తా.. ఇప్పుడు స్కాములు, కేసులు, అరెస్టులపై పరస్పర సవాళ్ల వరకు వెళ్లడంతో ఎన్నికల ప్రచారం ఒక్కసారిగా వేడెక్కింది.

*మాటల తూటాలు పేలుతున్నాయి. డైలాగ్లు ఆటంబాంబుల్లా రీసౌండ్నిస్తున్నాయి. ఎన్నికల్లో హీట్ పెంచడానికి కొందరు నేతలు వాడుతున్న అభ్యంతకర భాష శ్రుతిమించుతోందా?.. జూబ్లీహిల్స్ ఎన్నికలో మూడు పార్టీల పెద్ద నాయకుల లాంగ్వేజ్ హద్దు దాటుతోందా? జూబ్లీహిల్స్ పోలింగ్ దగ్గరపడేకొద్దీ మాటల తూటాలు పేలుతున్నాయి. గల్లీగల్లీ చుట్టేస్తూ..రోడ్ షోలు నిర్వహిస్తూ లీడర్లు డైలాగ్ డోస్ పెంచుతున్నారు. అంతవరకు బాగానే ఉన్నా%ొ%లాంగ్వేజ్ని మరో లెవెల్ కి తీసుకెళ్లడమే క్యాంపెయిన్ తీరును మార్చేస్తోంది. ఒకరిని మించి ఒకరు మాటల స్థాయిని దిగజారేస్తున్నారు. ఒకప్పుడు ఎన్నికల ప్రచారంలో ఒకరినొకరు తిట్టుకున్నా%ొ%.పార్టీ సిద్ధాంతం చుట్టే ప్రసంగాలు తిరిగేవి. ఇప్పుడు వ్యక్తిగత దూషణలకు వేదికలవుతున్నాయి. ఏ పార్టీకి ఆ పార్టీ సొంత సోషల్ మీడియా ఏర్పాటు చేసుకొని ఎవరి బాధను వాళ్లు వినిపించుకోవచ్చు. కానీ వాడుతున్న భాష పట్లనే అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పార్టీ ఆ పార్టీ అని కాదు.. అన్ని పార్టీల నేతలు దూషణల పర్వాన్ని ఎంచుకుంటున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్%ొ% తాను చెప్పాలనుకున్న అంశాలను చెప్తూనే సీఎం రేవంత్ రెడ్డి పట్ల అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారనేది కాంగ్రెస్ వాదన. ఏక వచనం సంగతి పక్కన పెడితే%ొ% లో లెవెల్ డైలాగులు పట్ల కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. సీఎంని ఉద్దేశించి.. దుర్మార్గుడని.. మగాడివైతే.. లాంటి డైలాగులతో పాటు రెచ్చగొట్టే కామెంట్స్ చేస్తున్నారనేది కాంగ్రెస్ పార్టీ అబ్జెక్షన్. పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టుకునే వరకూ ఈ వ్యవహారం వెళ్ళింది.*
*బీఆర్ఎస్ నుంచి వస్తున్న డైలాగులకు%ొ% సీఎం రేవంత్ రెడ్డి కూడా అదే తరహాలో సమాధానం ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి కొన్ని రోజులు కొంత సమయమనం పాటించినా%ొ%బీఆర్ఎస్ నుంచి రెచ్చగొట్టే డైలాగులు వస్తున్నాయి అనేది కాంగ్రెస్ వాదన. ఇటీవల ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు కౌంటర్గా%ొ% జూబ్లీహిల్స్ లో చెత్త పేరుకు పోవడానికి ఆ చెత్త నా కొడుకే కారణం కదా అంటూ మాటలు దొర్లాయి. ఇక బిజెపికి సవాల్ విసిరే ప్రయత్నంలో జూబ్లీహిల్స్ లో కింగ్ అయ్యేది తామే అంటూ కిషన్ రెడ్డి కామెంట్లు చేశారు. దానికి బిజెపి కింగ్ కాదు బొంగు కాదు అంటూ సెటైర్లు వేసుకుంటూ వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు కూడా అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.*

## కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి: కేటీఆర్

కాంగ్రెస్ పెద్దలు ముసలమ్మలకు, ముసలయ్యలకు నెలకు రూ.4000 ఇస్తామని చెప్పారు. ఇప్పుడు 24 నెలలు గడిచాయి.. ఒక్క పైసా ఇచ్చారా? బాకీ మొత్తం రూ.48,000 అయ్యింది. అలాగే 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన హామీ కూడా నెరవేర్చలేదు. నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం అన్నీ మాటలకే పరిమితం అయ్యాయని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాకీల లెక్కను ప్రజల ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రతి ముసలమ్మకు రూ.48,000, ప్రతి మహిళకు రూ.50,000 బాకీఉన్నదని బాకీ కార్డుతో చెప్పాలి. ఈసారి కాంగ్రెస్ మోసానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ .

ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. మన దగ్గర అతి ఎక్కువ అవుతూ ఉంటుంది. చెయ్యాల్సిన దాని కంటే ఎక్కువ చేసి.. నానా హంగామా చేసి.. సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతూ ఉంటారు నేతలు. ఇప్పుడు ఈ పరిస్థితి జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో కనిపిస్తోంది. అసలే ఆ నియోజకవర్గం.. ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. రోడ్లు చిన్నవి, కార్లు ఎక్కువ. దాంతో ట్రాఫిక్ జామ్స్ కామన్. అలాంటి చోట.. ఈ రాజకీయ నేతలు.. ప్రచారాలు, రోడ్ షోలతో సామాన్య ప్రజలకు మరిన్ని ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఏ రోజు ఎక్కడ రోడ్ షో జరిగినా.. ఆ రోజు ఆ ప్రాంతంలో ప్రజలకు ప్రత్యక్ష నరకం కనిపిస్తోంది.
ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో ప్రజల సంక్షేమం కంటే ఒకరిపై ఒకరు దూషణలు చేసుకునే పరిస్థితి నెలకొంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఈనెల 11వ తేదీన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగుతున్న పరిస్థితుల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పెద్ద నాయకులందరూ విమర్శలు ప్రతి విమర్శలు గనే ప్రచారాలు నడుస్తున్నాయి. అయితే భవిష్యత్తు కార్యాచరణ అభివృద్ధి గురించి తక్కువగా మాట్లాడుతూ ఒకరిపై మరొకరు విమర్శలకే ప్రధానంగా సమయం కేటాయిస్తున్నారు. దీని మూలంగా ప్రజల్లో రాజకీయ నేతలు అంటే చులకన భావం ఏర్పడింది. మరోవైపు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ప్రాంతంలో తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మరణించగా మరో 20 మంది గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఈ సంఘటన స్థలాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, ప్రస్తుత కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లు కనీసం సంఘటన స్థలాన్ని సందర్శించకపోవడం ప్రజల్లో రాజకీయ నేతల పట్ల పూర్తి వ్యతిరేక భావం ఏర్పడింది. బస్సు ప్రమాద ఘటనల్లో తమ బంధువులు కుటుంబ సభ్యులు అకాల మరణం చెందడం పట్ల స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ల పైన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాలో వైరల్ కావడంతో ఇక రాజకీయ నాయకులు ఈ ప్రాంతానికి వస్తే ఒట్టు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు మాత్రమే సందర్శించారు. జూబ్లీహిల్స్ పేరు అత్యంత సంపన్న వర్గాలు ఉన్నారని అన్నారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అత్యధికంగా మురికివాడలో చెత్తా చెదారాలు డ్రైనేజీ లీకేజీలతో దుర్గంధపూరిత వాతావరణంగా తయారైంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. దీని మూలంగా మరో దుర్గంతో పూరిత వాతావరణానికి కేంద్ర బిందువుగా తయారైంది.
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను చెప్పాలనుకున్న అంశాలను చెప్తూనే సీఎం రేవంత్ రెడ్డి పట్ల అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారనేది కాంగ్రెస్ వాదన. ఏక వచనం సంగతి పక్కన పెడితే%ొ% లో లెవెల్ డైలాగులు పట్ల కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. సీఎంని ఉద్దేశించి.. దుర్మార్గుడని.. మగాడివైతే.. లాంటి డైలాగులతో పాటు రెచ్చగొట్టే కామెంట్స్ చేస్తున్నారనేది కాంగ్రెస్ పార్టీ అబ్జెక్షన్. పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టుకునే వరకూ ఈ వ్యవహారం వెళ్ళింది. బీఆర్ఎస్ నుంచి వస్తున్న డైలాగులకు సీఎం రేవంత్ రెడ్డి కూడా అదే తరహాలో సమాధానం ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి కొన్ని రోజులు కొంత సమయమనం పాటించినా%ొ%బీఆర్ఎస్ నుంచి రెచ్చగొట్టే డైలాగులు వస్తున్నాయి అనేది కాంగ్రెస్ వాదన. ఇటీవల ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు కౌంటర్గా%ొ% జూబ్లీహిల్స్ లో చెత్త పేరుకు పోవడానికి ఆ చెత్త నా కొడుకే కారణం కదా అంటూ మాటలు దొర్లాయి. ఇక బిజెపికి సవాల్ విసిరే ప్రయత్నంలో జూబ్లీహిల్స్ లో కింగ్ అయ్యేది తామే అంటూ కిషన్ రెడ్డి కామెంట్లు చేశారు. దానికి బిజెపి కింగ్ కాదు బొంగు కాదు అంటూ సెటైర్లు వేసుకుంటూ వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు కూడా అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.
ఏదేమైనా ఎన్నికల ప్రచారంలో నాయకులు విచ్చలవిడిగా%ొ% లోలెవెల్ లాంగ్వేజ్ ని వాడుతున్నారనేది ఓపెన్ టాక్. అది ఎవరు మొదలుపెట్టారు%ొ% ఎవరు కొనసాగిస్తున్నారన్న విచక్షణ రాజకీయ నాయకులకే ఉండాలంటున్నారు జనం.



**పిజిఆర్ పై పోటీ పెడతారా?** బీఆరెస్ పార్టీ సానుభూతితో ఓట్లు దండుకోవాలని ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎర్రగడ్డ డివిజన్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో పాల్గొన్ రేవంత్ రెడ్డి బీఆరెస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా నిర్వహించిన ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ, బీఆరెస్ మధ్య రహస్య ఒప్పందం ఉందని ఆరోపించారు. అప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు బీఆరెస్ పనిచేసింది. ఇప్పుడు బీజేపీ వాళ్లు బీఆరెస్ ను గెలిపించేందుకు పనిచేస్తున్నారు. కేంద్రంలో ప్రతీ సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీకి కేసీఆర్ మద్దతు పలికారని విమర్శలు గుప్పించారు.

**కేసీఆర్పై తీవ్ర విమర్శలు** : గతంలో పాటించిన రాజకీయ సంప్రదాయాలను కేసీఆర్ తుంగలో తొక్కారని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. 'సెంటిమెంట్ పేరుతో బీఆరెస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. అయితే, 2007లో పీజేఆర్ గారు ఆకస్మికంగా చనిపోతే, ఆ స్థానాన్ని ఏకగ్రీవం చేయాల్సింది పోయి, అభ్యర్థిని పెట్టి ఎన్నికలు తెచ్చిన దుర్మార్గుడు కేసీఆర్. ఆనాడు పీజేఆర్ కుటుంబాన్ని మూడు గంటలు బయట నిలబెట్టి కేసీఆర్ అవమానించాడు. పీజేఆర్ కుటుంబంపై పోటీ పెట్టి సంప్రదాయాన్ని తుంగలో తొక్కింది.
కేసీఆర్ అయితే గత ఎన్నికల్లో ప్రజలు కర్రు కాచి వాత పెడితే కారు షెడ్డుకు పోయిందని ఇప్పుడు బిల్లా రంగాలు ఆటోలలో తిరుగుతున్నారు అని ఎద్దేవా చేశారు.
**ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్ దృశ్యప్రచారం** : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు రాజకీయంగా హాట్టాపిక్గా మారాయి. జూబ్లీహిల్స్లో మన గెలుపు ఖాయం, మెజార్టీ తెచ్చుకోవడమే మన చేతుల్లో ఉందని తాజాగా జరిగిన సభలో ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల రోజులు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు చెప్పాలని.. కారు, బుల్డోజర్ మధ్య యుద్ధం జరుగుతుందని, రాష్ట్రం అంతా జూబ్లీహిల్స్ వైపు చూస్తోందని ఆయన అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ను ఓడించాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని కేటీఆర్ అన్నారు.
అలాగే అజారుద్దీన్కు ఎమ్మెల్సీ ఇస్తామని రేవంత్ రెడ్డి ఒక కాగితం ఇచ్చాడు. కానీ, కోర్టు కేసులో ఉన్న అజారుద్దీన్కు ఎమ్మెల్సీ రావడం అసాధ్యం అన్న విషయం రేవంత్కే తెలుసునని ఎద్దేవా చేశారు. ఇది కేవలం ఓట్ల కోసమే చేస్తున్న రాజకీయ నాటకమని, గెలవలేక పక్క దారులు పడుతున్నారని ఆయంబ విమర్శలు గుప్పించారు. ఒక్క ఇంట్లోనే 40 దొంగ ఓట్లు రాయించుకున్నారని విమర్శించారు. గత ఎమ్మెల్యే గోపీనాథ్ మరణంపై ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆ కుటుంబం అనాథ కాదు. ఆ కుటుంబానికి మేమందరం అండగా ఉన్నాం. ఈరోజు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం జూబ్లీహిల్స్లో వారికి బలం ఇవ్వడానికి వచ్చాం అని అన్నారు.
ఇక జూబ్లీహిల్స్లో పోరు మొదలైందని.. ప్రజలు మన దిక్కు ఉన్నారని, నిజం మన దిక్కు ఉంది, ధర్మం మన దిక్కు ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసం చేసినందుకు ప్రజలు స్వయంగా సమాధానం చెబుతారని.. మోసపోయిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఈసారి కాంగ్రెస్కు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల రోజులు ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి నిజం చెప్పాలని.. జూబ్లీహిల్స్లో గులాబీ జెండా ఎగరడం మనందరి లక్ష్యం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.
రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాల్సిన ఎన్నికల్లో అసలు సిసలైన సమస్యలను పరిష్కరిస్తామని సూటిగా చెప్పకుండా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం అది మీడియాలో వైరల్ కావడంతో అంతకుమించి సోషల్ మీడియాలో కూడా లేనిది ఉన్నట్లు... ఉన్నది లేనట్లు... ప్రచారాలు జరగడంతో ప్రజల్లో రాజకీయ నాయకులు అంటేనే విరక్తి కలిగే పరిస్థితి తీసుకువచ్చారు. ఏకంగా రాష్ట్రాన్ని నడిపే ముఖ్యమంత్రితో సహా మంత్రులు కేంద్ర మంత్రులు సైతం మాజీ మంత్రులు హద్దులు దాటి ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు ప్రజలను చీదరించుకునేలా చేశాయి. ఈ పరిస్థితుల్లో 11వ తేదీన జరిగే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ఎవరికి ఓటు వేసి గెలిపిస్తారో ఎవరిని ఇంటికి పంపిస్తారో వేచి చూడాల్సిందే.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181.**

## ఎన్నికల ప్రచారంలో కేసుల హీట్!

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెడుతూ.. హైడ్రాను ముందుకు తెచ్చి విమర్శలు చేయడం సహజంగానే సీఎం రేవంత్ రెడ్డిలో అసహనాన్ని రేపింది. దీంతో బీఆర్ఎస్ పదేళ్ల పాలన వైఫల్యాలను, స్కామ్లను, కేసులను గుర్తుకు తెస్తూ రేవంత్ రెడ్డి







ప్రతిదాడికి దిగారు. పనిలో పనిగా బీజేపీని కూడా అరుసుకుంటున్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి ఇస్తే.. 48 గంటల్లో కేసీఆర్ను అరెస్టు చేస్తామని కిషన్ రెడ్డి చెప్పిన మాటను గుర్తు చేస్తున్న రేవంత్రెడ్డి.. తాము ఆ కేసును సీబీఐకి ఇచ్చి రెండు నెలలైనా ఎందుకు సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదంటూ నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటి కాకపోతే జూబ్లీహిల్స్ పోలింగ్ తేదీలోగా సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు విచారణ జరిపించాలని, కేసీఆర్, హరీశ్రావులను అరెస్టు చేయాలని రేవంత్ సవాల్ విసిరారు. అలాగే ఫార్ములా ఈ కారు రేసులో రూ.50కోట్లు ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో ఆ కంపెనీ నుంచి వసూలు చేశారని ఏసీబీ ఆధారాలతో సహా కేసు కట్టి కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి కోరితే రెండు నెలల నుంచి అనుమతి ఎందుకు పెండింగ్లో ఉందో బీజేపీ చెప్పాలని సవాల్ చేశారు.
ఇందులో మీ గూడుపుఠాణి ఏముందని నిలదీశారు. కాళేశ్వరం బీఆర్ఎస్ ఏటీఎం అన్న ప్రధాని మోదీ ఎందుకు సీబీఐ విచారణకు పూనుకోవడం లేదంటూ ప్రశ్నించారు. బీజేపీలో త్వరలో బీఆర్ఎస్ విలీనం కాబోతున్నందునే వారి కేసులను తొక్కిపెడుతున్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ ఆత్మహత్య చేసుకుని బీఆర్ఎస్ను గెలిపించే ప్రయత్నం చేస్తున్నదని రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. అయితే రేవంత్ రెడ్డి విమర్శలకు కిషన్ రెడ్డి కూడా అంతే స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని, వారి మధ్యనే పొత్తుల నేపథ్యం ఉంది తప్ప.. తమ పార్టీతో బీఆర్ఎస్ కు ఏనాడు బంధం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబం దోచుకున్న లక్ష కోట్లను కక్కిస్తామన్న రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ల పాలనలో ఎంత కక్కించారో చెప్పకుండా.. అరెస్టులు చేయకుండా.. బీజేపీ అరెస్టు చేయడం లేదంటూ తమపై నిందలు వేయడం ఎందుకని ప్రశ్నించారు.

# 2028 ఒలింపిక్స్ లో భారత్ - పాక్ క్రికెట్ మ్యాచ్ లేనట్లేనా?



క్రికెట్ ఫ్యాన్స్కు ఇది ఒక కిక్ ఇచ్చే న్యూస్. ఒలింపిక్స్లో క్రికెట్ను చూడాలన్న కల ఎట్టకేలకు నిజం కాబోతోంది. 100 ఏళ్లకు పైగా నిరీక్షణ తర్వాత, క్రికెట్ మళ్లీ ఒలింపిక్స్ వరల్డ్లోకి అడుగుపెడుతోంది. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్లో %ట%20 ఫార్మాట్లో ఈ మెగా టోర్నీ జరగనుంది. అయితే, ఈ టోర్నీ ఎలా జరగబోతోంది? మన రెగ్యులర్ వరల్డ్ కప్లా చాలా జట్లు ఆడతాయా? లేక ఫార్మాట్ వేరేగా ఉంటుందా? ఈ ప్రశ్నలన్నింటికీ ఐసీసీ తాజాగా ఫుల్ క్లారిటీ ఇచ్చింది.

**6 జట్లు, 28 మ్యాచ్లు బీ** ఐసీసీ ప్రకటించిన వివరాల ప్రకారం, 2028 ఒలింపిక్స్లో క్రికెట్ ఈవెంట్ చాలా కాంపాక్ట్గా, వేగంగా జరగనుంది. పురుషుల, మహిళల విభాగాల్లో చెరో ఆరు (6) జట్లు మాత్రమే ఈ టి20 టోర్నీలో పాల్గొంటాయి. అంటే, మన ఐపీఎల్ లాగా, వరల్డ్కప్ లాగా ఎక్కువ జట్లకు ఛాన్స్ ఉండదు. మొత్తం రెండు విభాగాల్లో కలిపి 28 మ్యాచ్లు జరగనున్నాయి. 128 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్లోకి క్రికెట్ రీ ఎంట్రీ ఇస్తుండటంతో, ఈ టాప్ 6 జట్లలో చోటు దక్కించుకోవడానికి దేశాల మధ్య తీవ్రమైన పోటీ ఉండటం ఖాయం.

**128 ఏళ్ల నిరీక్షణ! రెండోసారి మాత్రమే! :** ఒలింపిక్స్లో క్రికెట్ ఆడటం ఇది మొదటిసారి కాదు. కానీ, చాలా మందికి ఈ విషయం తెలియదు. 1900లో ప్యారిస్లో జరిగిన ఒలింపిక్స్లో మొదటిసారి, చివరిసారిగా క్రికెట్ ఆడారు. అప్పుడు గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మధ్య కేవలం ఒకే ఒక్క మ్యాచ్ జరగ్గా, బ్రిటన్ గోల్డ్ మెడల్ గెలిచింది. సరిగ్గా 128 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత, ఇప్పుడు 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్లో క్రికెట్ మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ఇది క్రికెట్ను గ్లోబల్ స్పోర్ట్గా మార్చేందుకు ఐసీసీ వేసిన అతిపెద్ద అడుగుగా భావించవచ్చు.

**డేట్స్, వెన్యూ! పక్కా ప్లాన్ రెడీ :** ఐసీసీ కేవలం జట్ల సంఖ్యనే కాదు, పూర్తి షెడ్యూల్, వెన్యూ వివరాలను కూడా ప్రకటించింది. 2028 జూలై 12 నుంచి 29 వరకు ఈ %ట%20 క్రికెట్ టోర్నమెంట్లు జరగనున్నాయి. మహిళల విభాగం మెడల్ మ్యాచ్లు (ఫైనల్స్) జూలై 20న, పురుషుల విభాగం మెడల్ మ్యాచ్లు జూలై 29న జరుగుతాయి. లాస్ ఏంజిల్స్ నగరానికి సుమారు 50 కి.మీ దూరంలో ఉన్న పోమోనాలోని ఫెయిర్గ్రౌండ్స్లో ఈ మ్యాచ్లన్నీ నిర్వహిస్తారు. ప్రతీ దేశం 15 మంది ప్లేయర్లతో కూడిన జట్టును ఎంచుకోవచ్చు.

**"ఆసియా క్రీడల్లోనూ క్రికెట్ హవా! బీ** ఒలింపిక్స్తో పాటు, క్రికెట్ను ఇతర మల్టీ స్పోర్ట్ ఈవెంట్లలో కూడా భాగం చేస్తున్నారు. 2026లో జపాన్లో జరిగే ఆసియా క్రీడల్లో, 2027లో ఈజిప్ట్లో జరిగే ఆఫ్రికన్ గేమ్స్లో, 2027లో పెరూలో జరిగే పాన్ అమెరికన్ గేమ్స్లో కూడా క్రికెట్ను చేర్చారు. ఈ గ్లోబల్ రీచ్ను పెంచడానికి, ఐసీసీ చిన్న దేశాలకు (అసోసియేట్ మెంబర్స్) కూడా పెద్ద పీట వేస్తోంది. 2026లో అసోసియేట్ సభ్యుల ఫండింగ్ను ఏకంగా 10% పెంచడానికి ఐసీసీ బోర్డు ఆమోదం తెలిపింది. ఈ డబ్బుతో ఆ దేశాలు తమ క్రికెట్ ప్రోగ్రామ్స్ను మరింత డెవలప్ చేసుకోవచ్చు.

**వీడియో గేమ్స్! కొత్త రెవెన్యూ ప్లాన్స్! బీ** క్రికెట్ను కేవలం మైదానానికే పరిమితం చేయకుండా, డిజిటల్ వరల్డ్లో కూడా విస్తరించాలని ఐసీసీ పక్కా ప్లాన్తో ఉంది. అందుకే, 'వీడియో గేమింగ్ రైట్స్' కోసం టెండర్లను ఆహ్వానించింది. టాప్ క్వాలిటీ డిజిటల్ ఫ్యాన్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడానికి గ్లోబల్ పార్ట్నర్స్తో కలిసి పనిచేయనుంది. అంతేకాకుండా, డేటా ద్వారా ఫ్యాన్ ఎంగేజ్మెంట్ను పెంచడానికి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) వాడకానికి కూడా సిద్ధమవుతోంది. ఇవన్నీ క్రికెట్ కోసం కొత్త రెవెన్యూ మార్గాలను సృష్టించడానికే అని ఐసీసీ స్పష్టం చేసింది.మొత్తం మీద, 2028 ఒలింపిక్స్ అనేది ఒక ఆరంభం మాత్రమే. ఆరే జట్లు పాల్గొన్నా, ఈ అడుగు క్రికెట్ భవిష్యత్తును మార్చబోతోంది. అటు ఒలింపిక్స్లో చోటు, ఇటు అసోసియేట్ దేశాలకు ఫండింగ్, మరోవైపు వీడియో గేమ్స్తో కొత్త రెవెన్యూ, ఇలా ఐసీసీ క్రికెట్ను ప్రపంచం నలుమూలలా విస్తరించడానికి పక్కా స్కెచ్ వేసింది. ఇది క్రికెట్ గ్లోబల్ గ్రోత్కు కచ్చితంగా బూస్ట్ ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**భారత్- పాక్ మ్యాచ్ జరగనుందా!** అయితే క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూసే భారత్- పాక్ మ్యాచ్ జరగనుందో లేదో అనే విషయంపై క్లారిటీలేదు. ఈ ఒలింపిక్స్కు అమెరికా, వెస్టిండీస్ ఆతిథ్యం కల్పిస్తున్నాయి. ఈ రెండింటిలో ఒక జట్టును ఎంపిక చేయనున్నారు. ఇక, ఆరో స్థానం కోసం క్వాలిఫయర్ పోటీలపై త్వరలోనే ఐసీసీ ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఒలింపిక్స్ గ్లోబల్ ఈవెంట్ కనుక అన్ని ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం ఉండేందుకు ఒక్కో రీజియన్ నుంచి ఒక్కో జట్టును ఎంపిక చేసి క్వాలిఫయర్ రౌండ్ నిర్వహించే అవకాశం ఉంది. అలా చూస్తే ఆసియాలో ర్యాంకింగ్స్ ప్రకారం పాక్కు ప్రాతినిధ్యం దక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అదే జరిగితే ఈ టోర్నీలో భారత్-పాక్ మ్యాచ్ ఉండకపోవచ్చు!

# క్రీడలలో గెలుపు లాగే మన ఆరోగ్యం కూడా

## క్రికెట్ దిగ్గజం లెజెండ్ రాహుల్ ద్రవిడ్



ఇటీవలి బ్రేక్ ఫాస్ట్ విత్ ఛాంపియన్స్ ఎపిసోడ్లో, దిగ్గజ క్రికెటర్, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ అథ్లెటిక్స్గా తమను తాము తీర్చిదిద్దుకునే సమయంలో తరచుగా విస్మరించబడే ఒక అంశం: ఓరల్ హెల్త్ గురించి మాట్లాడి విమర్శకుల దృష్టిని ఆకర్షించారు. పోటీ ఉన్న క్రీడలో అత్యున్నత స్థాయిలో తన అనుభవాన్ని ఉపయోగించి, 'చిన్న విషయాలకు' ఇప్పుడు శ్రద్ధ చూపడం అనేది శ్రేష్ఠత సాధనను ఎలా నిర్వచిస్తుందో ద్రవిడ్ హైలైట్ చేశారు. క్రీడల్లో అత్యుత్తమ పనితీరును సాధించడంలో, నిర్వహించడంలో నోటి ఆరోగ్యం ఒక ముఖ్యమైన అంశమని త్వరగా గుర్తిస్తున్నారని ధ్రువీకరించారు.ఆధునిక, అధిక విలువ ఉన్న పోటీలలో, విజయం స్వల్ప ప్రయోజనాన్ని లేదా '1% మార్జిన్లను' పొందడంపై ఆధారపడి ఉంటుందని ద్రవిడ్ వివరించి చెప్పారు. శారీరక స్థితికి అంకితభావం ఇప్పుడు అథ్లెట్ శ్రేయస్సు ప్రతి డిటెయిల్కు, ముఖ్యంగా నోటి ఆరోగ్యానికి విస్తరించిందని ఆయన వివరించారు. ద్రవిడ్ ఎలైట్ గ్లోబల్ క్రీడ ఉదాహరణను ఉదహరిస్తూ, ఎఫ్సీ (%ఖీజ%) బార్సిలోనా కోచ్ హన్సీ ఫ్లిక్ తమ అథ్లెట్లకు వారి శారీరక అవసరాలతో పాటు నోటి ఆరోగ్య తనిఖీలను తప్పనిసరి చేశారని గుర్తు చేశారు. ఈ నిర్ణయం నోటి సంరక్షణను ప్రాథమిక పరిశుభ్రత నుంచి పనితీరు ఇంధనంలో ఒక అనివార్యమైన భాగంగా పెంచే పెరుగుతున్న ప్రపంచ ధోరణిని నొక్కి చెబుతుంది. "మీరు దీన్ని తప్పనిసరి అని ఆలోచించరు. కానీ, నేను దాన్ని చదివి, దాని చుట్టూ ఉన్న పరిశోధ నలను చదివినప్పుడు, అది పూర్తిగా అర్థవంతంగా ఉంటుంది. మీరు ఒక ప్రొఫెషనల్ అథ్లెట్గా మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోవాలనుకుంటే, మీరు మీ నోటి ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలి" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు.

"కొన్నిసార్లు చిన్న విషయాలను జాగ్రత్తగా చూసుకోవడం కూడా మీ పనితీరును ప్రభావితం చేస్తూ, మీ పనితీరులో తేడాను కలిగిస్తుంది. ప్రజలు ఆ స్థాయి శ్రద్ధను, ఆ స్థాయి డిటెయిల్స్ను పరిశీలిస్తున్నారు. ప్రతిదీ జాగ్రత్తగా చూసుకోవడం నోటి పరిశుభ్రత అయినా లేదా పోషకాహారం అయినా ప్రతిదీ వ్యత్యాసాన్ని చూపిస్తుంది" అని వివరించారు. కొన్నిసార్లు పరధ్యానం, శారీరక అవరోధాలను తొలగించుకునేందుకు అథ్లెట్లు నిరంతరం కోరుకునే పోటీ ప్రయోజనాన్ని అందించేందుకు సరైన నోటి ఆరోగ్యాన్ని ముందుగానే నిర్వహించడం చాలా ముఖ్యం. వ్యూహం స్పష్టంగా ఉంది: సమస్యలను నివారించండి. మెరుగ్గా రాణించండి.తప్పనిసరిగా అనుసరించాలని రాహుల్ ద్రవిడ్ ఇచ్చిన సందేశం అత్యుత్తమ పనితీరు కోసం ప్రయత్నిస్తున్న అథ్లెట్లకు, నోటి ఆరోగ్యం ప్రాథమిక పరిశుభ్రతకు మించి ఉంటుంది. ఇది నిశ్శబ్దంగా పోటీతత్వాన్ని ఇవ్వడానికి దోహదపడుతుందని సకాలంలో గుర్తు చేస్తుంది.

# భారత్- ఆస్ట్రేలియా ఐదో టీ20 రద్దు

## 2-1తో సిరీస్ టీమ్ఇండియా కైవసం



ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఐదో టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. టాస్ ఓడిన భారత్ ముందుగా బ్యాటింగ్?కు దిగింది. అయితే ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే వర్షం ప్రారం భమైంది. మ్యాచ్ నిలిచిపోయే సమయానికి భారత్ వికెట్ కూడా నష్టపోకుండా 52 స్కోర్ చేసింది. ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో 4.5 ఓవర్ల వద్ద మ్యాచ్?ను రద్దు చేస్తున్నట్లు అం పైర్లు ప్రకటించారు.అప్పటికి ఓపెనర్లు అభిషేక్ శర్మ (23), శుభ్?మన్గిల్(29) పరుగులు బాదారు. ఆట వేగం పుంజుకుంటున్న సమయంలో స్టేడియం చుట్టూ వాతావరణం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భయంకరంగా మారింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులను స్టేడియం అధికారులు అప్రమత్తం చేశారు. అందరూ బహిరంగ ప్రదేశాలను వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని స్టేడియంలోని స్క్రీన్పై సూచించారు. అంతలోనే భారీ వర్షం ప్రారంభమైంది. అయితే గబ్బా స్టేడియం డ్రైనేజీ వ్యవస్థ అద్భుతంగా ఉండడంతో, వర్షం ఆగిపోయిన తర్వాత మైదానంలో నిలిచిన నీరు త్వరగా బయటకు పంపించి మ్యాచ్ నిర్వహిస్తారని అనుకున్నారంతా. కానీ అందుకు ఛాన్స్ లేకుండా పోయింది. ఆటను తిరిగి ప్రారం భించే అవకాశం లేకపోవడంతో కాసేపటికే అంపైర్లు మ్యాచ్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

తాజా మ్యాచ్ రద్దవ్వడంతో భారత్ ఐదు మ్యాచ్?ల టీ20 సిరీస్?ను 2-1తో కైవసం చేసుకుంది. తొలి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దు అవ్వగా, రెండో మ్యాచ్?లో ఆస్ట్రేలియా నెగ్గింది. ఇక మూడు, నాలుగు టీ20ల్లో భారత్ వరుసగా విజయం సాధించింది. ఇవాళ బ్రిస్బేన్?లో జరుగుతున్న మ్యాచ్ కూడా వర్షం వల్ల ఫలితం తేలకుండానే ముగిసింది. టీమ్ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్గా ఎంపికయ్యాడు.

**అభిషేక్ సూపర్ రికార్డ్ :** టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన భారత్?కు ఓపెనర్లు అభిషేక్, గిల్ మంచి ఆరంభం అందించారు. 4.5 ఓవర్లలోనే జట్టు స్కోర్ 50 దాటించారు. అభిషేక్ 23, గిల్ 29 పరుగులు బాదారు. ఈ క్రమంలోనే అభిషేక్ పలు రికార్డులు బ్రేక్ చేశాడు. అరుదైన రికార్డుల్లో **తన పేరు లిఖించుకున్నాడు. అవేంటంటే?**గతేడాది జులై 7న జింబాబ్వేపై అభిషేక్ అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి భారత్?కు పొట్టి ఫార్మాట్లో ఓపెనర్?గా రాణిస్తున్నడు. ఇప్పటిదాకా 28 ఇన్నింగ్స్?ల్లో 189.52 స్ట్రైక్ రేట్?తో అభిషేక్ 1012 పరుగులు చేశాడు. ఇందులో 6 హాఫ్ సెంచరీలు, 2 సెంచరీలు ఉన్నాయి. ఈ క్రమంలోనే భారత్ తరఫున టీ20ల్లో అత్యంత వేగంగా 1000 రన్స్ కంప్లీట్ చేసుకున్న ఆటగాడిగా రికార్డు కొట్టాడు. తొలి ప్లేస్?లో విరాట్ కోహ్లీ (27 ఇన్నింగ్స్) ఉన్నాడు.

**T20ల్లో భారత్ తరఫున అత్యంత వేగంగా 1000 రన్స్ పూర్తి చేసిన ప్లేయర్లు** 27 - విరాట్ కోహ్లీ. 28 - అభిషేక్ శర్మ. 29 - కేఎల్ రాహుల్. 31- సూర్యకుమార్ యాదవ్. 40 - రోహిత్ శర్మ.

# టీమిండియాలో మరో డిఎస్పీ

## నియామక పత్రం అందజేత..



భారతీయ మహిళా క్రికెట్ జట్టులోకి మరో డిస్పీ వచ్చారు. భారత మహిళా క్రికెట్ జట్టుకు స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్మన్ అయిన రిచా ఘోష్, పశ్చిమ బెంగాల్ పోలీసులో డిఎస్పీ (డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్)గా నియమితులయ్యారు. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆమెకు నియామక లేఖను స్వయంగా అందజేశారు. భారత మహిళా జట్టు ఇటీవలి ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన రిచా సైతం డిఎస్పీ బాధ్యతలు స్వీకరించనుంది. అంతే కాదు.. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రిచా ఘోష్ను "బంగా భూషణ్" అవార్డుతో సత్కరించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమెకు బంగారు గొలుసును బహూకరించింది. %జూదీ% ఆమెకు బంగారు బ్యాట్, బంగారు బంతిని బహుకరించింది. అదనంగా, రిచా రూ.3.4 మిలియన్ల నగదు బహుమతిని అందుకుంది. 2025 ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్లో భారత జట్టు దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించింది. దక్షిణాఫ్రికా కలను చెదరగొట్టి భారత్ తొలిసారి మహిళల ప్రపంచ కప్ను గెలుచుకుంది. టైటిల్ మ్యాచ్లో భారత జట్టు తరఫున రిచా ఘోష్ 34 పరుగులు చేసి, భారత్ 300 పరుగుల స్కోరును నమోదు చేయడంలో సహాయపడింది. కాగా.. రిచా ఘోష్ కంటే ముందు, ఈ ఏడాది జనవరిలో ఆల్ రౌండర్ దీప్తి శర్మ ఉత్తరప్రదేశ్ పోలీస్లో డీఎస్పీగా నియమితులైంది. 2025 ఐసీసీ ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్లో తన ఆల్ రౌండ్ ప్రదర్శనకు దీప్తి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకుంది. గత ఏడాది అక్టోబర్లో భారత పురుషుల జట్టు ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ కూడా తెలంగాణ పోలీస్లో డీఎస్పీ అయ్యారు.

# 2026 ఐపీఎల్ ఆడనున్న ఎంఎస్ ధోనీ



'తలా' ఫ్యాన్స్కు ఇది గుడ్ న్యూస్. కానీ కొంచెం కన్ఫ్యూజ్ చేసే న్యూస్. 'మిస్టర్ కూల్' ఎంఎస్ ధోనీ, ఐపీఎల్ 2026 ఆడటం ఖాయమని చెన్నై సూపర్ కింగ్స్ కన్ఫార్మ్ చేసింది. వచ్చే సీజన్కు అందుబాటులో ఉంటానని ధోనీ కన్ఫార్మ్ చేసినట్లు చెన్నై సీఈవో కాశీ విశ్వనాథన్ తాజాగా వెల్లడించారు. గత రెండు సీజన్లుగా మోకాలి నొప్పితో బాధపడుతున్నా ఐపీఎల్లో ధోనీ చైన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగుతున్నాడు. అలా ఈసారి కూడా 19వ సీజన్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. మరో ఐదు నెలల్లో ధోనీని మైదానంలో చూడొచ్చంటూ హ్యాపీగా ఉన్నారు. మరి అన్క్యాప్డ్ ప్లేయర్గా బరిలోకి దిగనున్న ధోనీకి ఐపీఎల్ ఆడితే వచ్చే శాలరీ ఎంతో మీకు తెలుసా?

**అప్పుడు చాలా తక్కువ!** 2025 మెగా వేలానికి ముందు ధోనీ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తనను తాను 'అన్క్యాప్డ్' కేటగిరీ కింద రిటైన్ చేసుకోవడానికి అంగీకరించాడు. నిజానికి,ధోనీ వేలంలోకి వచ్చి ఉంటే, ఏ ఫ్రాంచైజీ అయినా రూ. 20 కోట్లకు పైగా పెట్టడానికి రెడీగా ఉండేది. కానీ, 'తలా' డబ్బుకు విలువ ఇవ్వలేదు. జట్టు వేలంలో మంచి ప్లేయర్లను కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో, కేవలం రూ. 4 కోట్లకే చెన్నైతో ఉండిపోవడానికి ఒప్పుకున్నాడు. సీఎస్కే ఫ్రాంచైజీ పట్ల తనకున్న విధేయతను మరోసారి నిరూపిం చుకున్నాడు.

**2026లోనైనా జీతం పెరుగుతుందా? :** ధోనీ 2026 సీజన్ ఆడతాడని కన్ఫార్మ్ అయ్యాక అందరిలో ఒకటే ప్రశ్న- "జీతం పెంచుతారా?" అని. కానీ, రూల్స్ ప్రకారం ఆ ఛాన్సే లేదు. 2025 మెగావేలానికి ముందు ప్లేయర్స్తో మూడు సంవత్సరాల కాంట్రాక్ట్ (2025, 2026, 2027) కుదుర్చుకుంటారు. ఈ మూడేళ్ల పాటు జీతం మారదు. కాబట్టి, ధోనీ 2026 ఐపీఎల్ సీజన్లో కూడా రూ. 4 కోట్లు మాత్రమే అందుకోనున్నాడు. ఒకప్పుడు ఐపీఎల్లోనే అత్యధిక జీతం తీసుకున్న ప్లేయర్గా రికార్డు సృష్టించిన ధోనీ, ఇప్పుడు లెజెండ్స్ అందరిలోకీ తక్కువ శాలరీ తీసుకుంటున్నాడు.

**CSKతో ధోనీ అనుబంధం బీ** చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీతో ధోనీకి ఉన్నది కేవలం ఆటగాడిగా కాంట్రాక్ట్ కాదు. 2008లో సీఎస్కే అతన్ని సుమారు రూ. 6 కోట్లకు కొనుగోలు చేసింది. మధ్యలో CSK రెండేళ్లు బ్యాన్ అయినప్పుడు రైజింగ్ పుణే సూపర్జైంట్ కి ఆడినా, 2018లో తిరిగి సొంత గూటికి వచ్చేశాడు. అప్పటి నుంచి సీఎస్కేలోనే ఉన్నాడు. 2008లో ఫైనల్ ఓటమితో మొదలుపెట్టి 2010, 2011లలో వరుస టైటిళ్లు అందించాడు. మొత్తం మీద 5 సార్లు (2010, 2011, 2018, 2021, 2023) సీఎస్కేను ఛాంపియన్గా నిలబెట్టాడు.

**యెల్లో జెర్సీలోనే రిటైర్మెంట్!** ధోనీ తన కెప్టెన్సీలో సీఎస్కేకు 221 మ్యాచ్లలో 131 విజయాలు అందించాడు. 2008, 2012, 2013, 2015, 2019లలో ఫైనల్స్కు తీసుకెళ్లాడు. మోకాలి నొప్పితో బాధపడుతున్నా, ఫ్యాన్స్ కోసమే ఆడుతున్నాడు. ఇప్పుడు 2026 సీజన్ ఆడటం కూడా కన్ఫార్మ్ అయ్యింది. జీతం రూ. 4 కోట్లా, రూ. 20 కోట్లా అనేది ఫ్యాన్స్కు అనవసరం. 'తలా' మైదానంలో కనిపిస్తే చాలు. ఇంకో డౌట్ కూడా లేదు ఇక ధోనీ తన చివరి ఐపీఎల్ మ్యాచ్ను కూడా ఆ పసుపు జెర్సీలోనే ఆడతాడు. ప్లేయర్గా రిటైరైన తర్వాత కూడా ఏదో ఒక రోల్లో చైన్నైతోనే ఉండే అవకాశం ఉంది.

# టీమిండియా నుంచి సంజు శాంసన్ కు ఉద్వాసన



ఆసియా కప్ 2025 ప్రారంభం కాకముందే, భారత క్రికెట్లో ఎక్కువగా చర్చించబడే అంశం సంజు శాంసన్. జట్టు ప్రకటన వచ్చినప్పటి నుంచి, ప్రతిరోజూ శాంసన్ గురించి ఏదో ఒక ప్రకటన లేదా వార్తలు వస్తూనే ఉన్నాయి. కానీ ఇప్పుడు, టోర్నమెంట్ దగ్గరగా ఉన్నందున, శాంసన్ గురించిన వార్తలు టీమిండియా ఆందోళనను పెంచుతాయి. ఆసియా కప్లో టీమిండియా ప్రచారం ప్రారంభానికి కేవలం 4 రోజుల ముందు శాంసన్ ఫిట్నెస్ ప్రశ్నార్థకంగా మారింది. నిజానికి, టీమిండియా ప్రాక్టీస్ సెషన్లో, సంజు నొప్పితో కనిపించాడు. నడవడానికి ఇబ్బంది పడ్డాడు. భారత యువ క్రికెటర్ సంజు శాంసన్ టీ20 జట్టుకు దూరం కానున్నాడా అనే ప్రశ్న పెద్ద చర్చకు దారితీస్తోంది. ఆస్ట్రేలియాపై జరుగుతున్న టీ20 సిరీస్లో మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అంచనా వేసినట్లుగానే సంజు శాంసన్కు చివరి రెండు మ్యాచ్లలో (నాలుగో, ఐదో టీ20) అవకాశం దక్కలేదు. మూడో టీ20లో కేవలం 2 పరుగులకే అవుట్ అయిన తర్వాత, శాంసన్ను పక్కన పెట్టడంపై ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ లైనప్పై చేసిన కీలక వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.మాజీ భారత క్రికెటర్ మహ్మద్ కైఫ్ అంచనా వేసినట్లుగా, సంజు శాంసన్కు ఆస్ట్రేలియాతో జరిగిన చివరి రెండు టీ20 మ్యాచ్లలో తుది జట్టులో అవకాశం దక్కలేదు. మెల్బోర్న్లో జరిగిన మూడో టీ20 మ్యాచ్లో సంజు శాంసన్కు నంబర్-3 స్థానంలో అవకాశం ఇవ్వగా, అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ వైఫల్యం తర్వాత నుంచే సంజును జట్టు నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి.సంజు శాంసన్ గతంలో ఓపెనర్గా చాలా బాగా ఆడాడు. బంగ్లాదేశ్పై సిరీస్ నుంచి ఓపెనింగ్ చేస్తున్న అతను 12 ఇన్నింగ్స్లో 3 సెంచరీలతో సహా 417 పరుగులు చేశాడు. కానీ, శుభ్మన్ గిల్ జట్టులోకి తిరిగి రావడంతో అతని బ్యాటింగ్ స్థానం తరచుగా మారుతూ వచ్చింది. ఆసియా కప్లో ఓమన్పై నంబర్-3లో 56 పరుగులు చేసినా ఆ తర్వాత తన ఫామ్ సరిగా లేదు.బ్రిస్బేన్లో జరిగిన ఐదో టీ20 మ్యాచ్ టాస్ సమయంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టు బ్యాటింగ్ లైనప్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ పిచ్ 200 పరుగుల కోసం కాదని ఆటగాళ్లంతా అర్థం చేసుకోవాలి. గత మ్యాచ్లో మా ప్రదర్శన బాగుంది. ద్వైపాక్షిక సిరీస్ను గెలవడం ఎప్పుడూ మంచి అనుభూతిని ఇస్తుంది. మేము ఎల్లప్పుడూ మంచి కాంబినేషన్తో ముందుకు వెళ్లాలని కోరుకుంటాము. ఇది ఒక ఫార్మాట్. ఇందులో ఓపెనింగ్ బ్యాట్స్మెన్లు మినహా మిగిలిన ఆటగాళ్లందరూ తమ బ్యాటింగ్ స్థానంలో ఫ్లెక్సిబిలిటీ చూపించాల్సి ఉంటుంది" అని స్పష్టం చేశారు.సూర్యకుమార్ యాదవ్ చేసిన ఈ ఫ్లెక్సిబిలిటీ వ్యాఖ్యలు సంజు శాంసన్ను పరోక్షంగా ఉద్దేశించినవే అని విశ్లేషకులు భావిస్తున్నారు. టెస్ట్, వన్డే జట్లలో చాలా కాలంగా చోటు దక్కని సంజు శాంసన్కు టీ20 జట్టు నుంచి కూడా ఉద్వాసన పలికితే, అది అతని అంతర్జాతీయ క్రికెట్ కెరీర్కు దాదాపు ముగింపు కావచ్చునని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కోహ్లీ రికార్డు బ్రేక్ చేసిన అభిషేక్ శర్మ

## ఏకంగా 1000 పరుగులు



టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ సరికొత్త రికార్డును సృష్టించాడు. అంతర్జాతీయ టీ-20 ఫార్మాట్ లో అతి తక్కువ బంతుల్లోనే 1000 పరుగుల మార్కును అందుకున్న ఆటగాడిగా ఈ లెఫ్ట్ ఆర్మ్ బ్యాట్స్ మెన్ ప్రపంచ రికార్డు సాధించాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టీ-20 మ్యాచ్ సందర్భంగా శనివారం మ్యాచ్ లో అభిషేక్ శర్మ ఈ ఫీట్ నమోదు చేసాడు. అయితే ఈ మ్యాచ్ లో ఐదు పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అభిషేక్ శర్మకు లైఫ్ లభించింది. అతడు ఇచ్చిన క్యాచ్ ను గ్లెన్ మ్యాక్స్ వెల్ జారవిడిచాడు. అలాగే 13 పరుగుల వద్ద ఉన్న వేళ బెన్ ద్వార్షుయిస్ క్యాచ్ డ్రాప్ చేయడంతో అభిషేక్ కి రెండు లైఫ్ లు లభించినట్టయింది. ఈ క్రమంలోనే అభిషేక్ శర్మ అరుదైన మైలు రాయిని చేరుకున్నాడు. 11 పరుగుల వ్యక్తి గత స్కోరు వద్ద అంతర్జాతీయ టీ-20ల్లో 1000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఇందుకోసం అతను తీసుకున్న బంతులు కేవలం 528 కావడం విశేషం.

**"ఆస్ట్రేలియాలో సత్తా చాటుతున్న అభిషేక్..** పంజాబ్ కి చెందిన అభిషేక్ శర్మ ఐపీఎల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున సత్తా చాటి.. గత ఏడాది టీమిండియాలో అడుగు పెట్టాడు. టీ-20 ఫార్మాట్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్ లోకి ఎంట్రీ ఇచ్చాడు అభిషేక్ శర్మ. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటన లో ఉన్న అభిషేక్ శర్మ.. కంగారు గడ్డపై సత్తా చాటుతున్నాడు. ఇందులో భాగంగా ఆసీస్ తో ఆడిన నాలుగు టీ-20 మ్యాచ్ ల్లో వరుసగా 19, 68, 25, 28 పరుగులు సాధించాడు. ఈ క్రమంలోనే భారత్ తరపున ఇప్పటివరకు 28 మ్యాచ్ లు పూర్తి చేసుకున్న అభిషేక్ శర్మ 521 బంతుల్లో 989 పరుగులు సాధించాడు. ఈ సిరీస్లో ఇప్పటికే 2-1 తో ఆధిక్యంలో ఉన్నటీమిండియా బ్రిస్బేన్ లో చివరి టెస్ట్ లో విజయం సాధించి సిరీస్ ను సొంతం చేసుకోవాలని పట్టుదలగా ఉంది టీమిండియా. ఈ నేపథ్యంలోనే గాబా మైదానంలో టాస్ ఓడిన భారత జట్టు తొలుత బ్యాటింగ్ కి దిగింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుబ్ మన్ గిల్ ధనాధన్ దంచి కొట్టడంతో 4.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 52 పరుగులు సాధించింది. మెరుపులు.. వర్షం మొదలు కావడంతో అక్కడికి ఆటను నిలిపివేశారు. ఆటగాళ్లను డ్రెస్సింగ్ రూమ్ పిలిచారు.

suryachitramagazine@gmail.com



# "ది గర్ల్ ఫ్రెండ్" చూసి మహిళలంతా భావోద్వేగానికి గురవుతున్నారు - నిర్మాత అల్లు అరవింద్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటించిన "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ఈ రోజు గ్రాండ్ రిలీజ్ కు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందించారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహించిన "ది గర్ల్ ఫ్రెండ్" సూపర్ హిట్ అయిన నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ – "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి మంచి సినిమాను మీడియా మిత్రులు తమ బాధ్యతగా ప్రేక్షకుల్లో తీసుకెళ్లి, సపోర్ట్ చేస్తారనే నమ్మకాన్ని నేను సినిమా రిలీజ్ ముందు వ్యక్తం చేశాను. మేము ఆశించినట్లే మీడియా మిత్రులంతా మంచి రేటింగ్స్ తో "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాకు అండగా నిలబడ్డారు. మీ అందరికీ థ్యాంక్స్ చెప్పేందుకే ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశాం. మా సినిమాకు మార్నింగ్, మ్యాట్నీ నుంచి కలెక్షన్స్




పెరుగుతూ వస్తున్నాయి. మహిళలు ఈ సినిమా చూసి భావోద్వేగానికి గురవుతున్నారు. మనం చేసినదానికి ఇది చాలు కదా అనిపించింది. ప్రేమికులైనా, భార్యా భర్తలైనా వాళ్లు ఒకరిపట్ల మరొకరి రిలేషన్ ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో రెండూ ఈ చిత్రంలో చెప్పారు. అమ్మాయిల్లో ఉండే బాధను బయటకు తీసుకువచ్చే ప్రయత్నాన్ని దర్శకుడు రాహుల్ చేశారు. ఈ సినిమా విజయానికి మొదటి కారణం దర్శకుడే. హీరో హీరోయిన్స్ ఇద్దరూ ఏ వంకా పెట్టలేనంత అద్భుతంగా నటించారు. ఈ సినిమాను మన మీడియా మిత్రులు ఇంకా బాగా ప్రేక్షకుల దగ్గరకు చేరుస్తారని కోరుకుంటున్నా అన్నారు..

# 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'కి అవార్డులు వస్తాయి-బీవీఎస్ రవి

వెర్సటైల్ హీరో తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నవంబర్ 7న వచ్చిన చిత్రం 'ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో'. ఈ సినిమాను సందీప్ అగరం, అష్మిత రెడ్డి సంయుక్తంగా 7PM ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించారు. ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. ఈ మూవీకి కల్పనారావు సహ నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో శనివారం నాడు బ్లాక్ బస్టర్ ఫన్ షోని చిత్ర యూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో.. దర్శకుడు, రచయిత, నటుడు బీవీఎస్ రవి మాట్లాడుతూ .. "ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' అనేది మీడియా సినిమా. చిన్న చిత్రాలు బతకాలి అని అంతా అంటుంటారు. మంచి చిత్రాన్ని అందరూ ముందుండి నడిపిస్తుంటారు. పెద్ద బ్యానర్స్ చిన్న చిత్రాల్ని సులభంగానే రిలీజ్ చేస్తారు. కానీ కొత్త, చిన్న నిర్మాతలు తీసే చిన్న సినిమాల్ని రిలీజ్ చేయడం కష్టం. ఇలా అభిరుచి ఉన్న నిర్మాతల్ని ఎంకరేజ్ చేస్తే మరిన్ని మంచి చిత్రాలు వస్తాయి. చిన్న చిత్రాలు ఆడితే కొత్త హీరోలు, దర్శకులకు అవకాశాలు వస్తాయి. తిరువీర్, టీనా శ్రావ్య, రోహన్ అందరూ అద్భుతంగా చేశారు. తిరువీర్ ఎంతో క్రమశిక్షణ ఉన్న నటుడు. ఎన్నో కష్టాలు పడి ఇంత స్థాయికి వచ్చాడు. సినిమాకు వెళ్లినట్టుగా కాకుండా.. ఊర్లోకి వెళ్లినట్టు చూసినట్టుగా ఉంటుంది. 'బలగం' తరువాత మళ్లీ ఆ ఫీలింగ్ ఇచ్చిన చిత్రమిదే 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. ఈ మూవీకి చాలా అవార్డులు వస్తాయి. సురేష్ బొబ్బిలి అద్భుతమైన సంగీత దర్శ కుడు. తన మ్యూజిక్‌తో సురేష్ బొబ్బిలి సినిమాకు ప్రాణం పోస్తాడు. రాహుల్ ఈ మూవీని అద్భుతంగా తీశాడు. రెండో మూవీని కూడా సందీప్‌కే చేసి పెట్టు. కొత్త నిర్మాతలు ఇలాంటి మంచి చిత్రాలు తీసినప్పుడు అందరూ చూసి సపోర్ట్ చేయండి. ఇది మీడియాకు నచ్చిన చిత్రం.. మీడియాకు నచ్చిందంటే ఆ సినిమా కచ్చితంగా బాగుంటుందని అర్థం' అని అన్నారు.




# నవంబర్ 21న "కలివి వనం"

వృక్షో రక్షతి రక్షితః అన్నారు పెద్దలు. ఇలాంటి మంచి సందేశాన్నిస్తూ వనాలను సంరక్షించుకోవాలనే నేపథ్యంతో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్‌లో చిత్రీకరించిన అరుదైన సినిమా కలివి వనం. ఈ చిత్రంలో రఘుబాబు, సమ్మెట గాంధీ, విజయలక్ష్మి, బిత్తిరి సత్తి, బలగం సత్యనారాయణ, మహేంద్రనాథ్, సతీష్ శ్రీ చరణ్, అశోక్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. హీరోయిన్‌గా నాగదుర్గ పరిచయమవుతోంది. కలివి వనం సినిమాను ఏఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్ నరేంద్ర రచనా దర్శకత్వంలో మల్లికార్జున్ రెడ్డి, విష్ణువ ర్ధన్ రెడ్డిలు నిర్మించారు.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర ట్రైలర్‌ను సీనియర్ జర్నలిస్టులు రవిచంద్ర, ఫణి, కేశవచారి, సినీజోష్ రాం బాబు, శివమల్లాల, రాధాకృష్ణ ట్రైలర్ నవంబర్21 డేట్ రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం చిత్ర దర్శకుడు రాజ్‌నరేంద్ర మాట్లాడుతూ .. ఒక మంచి సినిమాను ఆదరించడానికి సినిమా ఫీల్డ్‌లో ఒక గెస్ట్ కూడా రాలేకపోతున్నారు. మాకు అండగా ఉన్నది మీడియా మిత్రులు మాత్రమే. వాళ్లే మా బలం, మా బల గం, వాళ్లే మా సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్తారని చెప్పి మనస్ఫూర్తిగా కోరుకుంటూ "కలివి వనం" చిత్ర ట్రైలర్‌ను మీడియా మిత్రుల చేతుల మీదుగా లాంచ్ చేసుకోవడం జరిగింది.



# క్రైమ్ కామెడీ 'బా బా బ్లాక్ షీప్' షూటింగ్

ప్రముఖ నిర్మాత వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్ తెరకెక్కిస్తున్న ట్రెండీ క్రైమ్ కామెడీ సినిమా 'బా బా బ్లాక్ షీప్'. ప్రస్తుతం మేఘాలయలో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. అక్టోబర్‌లో ఈ సినిమా షూటింగ్ మొదలైంది. టిన్ను ఆనంద్, ఉపేంద్ర లిమయే, జార్జ్ మరియన్, రాజా రవీంద్ర, అక్షయ్ లఘుసాని, విష్ణు ఓ అయ్, కార్తికేయ దేవ్, కశ్యప్, విస్మయ, మాల్వి మల్హోత్రా, సమృద్ధి ఆర్యల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మేఘాలయలో సంపూర్ణంగా షూటింగ్ జరుపుకుంటున్న తొలి సినిమా బా బా బ్లాక్ షీప్ కావడం గమనార్హం. ఒక రోజులో జరిగే కథతో తెరకెక్కుతోందీ సినిమా. ఆరుగురి మధ్య సాగే ఇంట్రస్టింగ్ స్టోరీ ఇది. గన్స్, గోల్డ్, హంట్ అంటూ ఆసక్తికరంగా ఉంటుంది. బా బా బ్లాక్ షీప్ గురించి వేణు దోనేపూడి మాట్లాడుతూ "మా బా బా బ్లాక్‌షీప్ మేఘాలయాలో పూర్తి స్థాయిలో షూటింగ్ చేసుకుంటున్న తొలి చిత్రం. కథ మొత్తం నార్త్ ఈస్ట్ ఇండియాలో సాగుతుంది కాబట్టి, ఇక్కడే చిత్రీకరిస్తున్నాం. కథలోనే ఓ బ్యూటీ ఉంటుంది. జలపాతాలు, కొండలు, అందమైన ప్రదేశాల్లో సాగే కథ ఇది.



# పవర్‌ఫుల్ 'తాండవం' సాంగ్ ప్రోమో

గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. ఇది వారి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండకు సీక్వెల్. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలై 'అఖండ 2: తాండవం' ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ అఖండ 2: తాండవం నుంచి ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న తాండవం సాంగ్ ప్రోమో రిలీజ్ చేశారు. మ్యూజిక్ సెన్సేషన్ తమన్ పవర్ ఫుల్ బీట్స్, డివోషనల్ చాంట్స్ తో ఈ సాంగ్ ని అద్భుతంగా కంపోజ్ చేశారు. ఒక చేతిలో త్రిశూలం, మరో చేతిలో డమరుకంతో బాలకృష్ణ చేసిన అఖండ తాండవం గూస్ బంప్స్ తెప్పించింది. ప్రోమో సాంగ్ పై అంచనాలని భారీగా పెంచింది. ఫుల్ సాంగ్ నవంబర్ 14న విడుదల కానుంది. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తు న్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సి.రాంప్రసాద్, సంతోష్ D Detakae సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.



# "సంతాన ప్రాప్తిరస్తు"ను ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. నేను ఒక ఫైనాన్స్ కంపెనీలో చీఫ్ మేనేజర్ గా పనిచేశాను. ఆ తర్వాత కృష్ణవంశీ గారి మహాత్మ చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేశాను. ఫిలిం మేకింగ్ మీద ప్యాషన్ తో ఉండేవాడిని. హిందీలో నేను చేసిన ఇండిపెండెంట్ మూవీ లాగిన్ కు మంచి గుర్తింపు దక్కింది. అదే సినిమా తెలుగులో లేడీస్ అండ్ జెంటిల్ మేన్ సినిమాగా రీమేక్ చేశారు. అల్లు శిరీష్ హీరోగా ఏబీసీడీ, రాజ్ తరుణ్ తో అహా నా పెళ్లంట వెబ్ సిరీస్ లను రూపొందించాను. పలు యాడ్స్ కు డైరెక్షన్ చేశా, మెగాస్టార్ చిరంజీవి గారు తెలంగాణ ప్రభుత్వం కోసం చేసిన యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ ప్రకటనలకు దర్శకత్వం వహించాను.



– ఫెర్టిలిటీ ఇష్యూస్ మన సమాజంలో ఉన్నాయి. మేల్ ఫెర్టిలిటీ అనే సమస్య నేపథ్యంగా ఇప్పటిదాకా తెలుగులో మూవీ రాలేదు. నాకు తెలిసిన ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్ కొందరు ఇలాంటి ఇష్యూస్ తో బాధపడ్డారు. వారికి ఆధునిక వైద్యంతో పిల్లలు పుట్టినా, ఆ క్రమంలో వారు సొసైటీ నుంచి, ఫ్యామిలీ మెంబర్స్ నుంచి ఎదుర్కొన్న ఇబ్బందులు చూశాను. ఈ కాన్సెప్ట్ తో సినిమా చేస్తే బాగుంటుందని "సంతాన ప్రాప్తిరస్తు" స్క్రిప్ట్ రెడీ చేశాను.

– విక్రాంత్ గతంలో స్పార్క్ అనే మూవీ చేశాడు. అతనికి ఈ కథ చెప్పగానే నచ్చింది. ఇలాంటి ఇష్యూస్ గురించి తను కూడా విని ఉన్నాడు. నేను రైటర్ కల్యాణ్ రాఘవ్ "సంతాన ప్రాప్తిరస్తు" స్క్రిప్ట్ ను ఫ్యామిలీ మెంబర్స్ తో కలిసి చూసేలా ఉండాలని డిజైన్ చేశాం. ఎక్కువగా సమస్య గురించి చెబితే ఓవర్ డ్రామా అవుతుంది, ఈ కథను చెప్పడంలో కొంచెం హద్దు దాటినా బాగుండదు. అందుకే మేల్ ఫెర్టిలిటీ ఇష్యూను హ్యూమరస్ గానే చెప్పాలని అనుకున్నాం. మనకు బాలీవుడ్ లో ఇలాంటి మూవీస్ కొన్ని వచ్చాయి. ఫెర్టిలిటీ ఇష్యూ అనేది ఇది మాట్లాడకూడని అంశం కాదు, సమాజం ఎదుర్కొంటున్న ఒక సమస్య.

– ఇటీవల కోర్ట్ అనే మూవీ వచ్చి సక్సెస్ అందుకుంది, లిటిల్ హార్ట్స్ సినిమా కూడా విజయాన్ని అందుకుంది. చిన్న సినిమాను మంచి కంటెంట్ తో చేస్తే ప్రేక్షకులు చూస్తారనే నమ్మకం ఉంది. ఓటీటీల ట్రెండ్ వచ్చాక, కంటెంట్ బాగున్న సినిమాలను ఆడియెన్స్ తప్పకుండా సక్సెస్ చేస్తున్నారు. ఈ కథలో పెద్ద హీరోలు కూడా నటించవచ్చు. కానీ పెద్ద హీరోలంటే దర్శకుడిగా నా సక్సెస్, అవన్నీ చూస్తారు కదా.

# అందరికీ నచ్చే యూనిక్ ఫన్ ఎంటర్‌టైనర్ 'సైక్ సిద్ధార్థ'

యంగ్ హీరో శ్రీ నందు తన అప్ కమింగ్ మూవీ 'సైక్ సిద్ధార్థ'కు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా బ్యాకింగ్‌తో వస్తున్నారు. ఈ చిత్రానికి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. మ్యాడ్ మాక్స్-స్టైల్ మ్యాడ్‌నెస్‌తో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సైక్ సిద్ధార్థ లో హై ఎనర్జీ ఎంటర్టైన్మెంట్ వుండబోతుంది. ఈ చిత్రంలో యామిని భాస్కర్ కథానాయికగా నటించగా, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రీ, మౌనిక కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ ద్వారా మేకర్స్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. హీరో హైపర్యా క్టివ్,. ప్రతి




చిన్న పరిస్థితికి అనూహ్యంగా స్పందించే యువకుడు. టీజర్ ప్రారంభంలో, అతను తన స్నేహితుడితో కలిసి వైల్డ్ కారు ప్రయాణంలో, చిన్న చిన్న విషయాలపై తన నిరాశను చెబుతుంటాడు. విజయం సాధించడంలో నమ్మకం కోల్పోయిన ఓడిపోయిన వ్యక్తిగా తనను తాను చెప్పుకుంటాడు. టీజర్ హై ఎనర్జీతో అదిరిపోయింది. దర్శకుడు వరుణ్ రెడ్డి ఒక యువతను దృష్టిలో ఉంచుకుని కథను రూపొందించాడు, శ్రీ నందు పాత్రను హై ఎనర్జీతో ఎంటర్‌టైనింగ్ చేశారు. నంద్ రగ్గడ్ లుక్, ఎనర్జిటిక్ బాడీ లాంగ్వేజ్ తో ఆకట్టుకున్నాడు. హైదరాబాద్ యాస, హైపర్యాక్టివ్ వ్యక్తిత్వాన్ని అద్భుతంగా ప్రదర్శించాడు. యూత్ ఇన్స్టంట్‌గా కనెక్ట్ అయ్యే పాత్రలో అదరగొ ట్టాడు. ఈ చిత్రంలో యంగ్ ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. కె. ప్రకాష్ రెడ్డి సినిమాటోగ్రఫీ ఎమోషన్ ని అద్భుతంగా క్యాప్చర్ చేసింది, స్మరన్ సాయి మ్యూజిక్ స్కోర్ ఫన్ ని ఎలివేట్ చేసింది. ప్రతీక్ నూతి ఎడిటర్. శ్రీ నందు ఎడిషనల్ స్క్రీన్‌ప్లేకు కూడా హెల్ప్ అయ్యింది, కథనానికి తన పర్సనల్ టచ్ ని జోడించింది. ఈ టీజర్ హ్యూజ్ బజ్‌ను సృష్టిస్తుంది, డిసెంబర్ 12న సైక్ సిద్ధార్థ గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా విడుదల కానుంది. మార్కెటింగ్‌ను రానా స్పిరిట్ మీడియా నిర్వహిస్తుంది.

# రీ-రిలీజ్‌కి సిద్ధంగా "బిజినెస్‌మ్యాన్"



2012లో విడుదలై ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన "బిజినెస్ మ్యాన్" సినిమా మళ్లీ థియేటర్లలోకి రాబోతోంది. ఈ చిత్రాన్ని డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కించగా, మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ థమన్ అందించిన బీట్స్ అప్పట్లో సెన్సేషన్ సృష్టించాయి. తాజాగా విడుదలైన పోస్టర్‌లో మహేష్‌బాబు ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తూ, బ్యాక్‌డ్రాప్‌లో ఉన్న సింహం "సూర్య భాయ్" పవర్‌కి సింబల్‌గా నిలిచింది. పోస్టర్‌పై ఉన్న "Surya Bhai Roar Resurrects - November 29th in Theaters" అనే లైన్ ఫ్యాన్స్‌లో భారీ ఎగ్జైట్‌మెంట్‌ని క్రియేట్ చేసింది. బిజినెస్‌మ్యాన్ సినిమాకు సంగీతం అందించిన ఎస్ఎస్ థమన్ మాస్ బీట్‌లతో ప్రేక్షకుల హృదయాలను కదిలించాడు. ఆయన అందించిన ప్రతి పాట కూడా సినిమాకి ఎనర్జీని పెంచుతూ, మహేష్ బాబు స్టైల్‌కి సరిపోయే విధంగా సెట్ అయ్యింది. నిర్మాత డా. వెంకట్ ఆధ్వర్యంలోని R R Movie Makers ఈ చిత్రాన్ని అత్యంత విలువైన ప్రొడక్షన్ వాల్యూస్‌తో తెరకెక్కించారు. అద్భుతమైన టెక్నికల్ స్టాండర్డ్స్, స్టైలిష్ ప్రెజెంటేషన్‌తో సినిమా అప్పట్లోనే ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. మెగా ప్రొడక్షన్స్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా, పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన బ్లాక్‌బస్టర్ చిత్రం "బిజినెస్‌మ్యాన్" దేశవ్యాప్తంగా ం అల్ ఓవర్ గ్రాండ్ రీ-రిలీజ్ కానుంది. మహేష్ బాబు చిన్నప్పటి నటుడిగా నటించిన మొదటి సినిమా "నీడా" (1979) నవంబర్ 29న తేదీ నాడే మళ్లీ బిజినెస్‌మ్యాన్ సినిమా ని రిలీజ్ చేస్తున్నాం అని మెగా ప్రొడక్షన్స్ సంస్థ తెలిపారు. ఖలేజా రీ-రిలీజ్ విజయంతో ఉత్సాహం నింపుకున్న మెగా ప్రొడక్షన్స్, ఈసారి మరింత విస్తృతంగా స్క్రీన్లు పెంచి, సూర్య భాయ్ గర్జనను దేశమంతా వినిపించడానికి సిద్ధమవుతున్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044